www.ninadam.co.in

# నినాదం

సోమవారం, 17-02-2025 | సంపుటి : 21 | సంచిక : 152

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


పేజీలు : 12 +8
వెల : 7/-



## అర్హులందరికీ పథకాలు

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

2



## ఎమ్మెల్సీ ఎన్నికలపై బాబు సమీక్ష


**ఆంధ్రప్రదేశ్, ( నినాదం న్యూస్ ):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కూటమి శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటూ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ రిపీట్ అవ్వాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి ఎన్నిక పరీక్షవంటిదేనని, కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడాలని సూచించారు. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని, ఆ దిశగా ఇప్పుడూ ముందుకెళ్లాలని కోరారు. ఉమ్మడి గుంటూరుకృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# మనం నాటిన విత్తనం.. చెట్టయ్యింది



- ఘనంగా భారత్ టెక్స్ 2025 కార్యక్రమం
- రూ.75 కోట్ల పెట్టుబడితో 2,000 మందికి ఉపాధి
- రూ.3 లక్షల కోట్ల నుంచి రూ.9 లక్షల కోట్లకు పెంచుతాం..
- భారత ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, (నినాదం న్యూస్):** భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఎదిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 2030 నాటికి రూ.9 లక్షల కోట్లకు పెంచడమే లక్ష్యమన్నారు. మా దృష్టి సాంకేతిక వస్త్ర రంగంపై ఉందన్న ప్రధాని, ఈ రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోందని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన భారత్ టెక్స్ 2025 కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ మండపంలో మనం నాటిన విత్తనం ఇప్పుడు మర్రి చెట్టుగా మారే మార్గంలో ఉందని అన్నారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఈవెంట్‌గా మారిందన్నారు. టెక్స్‌టైల్ పరిశ్రమ నాయకులు భాగస్వామ్యం చేసుకోవడానికి, సహకరించుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. ఇక్కడికి వచ్చే ప్రతి వ్యక్తికి స్థానికం నుండి ప్రపంచానికి వెళ్ళే అవకాశం లభిస్తోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భారత్ టెక్స్‌టైల్ రంగం ఒక ప్రధాన ప్రపంచ కార్యక్రమంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 120 కి పైగా దేశాలు ఇందులో పాల్గొంటున్నాయని ప్రధానమంత్రి తెలిపారు. కేవలం రూ.75 కోట్ల పెట్టుబడితో 2,000 మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నందున, బ్యాంకింగ్ రంగం వస్త్ర పరిశ్రమకు మద్దతు అందించాలని ఆయన కోరారు. గత సంవత్సరం భారతదేశ వస్త్ర, దుస్తుల ఎగుమతులు ఏడు శాతం వృద్ధిని నమోదు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం, భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఉంది. 2030 నాటికి ప్రస్తుత రూ.3 లక్షల కోట్ల నుండి రూ.9 లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం. మా దృష్టి సాంకేతిక వస్త్ర రంగంపై ఉందని, ఈ రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోందని ఆయన అన్నారు. భారతదేశం అధికగ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ వైపు పయనిస్తోందని, వస్త్ర రంగానికి నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల సమూహాన్ని సృష్టించడానికి కృషి చేస్తోందని ప్రధాన మంత్రి తెలియజేశారు. గత సంవత్సరం భారత్ టాక్స్‌లో చేరిన తర్వాత, కొత్త కొనుగోలుదారులు పెద్ద ఎత్తున దొరికారని, వ్యాపారం విస్తరించిందని కొంతమంది చెప్పారని ఆయన అన్నారు. డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. మేము దానిని తీర్చలేకపోతున్నామన్న ప్రధాని, బ్యాంకింగ్ రంగ సంస్థలు వస్త్ర రంగంలో పెట్టుబడి, ఇతర అంశాలను ప్రోత్సహించాలని సూచించారు. భారత్ టెక్స్ కార్యక్రమంలోని దుస్తుల ద్వారా కూడా సాంస్కృతిక వైవిధ్యం కనిపిస్తుందని ఆయన అన్నారు. ఇదే సరైన సమయం; మన వైవిధ్యం, ప్రత్యేకత ఇటువంటి కార్యక్రమాల ద్వారా వస్త్ర పరిశ్రమను విస్తరించడానికి ఒక మాధ్యమంగా మారాలని ప్రధాని మోదీ అన్నారు.



## కేశినేని నాని ఈజ్ బ్యాక్

### రీ ఎంట్రీకి ప్లాన్

**న్యూఢిల్లీ, (నినాదం న్యూస్):** కేశినేని నాని.. పరిచయం అక్కర్లేని పేరు. విజయవాడ ఎంపీగా తనదైన ముద్ర వేశారు. టీడీపీలోనే ఉంటూ ఆ పార్టీకే చుక్కలు చూపించిన నేత. ఇక 2024 ఎన్నికలకు ముందు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ కండువా అలా కప్పుకున్నారో లేదో.. ఇక టీడీపీ భరతం పట్టడం ప్రారంభించారు. 2024 ఎన్నికల్లో తన తమ్ముడు కేశినేని చిన్ని చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక ఆ తర్వాత రాజకీయాలకు గుడ్‌బై చెప్పేశారు. పొలిటికల్ పవర్ రుచి చూసిన వారు దాన్ని అంత తేలిగ్గా మరిచిపోలేరు. కేశినేని నాని విషయంలో కూడా అదే జరుగుతున్నట్లుగా కనిపిస్తోంది. తాజాగా కేశినేని నాని తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తున్నారు. విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని తిరిగి యాక్టివ్ పాలిటిక్స్‌లోకి ఎంటర్ అవుతున్నట్లు సమాచారం.



## తిరుమలలో అర్జిత సేవలు రద్దు

- మార్చి 9వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు సేవలకు బ్రేక్
- ప్రజలు సహకరించాలని టీటీడీ విజ్ఞప్తి

**తిరుపతి, (నినాదం న్యూస్) :** తిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్య గమనిక. తిరుమలలో మార్చి 9వ తేదీ నుంచి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ప్రారంభం కానున్నాయి. మార్చి 9 నుంచి 13వ తేదీ వరకూ ఐదు రోజుల పాటు శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు జరుగనున్నాయి. తెప్పోత్సవాల్లో భాగంగా రాత్రి 7 నుంచి 8 గంటల వరకూ శ్రీవారు పుష్కరిణిలో భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల్లో భాగంగా తొలిరోజున సీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై విహరిస్తారు. శ్రీవారి పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు అభయప్రదానం చేస్తారు. రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి తెప్పలపై పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు కనువిందు చేస్తారు. మూడోరోజైన మార్చి 11న మలయప్పస్వామి మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి అనుగ్రహిస్తారు.

◂మిగతా 2లో



2

## 5 కేజీల బంగారం ఎత్తుకెళ్లారు




## ఏపీలో జీబీఎస్ వ్యాధితో తొలి మరణం

ఆంధ్రప్రదేశ్‌లో జీబీఎస్ వ్యాధి ఆందోళన కలిగిస్తోంది. గులియన్ బారే సిండ్రోమ్ కారణంగా ఏపీలో తొలి మరణం సంభవించింది. జీబీఎస్తో బాధపడుతున్న ఓ మహిళ గుంటూరు సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. మృతురాలు ప్రకాశం జిల్లా అలసందలపల్లికి చెందిన మహిళగా తెలిసింది.

2

## వదిలిపెట్టేదేలే..

- మళ్లీ తెరపైకి రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్..
- ఏడుగురు అధికారులకు నోటీసులు..

**ఆంధ్రప్రదేశ్, (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం రేపిన విశాఖలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు డిప్యూటీ కలెక్టర్లతోపాటు మరో ముగ్గురు అధికారులకు తాజాగా జాయింట్ కలెక్టర్ నోటీసులిచ్చారు. ఈనెల 22న విచారణకు హాజరుకావాల్సిందిగా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశాలు జారీ చేశారు. 22న శనివారం విశాఖపట్నం సంయుక్త కలెక్టర్ అశోక్ తన ఛాంబర్‌లో విచారణ జరపనున్నారు. అయితే.. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కొందరు విశాఖ కలెక్టరేట్ ఎఫ్‌సెక్షన్ పర్యవేక్షకులుగా పనిచేసి ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ చోట్ల డిప్యూటీ కలెక్టర్లుగా పనిచేస్తున్నారు. ఈ మేరకు.. ధర్మచంద్రారెడ్డి, ఎస్‌డీ అనిత, ప్రమీలా గాంధీ, సుబ్బారావు, బి.రవికుమార్, మురళీధర్, కె.విజయభాస్కర్ కు అధికారులు నోటీసులు అందించారు.

◂మిగతా 2లో

## చికెన్ ధరలు ధమాల్



- తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్
- వెలవెల బోతున్న చికెన్ దకాణాలు

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** బర్డ్ ఫ్లూ కారణంగా తెలుగు రాష్ట్రాల్లో కోళ్లు రోజుకు వేలాదిగా మరణిస్తున్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే బర్డ్ ఫ్లూ సోకి దాదాపు ఐదున్నర లక్షల కోళ్లు చనిపోయాయి. ఇక తెలంగాణలోనూ వేల సంఖ్యలో కోళ్లు మృతి చెందుతున్నాయి. కోళ్లకేకాకుండా మనుషులకు కూడా బర్డ్ ఫ్లూ సోకడంతో చికెన్ పేరెత్తితేనే జనాలు హడలెత్తిపోతున్నారు. దీంతో ఈ రోజు ఆదివారం కావడంతో కొనేవాళ్లులేక మాంసం దుఖాణాలు వెలవెలబోతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం సృష్టిస్తుంది. ఎక్కడికక్కడ కోళ్లు కుప్పలు తెప్పలుగా మృతి చెందుతున్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే బర్డ్ ఫ్లూ సోకి దాదాపు ఐదున్నర లక్షల కోళ్లు చనిపోయినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. తెలంగాణలోనూ వేల సంఖ్యలో కోళ్లు మృతి చెందాయి. కోళ్లకేకాకుండా మనుషులకు కూడా బర్డ్ ఫ్లూ సోకడంతో జనాల్లో ఆందోళన నెలకొంది. దీంతో అటు ఏపీతోపాటు ఇటు తెలంగాణలోనూ పలు జిల్లాల్లో చికెన్ తినటంపై నిషేదం విధించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమై పౌల్ట్రీ వాహనాలను సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిలిపివేస్తోంది.

◂మిగతా 2లో

## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట

- మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించిన రైల్వే శాఖ

2



# తిరుమలలో అర్జిత సేవలు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే నాలుగోరోజైన మార్చి 12వ తేదీన మలయప్పస్వామి ఐదు చుట్లు పుష్కరిణిలో విహరిస్తారు. చివరి రోజైన మార్చి 13న ఏడు సార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు. మరోవైపు శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల సందర్భంగా టీటీడీ ఆర్జిత సేవలు రద్దు చేసింది. మార్చి 9వ తేదీ నుంచి ఐదు రోజులపాటు పలు ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు టీటీడీ ఓ ప్రకటనలో పేర్కొంది. తెప్పోత్సవాల కారణంగా మార్చి 9, 10 తేదీలలో సహస్రదీపాలంకార సేవ, మార్చి 11, 12, 13వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేశారు. ఈ విషయాన్ని టీటీడీ ఓ ప్రకటనలో తెలియజేసింది.

**కళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు**

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఫిబ్రవరి 17న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరగనుంది. అనంతరం ఫిబ్రవరి 18 నుంచి 26వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 17న సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 18న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఉదయం 8.15 నుంచి 8.40 గంటల మధ్య ధ్వజారోహణం జరగనుంది. అంతకుముందు తిరుచ్చి ఉత్సవం నిర్వహిస్తారు.. రాత్రి 7 గంటల నుంచి పెదశేష వాహన సేవ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఉదయం, సాయంత్రం వేళ స్వామివారు వాహన సేవలపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



# 5 కేజీల బంగారం ఎత్తుకెళ్లారు

## గుంటూరు జిల్లాలో ఘటన

**గుంటూరు, (నినాదం న్యూస్):** గుంటూరు జిల్లాలో కొందరు దుండగులు సినిమా రేంజ్లో భారీ చోరీకి పాల్పడ్డారు. భారీగా బంగారు నగలతో కూడిన బ్యాగుతో వెళ్తున్న వ్యక్తిని అడ్డగించారు. బైక్పై వచ్చిన దుండగులు.. ఆ వ్యక్తిని అడ్డుకుని బెదిరించారు. అనంతరం అతడి వద్ద ఉన్న బ్యాగుతో అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో ఆ వ్యక్తి చేసేదేమీ లేక పోలీసులను ఆశ్రయించాడు. తన వద్ద ఉన్న బంగారు నగల బ్యాగును కొందరు ఎత్తుకుపోయారని మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఆ బంగారు నగలు ఎత్తుకెళ్లిన దొంగలను పట్టుకునేందుకు ఆ ప్రాంతం మొత్తం గాలింపు చేపట్టారు. మంగళగిరి మండల కేంద్రంలో శనివారం రాత్రి ఈ భారీ చోరీ చోటు చేసుకుంది. దాదాపుగా 5 కిలోల బంగారు నగలు అపహరణకు గురి కావడం తీవ్ర కలకలం రేపుతోంది. విజయవాడ డీవీఆర్ జ్యువెలరీ షాప్ యజమాని రాము విజయవాడ నుంచి గుంటూరు జిల్లాలోని మంగళగిరికి శనివారం రాత్రి బయల్దేరాడు. అయితే మంగళగిరి మండలం ఆత్మకూరు అండర్ పాస్ వద్దకు రాగానే ఈ చోరీ జరిగింది. అంతకు ముందు నుంచే రామును బైక్పై ఫాలో అయిన ఇద్దరు దుండగులు.. అతడిని బెదిరించారు. చంపేస్తామని బెదిరించిన ఆ దుండగులు.. రాము వద్ద ఉన్న బంగారు ఆభరణాల బ్యాగును తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో భయంతో వణికిపోయిన రాము.. హుటాహుటిన మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్కు వెళ్లి జరిగిన దొంగతనం గురించి వివరించి ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే శనివారం అర్ధరాత్రి.. ఆ బంగారం దొంగలను పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. చోరీ జరిగిన ఆత్మకూర్ అండర్ పాస్ పరిసర ప్రాంతాలను ముమ్మరంగా గాలించారు. అయినా దొంగల జాడ తెలియకపోవడంతో కేసు నమోదు చేసుకున్న మంగళగిరి రూరల్ పోలీసులు.. ఈ ఘటనపై విచారణ చేపట్టారు. అయితే తన వద్ద ఉన్న బ్యాగులో 4.900 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నాయని.. డీవీఆర్ జ్యువెలరీ షాప్ ఓనర్ రాము ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ బంగారు ఆభరణాల విలువ సుమారు రూ.4 కోట్లకుపైనే ఉంటుందని పోలీసులకు వివరించాడు.

# చికెన్ ధరలు ఢమాల్

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాకుండా పొరుగురాష్ట్రాలైన ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి వస్తున్న కోళ్లు, బాతుల వాహనాలను అడ్డుకొని తిరిగి వెనక్కి పంపుతున్నారు. ఎక్కడైనా కోళ్లు అనారోగ్యంతో మరణిస్తే వెంటనే సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 9100797300 విడుదల చేశారు. చనిపోయిన కోళ్లను అడ్డగోలుగా పడేయకుండా సురక్షితంగా పూడ్చిపెట్టాలని అధికారులు సూచించారు.

### 800 కోళ్లు మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని ఓ కోళ్ల ఫారంలో శనివారం తెల్లవారుజామున ఒకేసారి 800 కోళ్లు మృతి చెందాయి. ఈ కోళ్లఫారంను నేలపట్లకు చెందిన శివ అనే వ్యక్తి కొంతకాలంగా లీజుకు తీసుకుని నడుపుతున్నాడు. ఉన్నట్టుండి ఒక్కసారిగా పెద్ద మొత్తంలో కోళ్లు చనిపోవడంతో పౌల్ట్రీ నిర్వాహకుల్లో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న మండల పశువైద్యాధికారి పృథ్వీరాజ్ ఫారం వద్దకు చేరుకుని మరణించిన కోళ్లకు పరీక్షలు నిర్వహించారు. చనిపోయిన కోళ్లకు బర్డ్‌ఫ్లూ లక్షణాలు లేవని, మరేదైనా వైరస్ వల్ల చనిపోయి ఉంటాయని తెలిపారు. పౌల్ట్రీ రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీంతో కోళ్ల ఫాం నిర్వాహకులు మృతి చెందిన కోళ్లను భూమిలో పాతిపెట్టారు. కోళ్లు మృత్యువాత పడటంతో తీవ్రంగా నష్టపోయానని నిర్వాహకుడు శివ కన్నీరు పెట్టుకున్నాడు. వీటన్నింటి దృష్ట్యా తెలుగు రాష్ట్రాల్లో భారీగా చికెన్ విక్రయాలు తగ్గాయి. ధరలు కూడా పాతాలానికి పడిపోయాయి. బర్డ్ ఫ్లూ భయంతో అసలు చికెన్ కొనేవారే కరువయ్యారు. దీంతో ఈ రోజు ఆదివారం అయినప్పటికీ చికెన్ మార్కెట్లన్నీ ఖాళీగా వెలవెలబోతుంది. గతంలో కిలో రూ.300 పలికిన చికెన్ ప్రస్తుతం రూ.150కి చేరింది. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ కారణంగా మార్కెట్ కు వచ్చే కోళ్ల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. దీంతో మాంసం ప్రియులు కాస్త ధర ఎక్కువైనా మటన్ వైపు పరుగులు తీస్తున్నారు. మరికొందరు చేపలు, రొయ్యల కోసం పరుగులు తీస్తున్నారు. దీంతో ఈ రోజు ఎక్కడ చూసినా చేపల మార్కెట్లు జనాలతో కిటకిటలలాడుతున్నాయి.




# ఏపీలో జీబీఎస్ వ్యాధితో తొలి మరణం

**ఏపీ, (నినాదం న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్‌లో జీబీఎస్ వ్యాధి ఆందోళన కలిగిస్తోంది. గులియన్ బారే సిండ్రోమ్ కారణంగా ఏపీలో తొలి మరణం సంభవించింది. జీబీఎస్తో బాధపడుతున్న ఓ మహిళ గుంటూరు సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. మృతురాలు ప్రకాశం జిల్లా అలసందలపల్లికి చెందిన మహిళగా తెలిసింది. రెండు రోజుల క్రితం తీవ్ర జ్వరంతో బాధపడుతూ కాళ్లు చచ్చుబడిపోయి సదరు మహిళ ఆస్పత్రిలో చేరినట్లు తెలిసింది. అటు తెలంగాణలోనూ జీబీఎస్ కారణంగా ఇప్పటికే ఓ మహిళ చనిపోయిన సంగతి తెలిసిందే. సిద్దిపేట జిల్లా సీతారాంపల్లికి చెందిన 25 ఏళ్ల మహిళ చికిత్స తీసుకుంటూ మృతి చెందింది. ఇప్పుడు ఏపీలోనూ జీబీఎస్ తొలి మరణం సంభవించడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు ఏపీలో 17 జీబీఎస్ కేసులు నమోదైనట్లు ఏపీ ఆరోగ్య శాఖ ఇటీవల వెల్లడించింది. గుంటూరు జిల్లాలోనే నాలుగు కేసులు నమోదయ్యాయి. మరోవైపు జీబీఎస్ వ్యాధి గురించి భయపడాల్సిన అవసరం లేదని.. చికిత్సకు అవసరమైన ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నట్లు ఏపీ ప్రభుత్వం చెప్తోంది.

### జీబీఎస్ వ్యాధి అంటే ఏంటీ?

గులియన్ బారే సిండ్రోమ్ అనేది నరాలకు సంబంధించిన వ్యాధి. చాలా అరుదుగా లక్ష మందిలో ఒకరిద్దరికి మాత్రమే వస్తుంటుందని వైద్యులు చెప్తున్నారు. అయితే రాష్ట్రంలో ఇటీవల ఒక్కసారిగా కేసులు పెరగడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. గుంటూరుతో పాటుగా ఏలూరు, ప్రకాశం, పల్నాడు, కాకినాడ జిల్లాలలో జీబీఎస్ కేసులు నమోదయ్యాయి. జీబీఎస్ అంటువ్యాధి కాకపోయినా.. అప్రమత్తంగా ఉండాలని వైద్యులు చెప్తున్నారు. జీబీఎస్ ఒక రకంగా పక్షవాతం లాంటిదేనని.. ఇతర ఇన్ఫెక్షన్లు వచ్చినవారికే మొదలవుతుందని చెప్తున్నారు. కలుషితమైన నీరు, ఆహారం ద్వారా వ్యాపిస్తుందని వైద్యులు చెప్తున్నారు. ఈ వ్యాధి తీవ్రమైతే కండరాలు చచ్చుబడిపోతాయని.. లక్షణాలను సకాలంలో గుర్తించి చికిత్స తీసుకుంటే కోలుకోవచ్చని చెప్తున్నారు.




### జీబీఎస్ వ్యాధి లక్షణాలు

వేళ్లు, మడమలు, మణికట్టు వంటి ప్రాంతాలతో సూదులతో పొడిచినట్లు అనిపించడంతో పాటుగా కాళ్లనొప్పులు ఉంటాయని వైద్యులు చెప్తున్నారు. అలాగే కాళ్లలో మొదలైన బలహీనత పైకి విస్తరిస్తూ ఉంటుందని.. కాళ్లు, చేతులు తిమ్మిర్లు ఎక్కుతుంటాయని చెప్తున్నారు. సరిగ్గా నడవలేకపోవటం, తూలటం జరుగుతూ ఉంటుందంటున్నారు. ఏదైనా నమలడం, మాట్లాడటంలో ఇబ్బందిగా ఉండటంతో పాటుగా నోరు వంకరపోవటం వంటి లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు చెప్తున్నారు. జీబీఎస్ వ్యాధి తీవ్రమైతే శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడతారని.. రక్తపోటులో హెచ్చుతగ్గులు వస్తాయని వైద్యులు చెప్తున్నారు. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య చికిత్స తీసుకుంటే కోలుకోవచ్చని సూచిస్తున్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని, మాంసాన్ని బాగా ఉడికించాలని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే కూరగాయలు, పండ్లను ఒకటికి రెండుసార్లు నీటితో శుభ్రపరిచిన తర్వాతనే తినాలంటున్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటుగా వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని సూచిస్తున్నారు.



# ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట

## పరిహారం ప్రకటించిన రైల్వే శాఖ

**న్యూఢిల్లీ, నినాదం ప్రతనిధి :** ఢిల్లీ రైల్వే స్టేషన్లో జరిగిన తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. దేశ రాజధాని ఢిల్లీ రైల్వే స్టేషన్ లో జరిగిన తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి వివరాలను ఇప్పటికే రైల్వే శాఖ వెల్లడించింది. దేశ రాజధాని ఢిల్లీలో నిన్న రాత్రి మహాకుంభమేళాకు వెళ్లడానికి రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరిన భక్తులు ఒకసారిగా తొక్కిసలాట చోటు చేసుకోవడంతో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీ తొక్కిసలాట మృతుల కుటుంబాలకు పరిహారం రైళ్లు ఎక్కడానికి ఢిల్లీ రైల్వేస్టేషన్లో భారీ సంఖ్యలో గుమికూడిన ప్రయాణికులు అక్కడ జరిగిన తొక్కిసలాటలో మృత్యువాత పడ్డారు. ఈ సంఘటన పైన రైల్వే మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. ఇదిలా ఉంటే ఈ దిగ్భ్రాంతికరమైన సంఘటన నేపథ్యంలో తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు భారతీయ రైల్వే ఎక్స్గ్రేషియాను ప్రకటించింది. మృతి చెందిన వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇస్తున్నామని ప్రకటించింది. గాయపడిన వారికి పరిహారం ఇలా తీవ్ర గాయాల పాలైన వారికి రెండున్నర లక్షల చొప్పున పరిహారం అందజేస్తున్నామని రైల్వే శాఖ ప్రకటించింది. అలాగే స్వల్ప గాయాలతో చికిత్స పొందుతున్న వారికి లక్ష రూపాయల చొప్పున పరిహారం ప్రకటించింది రైల్వే శాఖ. నిన్న రాత్రి రైల్వేస్టేషన్ లో ప్రయాగ్ రాజ్ వెళ్ళే రైళ్లు రద్దు అయ్యాయి అన్న వదంతులతో జనం ఒక్కసారిగా గందరగోళానికి గురయ్యారు. తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి తీవ్ర దిగ్భ్రాంతి ఎలాగైనా ప్రయాగ్ రాజ్ వెళ్లాలని ఆలోచనతో ప్లాట్ఫామ్ నెంబర్ 14, 15 వద్ద స్వతంత్ర సేనాని ఎక్స్ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఆలస్యంగా రావడంతో ఒక్కసారిగా భారీ జన సమూహం కారణంగా తొక్కిసలాట జరిగింది. దీంతో 18 మంది ప్రాణాలను కోల్పోయారు. ఇక ఢిల్లీలో జరిగిన తొక్కిసలాట ఘటన పైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం తెలియజేశారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు


కోటబొమ్మాళి,: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఈ వినతులపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు మేలు చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా ఇళ్లు, పింఛన్ల మంజూరు, ఉపాధి అవకాశాలు, రోడ్లు మంజూరు చేయాలని ప్రజలు కోరారు. ఎర్రన్న ఘాట్‌ను సందర్శించిన మంత్రులు... నిమ్మాడలోని దివంగత నేత మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు ఘాట్‌ను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ఆదివారం సందర్శించారు. ఈనెల 23న ఎర్రన్నాయుడు జయంతి వేడుకల నిర్వహణపై ఆయన సోద రులు కింజరాపు ప్రభాకర్, హరివరప్రసాద్‌లతో చర్చించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం మూడు పార్టీల అభ్యర్థులూ కలిసికట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలి. ఓటర్లను చైతన్యపరచాలి. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమికి ప్రజలు తీర్పునిచ్చారు. అలాంటి గెలుపు కోసం కృషి చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా 10 రోజులు మాత్రమే సమయం ఉంది. మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలి. నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పని చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దాని కంటే మెరుగ్గా ఉండాలి.ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నాం. వ్యవస్థలను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించాం. పాలనలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్పించాం. దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం.ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపెట్టిన ఫీజురీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించాం. ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే డబ్బులు చెల్లిస్తున్నాం. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు చేస్తున్నాం. ఇవన్నీ 8 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టింది. చేసిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కూటమి నేతలపై ఉందని" చెప్పారు.





## కేశినేని నాని

# ఈజ్ బ్యాక్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే విజయవాడ పార్లమెంట్ పరిధిలోని తిరువూరు, నందిగామ, మైలవం వంటి ప్రాంతాల్లో చాలా యాక్టివ్‌గా తిరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు వచ్చే ఎన్నికల్లో తాను బరిలోకి దిగుతానని తన సన్నిహితుల వద్ద చెబుతున్నట్లు సమాచారం. కేశినేని నాని తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ కావడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఏ పార్టీ అనేదానిపై మాత్రం సందిగ్ధత కొనసాగుతోంది.

### టీడీపీలో ఉంటూ చుక్కలు చూపి..

కేశినేని నాని తన పొలిటికల్ కెరీర్‌ను టీడీపీతో ప్రారంభించారు. అయితే 2019లో విజయవాడ ఎంపీగా గెలిచిన నాని.. క్రమంగా ఆ పార్టీలోనే కొరకరాని కొయ్యగా మారారు. దీంతో టీడీపీ అధిష్టానం కేశినేని నాని తమ్ముడు కేశినేని చిన్నిని అస్త్రంగా ప్రయోగించింది. అన్నదమ్ముల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. రాజకీయ శతృత్వం పెరిగింది. ఒకానొక సమయంలో ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితి తయారైంది. ఇక లోకేష్ ఆశీర్వాదంతో కేశినేని చిన్ని విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థిగా టికెట్ దక్కించుకోగా.. కేశినేని నాని వైసీపీ కండువా కప్పుకున్నారు. అన్నదమ్ముల మధ్య పొలిటికల్ వార్ మరింత పీక్ స్టేజెస్‌కు చేరుకుంది. అంతిమంగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో కేశినేని చిన్నిదే పై చేయి అయ్యింది.

### రీఎంట్రీపై సంకేతాలు

తాజాగా కేశినేని నాని మరోసారి తన ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మళ్లీ పొలిటికల్‌గా నిలబడేందుకు విజయవాడ పార్లమెంటు పరిధిలోని పలు నియోజకవర్గాల్లో కలియతిరుగుతున్నారు.తన అభిమానులను కూడా యాక్టివ్ అవ్వాలని పిలుపునిస్తున్నట్లు సమాచారం. తిరువూరు,మైలవరం, నందిగామ నియోజకవర్గాల్లో తన అనుచరగణాన్ని కలుస్తూ తన రీఎంట్రీపై పరోక్ష సంకేతాలు పంపుతున్నట్లు సమాచారం. అయతే టీడీపీలో కేశినేని నానికి డోర్స్ షట్ కావడంతో ఆయన చూపు ఇప్పుడు బీజేపీ వైపు పడింది. కేశినేని నానికి కమలం పార్టీ పెద్దలతో మంచి సంబంధాలున్నాయి. ఈ సంబంధాలను ఉపయోగించుకుని కాషాయం పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు అంతర్గత సమాచారం.

### కమలం పెద్దల దీవెనలతో..

కేశినేని నానికి కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్‌లతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఇప్పటికే వారితో పార్టీలో చేరే విషయమై చర్చించినట్లు విజయవాడ పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది. కేశినేని నానిని కమలం పార్టీలోకి తీసుకువచ్చేందుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు ఎంపీ పురందేశ్వరీ కూడా హైకమాండ్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.కేశినేని నాని కుమార్తె కేశినేని శ్వేతకు కూడా మంచి రాజకీయ భవిష్యత్తు ఇవ్వడం కోసం ఆయన బీజేపీని ఎంచుకున్నట్లు సమాచారం. అయితే కేశినేని నాని చేరికను టీడీపీ ఒప్పుకుంటుందా..లేక బ్రేకులు వేస్తుందా అనేది ఇక్కడ ఇంట్రెస్టింగ్ ఫ్యాక్టర్‌గా మారింది. మొత్తానికి కేశినేని నాని బీజేపీ తీర్థం పుచ్చుకుంటే విజయవాడ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశం ఉందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# వదిలిపెట్టేదెలేదు..

(మొదటి పేజీ తరువాయి)


### అసలేం జరిగిందంటే..

ఇక 2017లో విశాఖలోని కొమ్మాది, ఎండాడ ప్రాంతాల్లో 367, 368, 369, 370 సర్వే నంబర్లలో కొన్ని భూముల రికార్డులను ట్యాంపరింగ్ చేశారు. ఈ అక్రమాల విలువ 3వేల కోట్లు ఉంటుందనే చర్చ నడిచింది. దస్త్రాల తారుమారు విషయంలో అధికారుల పాత్రపై తీవ్ర ఆరోపణలు రావడంతో... నిజానిజాలు తేల్చేందుకు సిట్‌ను ఏర్పాటు చేసింది అప్పటి టీడీపీ ప్రభుత్వం. ఇక రంగంలోకి దిగిన సిట్ అధికారులు ఇద్దరు తహసీల్దార్లతోపాటు, రెవెన్యూ, సర్వేశాఖకు చెందిన కొందరు ఉద్యోగులను అరెస్టు చేశారు. అలాగే పలువురు ఐఏఎస్, డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులకు నోటీసులు జారీచేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారడంతో కేసు కాస్తా మూలనపడింది. ఇక గతేడాది అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రికార్డుల ట్యాంపరింగ్ కేసును మళ్లీ సీరియస్‌గా తీసుకుంది. ట్యాంపరింగ్ కేసుకు సంబంధించి అభియోగాలు నమోదైన అధికారులపై విచారణ జరపాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులివ్వడంతో ఇన్వెస్టిగేషన్ స్పీడప్ చేశారు అధికారులు..



# బీసీల లెక్క తేలాకే ఎన్నికలు..

- స్థానికతకు సమయం పట్టే అవకాశం
- నిరాశలో ఆశావహులు



**కోదాడ, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగే సూచనలు కనిపించడం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్తు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లాలోని సూర్యాపేట, యాదాద్రి, నల్గొండ జిల్లాలోని 1740 పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు జరిగాయి. గతేడాది జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసింది. అదేవిధంగా 73 జెడ్పీటీసీ, 764 ఎంపీటీసీలకు 2019 మే నెలలో ఎన్నికలు జరిగాయి. గతేడాది జులై 3 న మండల పరిషత్, జులై 4న జిల్లా పరిషత్ పాలక మండళ్ల పదవీకాలం ముగిసింది. ఇక 19 మున్సిపాల్టీలకు 2020 లో ఎన్నికలు నిర్వహించారు. గత నెల 26 న వాటి పదవీకాలం కూడా ముగిసింది. పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్తు, మున్సిపాల్టీల ఎన్నికలు నిర్వహించేంతవరకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది.కాగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు ప్రారంభమైంది. అయితే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికల పై ముందుకెళ్లాలని సర్కారు భావిస్తోంది. దీంతో స్థానిక పోరు ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కొంతకాలంగా కసరత్తు చేస్తోంది. సమగ్ర కులగణన చేయడంతో పాటు డెడికేటెడ్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసింది. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకుమార్చి మొదటి వారంలో కేబినెట్లో నిర్ణయం తీసుకొని అసెంబ్లీలో తీర్మానం చేయనున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

**మళ్లీ కులగణన - స్థానిక ఎన్నికలు వాయిదా ?**

ప్రభుత్వం స్థానిక ఎన్నికలను మరోసారి వాయిదా వేసుకుంది. రెండు వారాల్లో ఎన్నికల తేదీల ప్రకటన ఉంటుందని ముందుగా ప్రాదేశిక 7 ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన ప్రకటనలు.. బాంబుల ప్రకటనల్లాగే తుస్సుమన్నాయి. సీఎం రేవంత్ - పాటు ముఖ్య నేతలు, అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమావేశం అయ్యారు. "ఫిబ్రవరి తేదీల్లోపే ఓ క్లారిటీ వస్తుందనుకున్నారు. కానీ సమావేశం తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. మరోసారి కులగణన చేస్తున్నట్లుగా ప్రకటించారు. దీంతో అందరూ షాక్ గురి కావాల్సి వచ్చింది. కులగణన చాలా పక్కాగా జరిగిందని ప్రభుత్వం అదే పనిగా వాదిస్తోంది.7 అసెంబ్లీలో పెట్టి ఆమోదించుకుంది కూడా. ఆ నివేదిక ఆధారంగా బీసీ డెడికేటెడ్ కమిషన్ రిపోర్టు కూడా సమర్పించింది. ఇప్పుడు మళ్లీ రీ సర్వే అని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అనేక విమర్శలకు కారణమయ్యే అవకాశం ఉంది. కులగణన తప్పుల తడక అని తాము వాదించామని ప్రభుత్వం దాన్ని పరిగణనలోకి తీసుకుని మళ్లీ సర్వే చేస్తోందని - ఇతర పార్టీలు వాదిస్తున్నాయి. అయితే ప్రభుత్వం - గతంలో కులగణనలో నమోదు చేసుకున్న వారికి మాత్రం కాదని.. మొత్తంగా 3.1 శాతం మంది నమోదు చేసుకోలేదని వారి కోసమేనని చెబుతోంది. ఈ నేపథ్యంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు - ఇస్తామని ఇచ్చిన హామీనే ఇప్పుడు కాంగ్రెస్ కు సమస్యగా మారింది. రాజకీయంగా రిజర్వేషన్లు - ఇద్దామని రేవంత్ సవాల్ చేశారు కానీ.. అలా ముందుకు వెళ్తే ఇబ్బందులు ఎదురవుతాయని.. - మరో ప్రయత్నం చేద్దామని వాయిదా వేస్తున్నట్లు " కనిపిస్తుంది. గత ఏడాది నుంచి స్థానిక ఎన్నికలనురేవంత్ సర్కార్ ముందుకు జరుపుకుంటూ పోతోంది.

**ఆశావహుల్లో నిరాశ....**

తెలంగాణలో వాయిదా పడిన స్థానిక సంస్థల ఎన్నికలు ఆశావహుల్లో నిరాశను పెంచాయి.ప్రధానంగా పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆశావహులు పలు పదవులపై ఆశలు పెట్టుకున్నారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అక్కడక్కడా కార్పొరేషన్, మార్కెట్, గ్రంథాలయ పదవులు తప్పితే నేటికి కూడా మెజార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత గల పదవులను ఇవ్వలేదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల పై ఆశావహులు గురి పెట్టారు. ఇందుకు గాను పోటీ చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. గత కొంతకాలంగా స్థానిక పాలనలో ఉన్న ప్రాతినిధ్యాన్ని పెంచుకునే అవకాశంగా భావించిన ఆశావహులు ఈ ఎన్నికల నిరవధిక వాయిదాతో అస్పష్టతలో పడిపోయారు. గ్రామ పంచాయతీ నుంచి జెడ్పీటీసీ, ఎంపీటీసీ, మునిసిపాలిటీల స్థాయిలో ప్రతినిధులు తమ సమర్థతను ప్రజలకు నిరూపించుకునే అవకాశం కోసం ఎదురు చూస్తున్నా, అనూహ్యంగా మారిన రాజకీయ సమీకరణాలు అనేక ఊహాగానాలకు తావిచ్చాయి.ప్రభుత్వ నిర్ణయాల కారణంగా ఎన్నికల ప్రక్రియను నిలిపివేసింది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు మాత్రం ఈ వాయిదాను ప్రభుత్వ కుయుక్తిగా - అభివర్ణిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే విషయమై అధికారిక ప్రకటన రాకపోవడం అస్పష్టతను పెంచింది. ఆశావహులు ఇప్పటికే చాటుమాటుగా చేస్తున్న ఉత్సాహం కొంత మేరకు తగ్గిపోతున్నా వారు ఇంకా అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో నేతలు తమ అనుచరులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ పరిస్థితిని అంచనా వేస్తున్నారు. సమయానికి ఎన్నికలు జరిపితే ప్రజాస్వామ్య స్ఫూర్తి కాపాడబడుతుందనే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. అయితే, అధికార పక్షం తనకు అనుకూలంగా ఉన్న సమయాన్ని అంచనా వేసి నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇదిలావుండగా పోటీ చేయాలని భావిస్తున్న వారు నిరాశలో ఉన్నప్పటికీ, రాజకీయ సమీకరణలు మారేలా చూస్తూ వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆశావహులు తమ అవకాశాలు కోల్పోతున్నట్లు భావిస్తూ నిరాశకు గురవుతున్నారు.


HINDUJA HOUSING FINANCE

**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, ఇండియా. బ్రాంచ్ ఆఫీస్: 8-4-238/6, 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ- 505001, www.hindujahousingfinanace.com

అనుబంధం-4 | స్వాధీనత నోటీస్ | (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ గూడ కృష్ణమూర్తి, .....రుణగ్రహీత, 2. శ్రీమతి గూడ శారద,.....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: - ఫ్లాట్ నం 4 వికాస్ నగర్, మంచిర్యాల, సెమిఅర్బన్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా- 504216, మరియు సర్వే నెం.272, ఫ్లాట్ నెం: 106 (సి-2). గోధావరి రెసిడెన్సీ, వికాస్‌నగర్. మంచిర్యాల, మంచిర్యాల కోర్ట్ ఏరియా దగ్గర, అర్బన్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా- 504301. LAN - AP/KRM/PDPL/A000000043 | 21.11.2024 & రూ.14,17,518/- (రూపాయలు పద్నాలుగు లక్షల పదిహేడు వేల ఐదు వందల పద్దెనిమిది మాత్రమే) | 14.02.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (చరాస్తి) :- తెలంగాణ రాష్ట్రం, మంచిర్యాల జిల్లా, వికాస్ నగర్ వద్ద ఉన్న బ్లాక్ నెం.2, సర్వే నెం.272, డోర్ నెం. 1-176/8-27 గల భూమిలో 50.66 చ.గ.ల అవిభాజ్య వాటాతో పాటు గోదావరి రెసిడెన్సీ అని పిలువబడే భవనంలోని రెండవ అంతస్తులో 1083 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఫ్లాట్ నెం.106 (సి2) యావదాస్తి. సరిహద్దులు: భూమి యొక్క సరిహద్దులు: తూర్పు: మగధ కన్‌స్ట్రక్ట్‌కు చెందిన భూమి, దక్షిణం: అంజయ్యకు చెందిన భూమి, పశ్చిమం: మగధ కన్‌స్ట్రక్ట్‌కు చెందిన భూమి, ఉత్తరం: 30 అడుగుల వెడల్పు గల రహదారి. భూమి సరిహద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : డక్ట్, పశ్చిమం : ఖాళీ ప్రదేశం, ఉత్తరం : ఖాళీ ప్రదేశం. | | |
| 2. | 1. శ్రీ.కందుకూరి రమాదేవి, ...రుణగ్రహీత, 2.శ్రీ.కందుకూరి నవీన్ ..సహ రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం. నం 1-54,బేగంపేట్, కరీంనగర్, రూరల్, రామగుండం, తెలంగాణ, 505212 మరియు సర్వే నం 363, గ్రామం బేగంపేట్, కమాన్‌పూర్ మండలం, పెద్దపల్లి, కరీంనగర్, అర్బన్, రామగుండం, తెలంగాణ, భారతదేశం - 505212. LAN - AP/KRM/PDPL/A000000053 | 21.11.2024 & రూ.6,33,797/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల తొంభై ఏడు మాత్రమే) | 14.02.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిర ఆస్తి) :- ఆస్తి ఇంటి నెం. 10-136/బి, సర్వే నెం. 363 మరియు దాని ప్రాంతాన్ని ఈ క్రింది విధంగా కలిగి ఉండటం: ప్రాంతం. మొత్తం వైశాల్యం - 181.50 చ. గజాలు, 151.65 చ. మీటర్లు. ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: బోనగిరి రాజమల్లు ఓపెన్ ల్యాండ్, ఉత్తరం: బోనగిరి రాజమల్లు ఓపెన్ ల్యాండ్, దక్షిణం: రోడ్డు. ఆస్తి రామగిరి మండలం, పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లి పరిధిలో, రిజిస్ట్రేషన్ సబ్‌బి జిల్లా మంథని, మరియు విశ్రాంతి జిల్లా పెద్దపల్లి. రిజిస్ట్రేషన్ జిల్లా పెద్దపల్లి మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంథని అధికార పరిధిలోని పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం, బేగంపేట్ గ్రామం వద్ద ఉన్న ఆస్తి ఉన్నది. | | |
| 3. | 1. శ్రీ. సుద్దాల శ్రీనివాస్ ..రుణగ్రహీత, 2. శ్రీమతి సుద్దాల మమత ..సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నం 6-80/సి/1, శివాజీనగర్, బొమ్మకల్, కరీంనగర్, రూరల్, కరీంనగర్, భారతదేశం - 505001, తెలంగాణ మరియు సర్వే నెం.176/బి, ఇం.నెం. 6-80/సి/1, బొమ్మకల్, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505001. LAN - AP/KRM/PDPL/A000000136& CO/CPC/CPOF/A000003912 | 22.11.2024 & రూ.26,69,536/- (రూ. ఇరవై ఆరు లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ముప్పై ఆరు మాత్రమే) | 14.02.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) :- సబ్ జిల్లా మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ అధికార పరిధి క్రింద కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మండలం, బొమ్మకల్ గ్రామ పంచాయతీ, బొమ్మకల్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 176/బి లోని 214.00 చ.గ.లు లేదా 179.76 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో ఫ్లాట్ నెం.2లో ఆర్‌సిసి ఇం.నెం. 6-80/సి/1 యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 03, పశ్చిమం: 33'-0" వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 01, దక్షిణం: మంద మహిపాల్ రెడ్డి & ఇతరుల భూమి. | | |
| 4. | 1. శ్రీమతి గరిషే సుజాత, .....రుణగ్రహీత, 2. శ్రీ. గరీష్ గణేష్ .....సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నం. 4-100/ఎ/1, నాస్పూర్, మంచిర్యాల, అర్బన్, మంచిర్యాల, తెలంగాణ, భారతదేశం -504302. LAN - AP/KRM/PDPL/A000000155 | 21.11.2024 & రూ.10,07,313/- (రూ. పది లక్షల ఏడు వేల మూడు వందల పదమూడు మాత్రమే) | 14.02.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరమైన ఆస్తి) :- ఇచ్చట స్కెచ్ మ్యాప్‌లో మరింత స్పష్టముగా తెలుపబడి ఉండి తెలంగాణ రాష్ట్రం, మంచిర్యాల జిల్లా, నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని టివిస్, మంచిర్యాల జిల్లా, నస్పూర్ మండలం, నస్పూర్ గ్రామం వద్ద ఉన్న దిగువ తెలుపబడిన సరిహద్దులు కలిగి ఉండి మొత్తం విస్తీర్ణం: 789.11 చ.గ.లు = 659.77 చ.మీ.లు, 440.27 చ.గ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ పాత ఇం.నెం. 4-100/2, కొత్త ఇం.నెం. 4/100/ఎ/1 (అసెస్‌మెంట్ నం.1219110919) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల భూమి, పశ్చిమం: గరిషే బక్కయ్య ఇల్లు, ఉత్తరం: మునిసిపాలిటీ రోడ్, దక్షిణం: సిరిపురం కిస్తాయా యొక్క భూమి. | | |
| 5. | 1. శ్రీ. బత్తుల భాస్కర్ ..రుణగ్రహీత, 2. శ్రీమతి బత్తుల రూపశ్రీ ..సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నెం. 18-4-155/55/3, ప్రశాంత్ నగర్, హరీష్రావు నగర్, సిద్దిపేట, 502103, టెంపుల్, రూరల్ సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103 LAN - AP/WGL/SDPH/A000000016 | 21.11.2024 & రూ.16,64,170/- (రూపాయలు పదహారు లక్షల అరవై నాలుగు వేల నూట డెబ్బై మాత్రమే) | 14.02.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిర ఆస్తి) :- 190-00 చదరపు గజాలు లేదా 158- 85 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ఇం.నెం. 18-4-155/55/3ని కలిగి ఉన్న ఇల్లు, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ప్రాంతం 725-00 చదరపు అడుగుల విస్తీర్ణం. సరిహద్దులు: తూర్పు: బూర సరస్వతి ఖాళీ ప్రదేశం మరియు ఇల్లు, పశ్చిమం: రోడ్డు 18 అడుగులు., ఉత్తరం: ఎల్లం ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఎర్రోళ్ల పద్మ ఇల్లు. | | |
| 6. | 1. శ్రీమతి మహమ్మద్ రాజయ్య ..రుణగ్రహీత, 2. శ్రీ మహమ్మద్ గఫూర్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం. నం 2-16, రావుకుల, సిద్దిపేట, బస్టాండ్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ- 502107, మరియు: ఇం.నం:1-23/సి/1, మాచాపూర్, చిన్నకోడూర్, సిద్దిపేట, 502107, సిద్దిపేట, బస్టాండ్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502107. LAN - AP/WGL/SDPH/A000000114 | 21.11.2024 & రూ.7,09,743 /- (రూ. ఏడు లక్షల తొమ్మిది వేల ఏడు వందల నలభై మూడు మాత్రమే) | 14.02.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరమైన ఆస్తి) :- రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట్ (రూరల్) మరియు జిల్లా రిజిస్ట్రేషన్ సిద్దిపేట్ అధికార పరిధిలోని సిద్దిపేట్ జిల్లా, చిన్న కోడూర్ మండలం, మాచాపూర్ గ్రా & జి.పి. వద్ద ఉన్న 550.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, 200.00 చ.గ.లు లేదా 167.22 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 1-23/సి/1 గల ఆర్‌సిసి గృహము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: తూర్పు: పున్నం పోచయ్య యొక్క ఓపేన్ ప్లేస్, పశ్చిమం: సిసి రోడ్, ఉత్తరం: బండోజు కుమార స్వామి ఇల్లు. దక్షిణం: మైసమ్మ మల్లయ్య ఓపేన్ ప్లేస్. | | |
| 7. | 1. శ్రీ. మల్లేష్ కె ..... రుణగ్రహీత, 2. శ్రీమతి. కొమ్ము యమునా ..సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నెం. 19-13-38, వార్డ్ నం 19, బ్లాక్ నెం 13, ఇందిరమ్మ కాలనీ,, లింగారెడ్డి పల్లి పాత జిపి, సిద్దిపేట, తెలంగాణ రాష్ట్రం, అర్బన్, యలమ్మ టెంపుల్ సమీపంలో 502103 LAN - AP/WGL/SDPH/A000000118 | 20.11.2024 & రూ.9,70,139/- (రూ. తొమ్మిది లక్షల డెబ్బై వేల ఒక వంద ముప్పై తొమ్మిది మాత్రమే) | 14.02.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిర ఆస్తి) :- సబ్ జిల్లా సిద్దిపేట్ (అర్బన్) రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ (అర్బన్) మండలం, సిద్దిపేట్ మెర్జెడ్ మున్సిపాలిటీ మరియు టౌన్, లింగారెడ్డిపల్లి (ఓల్డ్ జిపి) వద్ద ఉన్న 360.00 చ.అ.ల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాతో 60.00 చ.గ.లు లేదా 50.16 చదరపు మీటర్లు విస్తీర్ణము గల భూమిలో నెం.19-13-38 గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఎ కుమార్ ఇల్లు., పశ్చిమం: 30 అడుగుల రోడ్డు, ఉత్తరం మారోజు శ్రీనివాస్ ఇల్లు, దక్షిణం: కట్టా సత్యనారాయణ ఇల్లు. | | |
| 8 | 1. శ్రీ కొత్త నర్సిములు .....రుణగ్రహీత, 2. శ్రీమతి. కొత్త కళావతి , 3. శ్రీమతి. కోత అర్చన .....సహ రుణగ్రహీత. ఇరువురి నివాసం: ఇం.నెం. 2-3-53/1 అంబేద్కర్ నగర్, అంబేద్కర్ నగర్, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103. LAN - AP/WGL/SDPH/A000000174 | 22.11.2024 & రూ.6,69,933/- (రూ. ఆరు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై మూడు మాత్రమే) | 14.02.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిర ఆస్తి) :- సిద్దిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట్ (అర్బన్) మరియు జిల్లా సంగారెడ్డి అధికార పరిధిలోని సిద్దిపేట్ జిల్లా, హరిజనవాడ గ్రామం, మండలం వద్ద ఉన్న 361.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ 73-50 చదరపు గజాలు, లేదా 61-45 చదరపు మీటర్లు విస్తీర్ణముతో డోర్ నెం. 2-3-53/3/2 గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: తూర్పు:రోడ్డు, పశ్చిమం: గుంటి లక్ష్మి ఇల్లు, ఉత్తరం:రోడ్డు, దక్షిణం: లచ్చవా ఇల్లు. | | |
| 9 | 1. శ్రీ. పోతుల రాములు, .....రుణగ్రహీత , 2. మిస్ పోతుల భవాని ..సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నెం. 1-105/1, వడ్డెర కాలనీ, ప్రశాంత్ నగర్, సిద్దిపేట, తెలంగాణ-502103,, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103. LAN - AP/WGL/SDPH/A000000217 | 20.11.2024 & రూ.14,93,412/- (రూపాయిలు పద్నాలుగు లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల పన్నెండు మాత్రమే) | 14.02.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిర ఆస్తి) :- ఎస్ఆర్ఓ సిద్దిపేట్ పరిధిలోని సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ మున్సిపాలిటీ, సిద్దిపేట్ (గ్రా & మం), సిద్దిపేట్ పాత జిపి ప్రశాంత్ నగర్ వద్ద ఉన్న 53.70 చ.గ.లు మరియు 44.89 చ.మీ.ల ఖాళీ ప్రదేశములో మిగిలినది మరియు 644.00 చ.అ.లు లేదా 71.55 చ.గ.లు లేదా 59.82 చ.మీ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా మరియు 1258-25 చ.గ.లు మరియు 104-72 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియా, పాత ఇం.నెం. 1-105/1, కొత్త ఇం.నెం. 18-1-105/1, (పిటిఐ నెం. 1113016643) కలిగిన భవనం యావదాస్తి. సరిహద్దులు: దక్షిణం: దాత ఇల్లు, పశ్చిమం: రోడ్డు వెడల్పు 30-0" అడుగులు, ఉత్తరం: దండ్ల మల్లయ్య మరియు వల్లెపు నర్సయ్య ఇల్లు, దక్షిణం: పోతుల మల్లేశం ఇల్లు. | | |
| 10 | 1. శ్రీ. దర్శనం కంక చంద్రం..... రుణగ్రహీత, 2.శ్రీమతి. దర్శనం రేణుక సి ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: నెం 3-33, పెద్ద కోడూరు, చిన్నకోడూరు, సిద్దిపేట,, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502276 మరియు సి. నం: 2-90/2, పెద్దకోడూరు సిద్దిపేట,, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం 502276 LAN - AP/WGL/SDPH/A000000260 | 22.11.2024 & రూ.6,20,290/- (రూ. ఆరు లక్షల ఇరవై వేల రెండు వందల తొంభై మాత్రమే) | 14.02.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిర ఆస్తి) :- రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట్ (రూరల్) మరియు జిల్లా రిజిస్ట్రేషన్ సిద్దిపేట్ అధికార పరిధి క్రింద చిన్నకోడూర్ మండలం, పెద్దకోడూర్ గ్రామం వద్ద ఉన్న (380.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్) 108.00 చదరపు గజాలు, లేదా 90.29 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఇం.నెం. 2-90/2 గల ఆర్‌సిసి భవనము. ఆస్తి సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్, పశ్చిమం: దబ్బెట యెల్లయ్య ఇల్లు., ఉత్తరం: దర్శనం పోచయ్య ఓపేన్ ప్లేస్, దక్షిణం: దర్శనం లింగయ్య ఇల్లు. | | |
| 11 | 1. శ్రీ వెంకటేష్ నాయక్ అజ్మీరా ..రుణగ్రహీత, 2. శ్రీ అజ్మీరా వనిత .....సహ-రుణగ్రహీత ఇరువురి నివాసంం ఇం.నెం. 1-20, గుండెంగ, గూడూరు, వరంగల్, నర్సంపేట, ట్యాంక్ దగ్గర, గ్రామీణ, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506332, మరియు సర్వే నెం:3/1, గుండెంగా, గూడూరు, వరంగల్, నర్సంపేట, మెయిన్ రోడ్, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506332. LAN - AP/WGL/WRNG/A000000182 | 22.11.2024 & రూ.8,36,539/- (రూ. ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల ఐదు వందల ముప్పై తొమ్మిది మాత్రమే) | 14.02.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిర ఆస్తి) :- మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ క్రింద గూడూర్ మండలం, గుండెంగ గ్రామ పంచాయతీ, గుండెంగ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 3/1లోని 205.70 చ. గజాలు లేదా 172.00 చ.మీ.ల విస్తీర్ణము గల భమిలో ఇం.నెం. 1-32/1 గల ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నర్సింగం నుండి గుండెంగ పోవు రోడ్డు, పశ్చిమం: విక్రయదారు యొక్క ఓపెన్ ప్లేస్, ఉత్తరం: నర్సింగోజు రాజు ఓపెన్ ప్లేస్, దక్షిణం: కె తిరుపతి రెడ్డి ఓపెన్ ప్లేస్. | | |

తేది: 16.02.2025, ప్రదేశం: కరీంనగర్ | సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## ఫంక్షన్‌హాల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలో భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో ఆదివారం అంగడి బజార్ లో నూతనంగా నిర్మించిన అంచూరి ఏ/సి కన్వెన్షన్ ను హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ముల్కనూర్ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో ఏసీ కన్వెన్షన్ ను అందుబాటులోకి తేవడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంచూరి కుటుంబ సభ్యులు, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, రాజిరెడ్డి, మాడుగుల గోపి, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, వెంకట్రాజం, అప్పని పద్మ, ఎదులాపురం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో జీబీఎస్ తొలి మరణం..

**అమరావతి (నినాదం):** అమరావతి, ఆంధ్రప్రదేశ్‌లో తొలి గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్)తో ఓ మహిళ మృతి చెందింది. ఆదివారం గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతోన్న కమలమ్మ అనే మహిళ మరణించింది. రెండు రోజుల కిత్రం ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లిలో గులియన్ బారే సిండ్రోమ్ వ్యాధి కలకలం రేగింది. ఆ గ్రామానికి చెందిన వృద్ధురాలు కమలమ్మకు ఈ వ్యాధి సోకింది. దీంతో తీవ్ర జ్వరంతో కాళ్లు చచ్చు పడిపోయాయి. ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దాంతో ఆమెను కుటుంబ సభ్యులు గుంటూరులోని జీజీహెచ్‌కు తరలించారు. కమలమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఈ వ్యాధి సోకి మరణించిన తొలి మహిళ కమలమ్మ మరణించడంతో.. ప్రభుత్వం అప్రమత్తమైంది. మరోవైపు సదరు గ్రామంలో ప్రజలకు వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించారు. కానీ ఎవరికీ వ్యాధి లక్షణాలు లేవని వైద్యులు వెల్లడించారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలు బర్డ్‌ఫ్లూతో టెన్షన్ పడుతోన్నాయి. మరోవైపు గులియన్ బారే సిండ్రోమ్ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మహారాష్ట్ర, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో ఈ వ్యాధి ఇప్పటికే తీవ్ర కలవరం పుట్టించింది. ఇటీవల ఇది తెలంగాణలో ప్రవేశించింది. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోకి ఎంటరయింది. . ఏపీలో ప్రస్తుతం 17 గులియన్ బార్రే సింర్డోమ్ (జీబీఎస్) కేసులు నమోదు అయ్యాయని వైద్యారోగ్య శాఖ ప్రకటించింది. అయితే గుంటూరు జిల్లా జీజీహెచ్‌కు ఈ వ్యాధి సోకిన బాధితులు క్యూ కడుతున్నారు. ఇప్పటికే ఆసుపత్రిలో ఏడుగురు చికిత్స పొందుతున్నారు. మరికొందరి పరిస్థితి విషమంగా మారడంతో వారికి ఐసీయులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది.

**గులియన్ బారే సిండ్రోమ్**

**వైరస్ లక్షణాలు ఇలా ఉంటాయి..**


ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం, డయేరియా, పొత్తి కడుపు నొప్పి, జ్వరంతోపాటు వాంతులు అవుతాయని వైద్యులు చెబుతున్నారు. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ బ్యాక్టీరియా సోకుతుందని అంటున్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపైనే తీవ్ర ప్రభావం చూపుతుంది. నాడీ వ్యవస్థను ఈ వైరస్ దెబ్బతీస్తుంది. దీంతో రోగి పక్షవాతం బారిన పడతాడు. అయితే సకాలంలో వైద్యం అందితే ముప్పు ఉండదని పేర్కొంటున్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు




**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కొన్నేళ్ళ క్రితం మృతి చెందిన తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు ఆర్థిక చేయూతను అందించారు. ఈ సంఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములకనూరు గ్రామానికి చెందిన కాసగోని కిషోర్ కొన్నేళ్ల క్రితం మృతిచెందాడు. కొద్దిరోజుల క్రితం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో విషయం తెలుసుకున్న తమ పదో తరగతి 1998-1999 బ్యాచ్ విద్యార్థులు కిషోర్ కుటుంబాన్ని పరామర్శించి, రూ.50 వేల ఆర్థిక సాయాన్ని మృతుడి తల్లికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ, చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ముల్కనూర్ శ్రీకృష్ణదేవరాయ హై స్కూల్ లో 10 వ, తరగతి వరకు చదివిన అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గూడ కోటేశ్వర్, వీరభద్రం, రాజయ్య, సారయ్య విద్యార్థులు భూపతి విజయ్ కుమార్, రేన రజనీకాంత్, గూడ చంద్రశేఖర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెక్కల రామక్క జాతరను ప్రభుత్వమే నిర్వహించాలి



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర ఆనాటి పురాతన కాలం నుండి కొమరం వంశీయులు సంవత్సరాల తరబడి ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి వచ్చే కొమరం వారి రెక్కల రామక్క జాతర జరుపుకుంటూ వస్తున్నామని మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు, సత్యనారాయణ,కొమరం వెంకన్న,కొమరం రామ్మూర్తి అన్నారు. ఆలయ ప్రాంగణంలో కొమరం వారి వంశీకులతో వారు మాట్లాడుతూ... కొమరం వారి ఇలవేల్పు ఆనాటి నుంచి మన పూర్వీకులు జాతర చేసుకుంటూ వచ్చారు. ఈ సంవత్సరం వరకు కూడ ప్రభుత్వాలు పాలకులు ఈ రెక్కల రామక్క జాతరను పట్టించుకోలేదని ఈ జాతరకు చతిస్గఢ్, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్నటువంటి కొమరం వాళ్లు వంశీకులే కాకుండా రెక్కల రమక్క దేవుని దర్శించుకోవడానికి కోరిన మొక్కులు చెల్లించుకోవడానికి లక్షలలో ప్రజలు భక్తులు పాల్గొంటారని ఈనెల 18 నుండి మొదలయ్యే ఈ జాతర కు ఇల్లందు శాసనసభ్యులు కొమరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయంవెంకటేశ్వర్లు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు, ఐటీడీఏ పిఓ రాహుల్ ఈ జాతరకు ఆహ్వానితులుగా చేయడంతో ముందస్తుగా ఆలయ ప్రాంగంలోఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ టీం ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటికైనా ఇంత భారీ ఎత్తున జరిగే కొమరం వారి ఇలవేల్పు అయిన రెక్కల రామక్క జాతరను ప్రభుత్వ లాంఛనాలతో ప్రతి రెండు సంవత్సరాలకు జాతరను మహాద్భుతంగా జరిపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన కొమరం వారి వంశీకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బర్త్ డే సందర్భంగా..
## మొక్కలు నాటిన మాజీ కార్పొరేషన్ చైర్మన్లు..

- హాజరైన సంతోశ్‌కుమార్



**హైదరాబాద్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోశ్‌కుమార్ పిలుపు మేరకు హైదరాబాద్‌లోని పంజాగుట్టలో వృక్షారన కార్యక్రమం నిర్వహించారు. జలగం వెంగళరావు పార్కులో 40 కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి సంతోశ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ మాజీ చైర్మన్లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో చాలా నష్టానికి గురవుతుందని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు సంతోశ్ కుమార్ మాట్లాడుతూ.. రైతు బంధువు, హరిత ప్రేమికుడు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి వృక్షార్చన ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని ఇచ్చిన పిలుపు మేరకు మా పార్టీ మాజీ కార్పొరేషన్ చైర్మన్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం చాలా సంతోషకరమమని కొనియాడారు. వారందరికీ కూడా బీఆర్ఎస్ పార్టీ పక్షాన, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మేడే రాజీవ్ సాగర్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, దేవి ప్రసాద్, ముజీవుద్దీన్, గూడూర్ ప్రవీణ్, ఎర్రోళ్ల శ్రీనివాస్ , గెల్లు శ్రీనివాస్, జూలూరి గౌరీ శంకర్, మెట్టు శ్రీనివాస్, సుమిత్ర



ఆనంద్, రజిని సాయిచంద్, మంత్రి శ్రీదేవి, మన్నె కవిత, చిరుమళ్ళ రాకేశ్, ఆంజనేయులు గౌడ్, గజ్జెల నగేశ్, వాసుదేవ రెడ్డి, వై సతీశ్ రెడ్డి , పాటిమీది జగన్, ఇంతియాజ్, వల్యా నాయక్, దామోదర్ గుప్తా, కిశోర్ గౌడ్, ఉపేంద్ర, పల్లె రవి, అక్బర్, నాగేందర్ గౌడ్, మఠం భిక్షపతి, వెంకటేశ్వర్ రెడ్డి, సర్వోత్తమ్, మన్నె గోవర్ధన్, తుంగబాలు, గోసుల శ్రీనివాస్, మెట్టు శ్రీనివాస్, శ్రీధర్, రాఘవేంద్ర యాదవ్, పూర్ణచందర్ , సతీశ్, ఎన్ ఎన్ రాజు, అమృత్ చౌహాన్ పాల్గొన్నారు.

## కోదాడకు ఈటల రాజేందర్ రాక...



**కోదాడ, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ 2025 పై అవగాహన సదస్సును కొలర పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ హాజరుకానునట్లుగా పేర్కొన్నారు. బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి దారుణ హత్య



**సంగారెడ్డి, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే..అమీన్‌పూర్‌లో నివాసముంటున్న బానోతు గోపాల్ నాయక్ (42)ను సొంత బావమరిది నరేష్ నాయక్ తన మిత్రునితో కలిసి హత్య చేశాడు. మృతదేహాన్ని అమీన్‌పూర్ పరిధిలోని స్మశాన వాటికలో వదిలి వెళ్లారు. బావ, బామ్మర్ది కలిసి జేసీబీ వాహనాన్ని కొనుగోలు చేశారు. బావను హత్య చేస్తే అతని పేరుపై ఉన్న జేసీబీ ఇన్స్‌రెన్స్ మాఫీ అవుతుందని హత్య చేసినట్లు సమాచారం. కాగా,వీరి స్వగ్రామం మెదక్ జిల్లా పాపన్నపేట్‌కు చెందిన వారిగా గుర్తించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పటాన్‌చెరు ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వస్త్ర ఎగుమతులను పెంచడమే మా లక్ష్యం

**న్యూఢిల్లీ, (నినాదం):** ప్రపంచంలో టెక్స్‌టైల్ ఎగుమతిదారుల్లో భారత్ ఆరో స్థానానికి చేరడం ఎంతో గొప్ప విషయం అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఆదివారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన భారత్ టెక్స్- 2025 కు మోదీ హాజరయ్యారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఈవెంట్‌గా మారిందన్నారు. 2030 నాటికి వస్త్ర ఎగుమతలను రూ.9 లక్షల కోట్లకు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని మోదీ స్పష్టం చేశారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2030 కంటే ముందు ఆ లక్ష్యాన్ని చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఉంది. 2030 నాటికి వస్త్ర ఎగుమతులను ప్రస్తుత రూ.3 లక్షల కోట్ల నుంచి రూ.9 లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం. వస్త్ర రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోంది. భారతదేశం అధిక-గ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ వైపు పయనిస్తోంది. వస్త్ర రంగానికి అవసరమైన నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులను తయారు చేవడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వస్త్ర రంగం గతేడాది 7 శాతం వృద్ధిని నమోదు చేసింద%--%ని మోదీ కొనియాడారు. మా ప్రభుత్వం సాంకేతిక వస్త్ర రంగంపై దృష్టి సారించింది. టెక్స్‌టైల్ రంగానికి బ్యాంకులు సహాయ సహకారాలు అందించాలి. టెక్స్‌టైల్ రంగం మరింత అభివృద్ధి చెంది ఎక్కువ మందికి ఉపాధి కల్పించాల ని ప్రధాని మోదీ సూచించారు. ఢిల్లీలో జరుగుతున్న ఈ భారత్ టెక్స్-2025 కార్యక్రమం ఫిబ్రవరి 14 నుంచి 17వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో 120కి పైగా దేశాలు పాల్గొంటున్నాయి.



# అయోమయం.. గందరగోళం

సంపాదకీయం

రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తెలంగాణ రైతాంగం ఆగ్రహంగా ఉండటానికి చాలా కారణాలున్నాయి. పంట వేయడానికి ముందు ఒకే విడతగా అందించాల్సిన రైతు భరోసా సొమ్మును మూడు నెలలుగా సాగదీయడం ఈ కారణాల్లో ఒకటి. ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు కాంగ్రెస్ మూడు వాగ్దానాలు చేసింది. అందులో మొదటిది రుణమాఫీ కాగా, రెండోది రైతు భరోసా. మూడోది పంటబీమా. ఈ మూడు వాగ్దానాల వల్లే గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక సీట్లు వచ్చాయి. అధికారంలోకి వచ్చాక సగం మంది రైతులకైనా రుణమాఫీ పూర్తిచేయని ప్రభుత్వం దానిని పూర్తిచేశామని జబ్బలు చరుచుకున్నది. కానీ, ఈ పథకం ద్వారా రైతులకు అందాల్సిన సుమారు రూ. 15 వేల కోట్లకు కాంగ్రెస్ గండికొట్టింది. ప్రభుత్వం ఇప్పుడు తాజాగా 'రైతుభరోసా' నాటకం ఆడుతున్నది. గత ప్రభుత్వం ఒక సీజన్ పంటకు ఎకరానికి రూ.5 వేలు ఇస్తే తాము రూ. 7.5 వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. వంద రోజుల్లో హామీల అమలు అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ రైతు భరోసా ఆరంభించడానికే ఏడాది కాలం తీసుకున్నది. అర్హుల జాబితా అంటూ చర్చలు, సమావేశాలు, కమిటీ పేరిట కాలయాపన చేసింది. బీఆర్ఎస్ నేతల ఒత్తిడి తట్టుకోలేక చివరకు ఆ పథకం విధి విధానాలను ప్రకటించింది. రాష్ట్రంలో సాగు లేని భూమిగా 2.5 లక్షల ఎకరాలను గుర్తించింది. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని తర్జనభర్జన పడిన ప్రభుత్వం చివరకు ఏ భూపరిమితి లేకుండానే చిన్న, పెద్ద రైతులందరికీ పథకాన్ని వర్తింపజేసింది. సంక్రాంతికి ఇస్తామన్న రైతు భరోసాను చివరికి జనవరి 26న ఇస్తామని చెప్పింది. పొలాల్లో నాట్లు పడిన నవంబర్ నుంచి ఆశగా ఎదురుచూస్తున్న రైతులకు 27న కూడా రైతు భరోసా సొమ్ము జమకాలేదు. తొలి విడతగా 32 జిల్లాల్లోని 577 గ్రామాల్లో 9,48,333 ఎకరాల సాగు భూమికి సంబంధించి 4,41,911 మంది రైతులకు రూ. 569 కోట్లు పంపిణీ చేసింది. ఎకరంలోపు భూమి ఉన్నవారికి తొలివిడతలో అర్హత లభించింది. తిరిగి పది రోజుల తర్వాత ఫిబ్రవరి 5న ఎకరం భూమి ఉన్న 17 లక్షల మంది రైతులకు 9.26 లక్షల ఎకరాల కోసం రూ. 557.54 కోట్లను రైతు ఖాతాల్లో వేసింది. మూడో విడతగా 9న రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న 8.66 లక్షల మంది రైతులకు 11.79 లక్షల ఎకరాల కోసం రూ.707.55 కోట్లు విడుదల అయ్యాయి. ఈ విడతల వారీ పంపిణీ మార్చి 31 వరకు కొనసాగనున్నది. రైతు భరోసా కోసం ప్రభుత్వం రూ.6,534 కోట్లను కేటాయించినట్టు తెలిసింది. ఇప్పటివరకు రూ. 1,834 కోట్లు మాత్రమే పంపిణీ చేసింది. ఇంకా రెండు వంతులకుపైగా రైతులకు పంపిణీ చేయాల్సి ఉన్నది. రైతు భరోసా పంపిణీ చూస్తుంటే దాహంతో ఉన్న వారి నోట్లో నాలుగు చుక్కల నీళ్లు విదిలించినట్టుగా అనిపిస్తున్నది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కాకముందు రాష్ట్రంలో 1.31 కోట్ల ఎకరాల సాగుభూమి ఉండేది. బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టుల నిర్మాణం జరిగి, సాగునీటి వసతి అందుబాటులోకి రావడంతో దాదాపు 90 లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి వచ్చాయి. 2023 నాటికి మన వ్యవసాయ భూమి విస్తీర్ణం 2.20 కోట్ల ఎకరాలకు చేరింది. ఈ లెక్కన చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు 15 శాతం భూమికే రైతుభరోసా సొమ్ము అందించింది. మిగతా సొమ్ము పంపిణీకి మరో 45 రోజుల గడువు మాత్రమే ఉన్నది. ఈ లోపు ఎన్ని అడ్డంకులు ఎదురవుతాయో ఊహించలేం. రైతు భరోసా ఉద్దేశానికి, ప్రభుత్వ పంపిణీ విధానానికి మధ్య ఏమాత్రం పొంతన ఉండటం లేదు. ఏప్రిల్ నుంచి వరి కోతలు మొదలవుతాయి. దానికి నెల రోజుల ముందే పంటకు ఎరువులు, పురుగుల మందుల అవసరం కూడా తీరిపోతుంది. నవంబర్ నుంచి చేతిలో అవసరానికి డబ్బు లేక ఇబ్బందులు పడిన రైతుకు ఇప్పుడిచ్చే ఈ 'భరోసా' దేనికి పనికొస్తుంది? 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన 'రైతుబంధు'తో ఈ పథకానికి పోలికే లేదు. రైతుబంధు ద్వారా ప్రతి పంటకాలంలో కోటిన్నర ఎకరాలకు సంబంధించి 70 లక్షల మంది రైతులకు ఒకే విడతగా రూ.7 వేల కోట్లు అందేవి. ఇప్పుడీ పరిస్థితి మొత్తం తారుమారై ఎవరికి, ఎప్పుడు రైతుభరోసా సొమ్ము పడుతుందో అర్థం కాని అయోమయ స్థితికి అన్నదాతలు చేరుకున్నారు.

# మెచ్చని కులగణన నచ్చని వర్గీకరణ!

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేసిన రెండు సర్వే ఫలితాల తీరు ఒకింత ఆందోళనకు, ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. నిర్లక్ష్యానికి నిలువుటద్దంలాగా అవి నిలుస్తున్నవి. వాటిలో మొదటిది బీసీ కులగణన కాగా, రెండోది ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ. రెండు అంశాలు జనాభాతో ముడిపడినవే. రాష్ట్రంలో జనాభా తగ్గుదల నమోదు కానప్పుడు బీసీ జనాభా ఎలా తగ్గిందన్న దానిపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ప్రకారం 25-04-2024 నాటికి రాష్ట్రంలోని ఓటర్లు 3,32,32,318 మంది. పాఠశాల విద్యాశాఖ ప్రకారం 1-10వ తరగతి విద్యార్థుల సంఖ్య 59,33,001 కాగా, ఇంటర్ విద్యార్థులు సంఖ్య 6,13,306. వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ లెక్కల ప్రకారం ఒకటి నుంచి పదేండ్ల వయసు కలిగిన పిల్లల సంఖ్య 59,33,001. మొత్తం 4,36,77,626 మంది. బడికి వెళ్లని ఒకటి నుంచి ఐదేండ్ల వయసున్న పిల్లల సంఖ్య దాదాపు 25 లక్షలు. ఈ లెక్కన చూసుకుంటే మొత్తం జనాభా 4 కోట్ల పైచిలుకు ఉండాలి. కానీ, బీసీ కులగణనలో 3,54,77,554 మాత్రమే ఉన్నారు. 2014లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కేవలం 24 గంటల్లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం తెలంగాణ జనాభా 3,63,95,794. ఇప్పుడు పదేండ్ల తర్వాత కులగణన చేస్తే నిజానికి జనాభా పెరగాలి. కానీ, తగ్గడం కులగణన విశ్వసనీయతను ప్రశ్నిస్తున్నది. 2014లో బీసీలు 51 శాతంతో 1,85,61,856 ఉన్నారు. 2024 కులగణన ప్రకారం 1,64,09,179 తో 46.25 శాతానికి పడిపోయారు. మరి ఈ పదేండ్లలో 21,52,677 మంది బీసీలు ఏమయ్యారో ప్రభుత్వం చెప్పడంలేదు. అనూహ్యంగా ఓసీ జనాభా పెరగడం గమనార్హం. 2014లో 31,29,160 (8శాతం)గా ఉన్న ఓసీ జనాభా ఇప్పుడు 13.31 శాతానికి ఎగబాకి 47,19,115కి చేరడం విశేషం. ఇక, ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూకుడుగా పోవాలనుకున్నారు. మంత్రివర్గ ఉపసంఘం, జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, దానికి 60 రోజుల గడువు విధించారు. కనీసం ఆరు నెలల నుంచి సంవత్సర సమయం కేటాయించాల్సింది పోయి అరవై రోజుల గడువు మాత్రమే విధించడం అనుమానాలకు, సందేహాలకు తావు ఇస్తున్నది. 82 రోజుల్లో సమర్పించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ రిపోర్ట్ బయటకు రాకపోయినా దానిలోని అంశాల ఆధారంగా క్యాబినెట్ ఆమోదంతో అసెంబ్లీలో చర్చకు ప్రతిపాదించిన అంశాలు తప్పులతడకగా ఉన్నాయి. అసెంబ్లీ సాక్షిగా సుప్రీంకోర్టు తీర్పు కేసును సివిల్ అప్పీల్ నంబర్ 2317/2011 బదులు 2017/2011 గా వర్గీకరణ ప్రతిపాదిత అంశంగా పేర్కొనడం ఆశ్చర్యమే. 2011 జనాభా లెక్కల ప్రకారం 59 ఎస్సీ కులాల స్త్రీ పురుషుల మొత్తం జనాభా 54,32,680. వీటి ఆధారంగా చెప్పిన ప్రతిపాదిత మూడు క్యాటగిరీల్లో ఎ-లో 15 కులాల మొత్తం జనాభా సంఖ్య 1,71,625. బి-క్యాటగిరీలో 18 కులాల మొత్తం జనాభా 32,74,377. సి- క్యాటగిరీలోని 26 కులాల మొత్తం జనాభా 17,71,682 గా పేర్కొన్నారు. వీటి మొత్తం 52,17,684. అంటే 2011 జనాభా లెక్కల ప్రకారం 59 ఎస్సీల కులాల మొత్తం జనాభా కంటే 2,14,996 తక్కువ. దీనిని బట్టి కమిషన్ పనితీరు ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. బీసీ సంఘాలు కులగణనను ఆహ్వానించినప్పటికీ లెక్కలను మాత్రం మెచ్చడంలేదు. ఎస్సీ వర్గీకరణను డిమాండ్ చేసినవారికి కేటాయింపులు నచ్చడం లేదు. తాము 13 శాతం డిమాండ్ చేశామని, కనీసం 11 శాతమైనా కేటాయిస్తూ సరిచేయాలని కోరుతున్నారు. ఎ- క్యాటగిరీలో పంబాల, మన్నె కులాలను చేర్చడాన్ని ఉపకులాల సంఘాల వారు వ్యతిరేకిస్తున్నారు. బి- క్యాటగిరీ వారు అదనపు కోటా కావాలంటున్నారు. సి- క్యాటగిరీలోని నేతకాని వారు తమకు ప్రత్యేక గ్రూపు కేటాయించాలంటున్నారు. వర్గీకరణను ఆహ్వానించిన మాల మేధావులు సైతం గ్రూపుల కేటాయింపుల ప్రామాణికతను ప్రశ్నిస్తున్నారు. రామచంద్రరాజు కమిషన్ సూచించిన ఆంత్రోపలోజికల్, వృత్తులు, వాటి ఆధారిత గ్రూపుల కేటాయింపు నియమం పాటించలేదని, ఉషామెహ్రా కమిషన్ సిఫార్సుల వాసన ఊసేలేదని తిరస్కరిస్తున్నారు. కులగణన కాంగ్రెస్ పార్టీ అనుబంధ బీసీ సంఘాలు మినహా ఎవరిమెప్పు పొందడంలేదు. ఇక వర్గీకరణ ప్రామాణికత, శాస్త్రీయత న్యాయ సమీక్షలో మాత్రమే తేలనుంది. కాలపరిమితి విధించుకొని కార్యక్రమం ముగించి కాలరెత్తుకోవాలనుకుంటే కాలుజారి పడ్డట్టు అయింది.

# ధూమపానం... ఆరోగ్యానికి హానికరం

సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందు వలన దీనికి 'పొగాకు' అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరెట్లు, చుట్టలు తయారు చేస్తారు. దీనిని కొన్ని రకాల తాంబూలాలలో కూడా ఉపయోగిస్తున్నారు. క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పొగాకు వాడకం మొదలైంది. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని స్థానిక తెగల వారు పొగాకును దేవుని కానుకగా పరిగణించే వారు. వేడుకల్లో పొగ తాగేవారు. పొగాకు చుట్టల నుంచి వెలువడే ధూమ మేఘాల ద్వారా తమ ప్రార్థనలు భగవంతుని చేరుకుంటాయని వారు నమ్మేవారు. యూరోపియన్లు అమెరికాలో అడుగు పెట్టడం ప్రారంభ మయ్యాక క్రీస్తుశకం 16వ శతాబ్దం నాటికి పొగాకు క్రమంగా యూరోపియన్ దేశాలకు, ఆ తర్వాత శరవేగంగా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. బ్రిటిష్ వారి ద్వారా పొగాకు భారత దేశానికి చేరుకుంది. పొగాకు పరిచయం కావడానికి ముందు భారత దేశంలో ఎక్కువగా గంజాయి తోనే పొగ తాగేవారు. ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటు లోకి వచ్చిన తొలినాళ్లలో పొగాకును ఔషధంగా పరిగణించే వారు. సిగరెట్ల కంపెనీలు వైద్యులతో వ్యాపార ప్రకటనలు ప్రచారం చేసుకునేవి. 20వ శతాబ్దిలో సగానికి సగం కాలం ఇలాగే గడిచింది. పొగాకు వల్ల క్యాన్సర్ వంటి అనర్థాలు తలెత్తు తున్నట్లు గుర్తించిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా పలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు పొగాకు వ్యతిరేక ప్రచారం ప్రారంభించాయి. పలు ప్రభుత్వాలు కూడా పొగాకు వాడకంపై ఆంక్షలు అమలు లోకి తెచ్చాయి. బొలీవియా మరియు పెరూ పొగాకు జన్మస్థలంగా పరిగణించ బడతాయి. క్రిస్టోఫర్ కొలంబస్ యాత్రల ద్వారా ఐరోపాకు తీసుకు రాబడినట్లు, అలా పొగాకు సాగు క్రమంగా ఉత్తర అమెరికా, చైనా, భారతదేశం, పూర్వ యుఎస్ఎస్ఆర్ భూభాగంలో, ట్రాన్స్‌కా కాసియా, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, మోల్డోవా, ఉక్రెయిన్, క్రిమియా మరియు క్రాస్నోదర్ భూభాగంలో పెంచడం క్రమానుగతంగా జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల మంది పొగ తాగుతున్నారని, ఏటా పొగాకు కారణంగా 70లక్షల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ప్రపంచం లోనే అత్యధిక శాతం కిరిబాటి దీవిలో మూడులో రెండొంతుల మంది మగవాళ్లు ధూమపానానికి అలవాటు పడ్డారు. మూడొంతుల మంది ఆడవాళ్లు కూడా పొగ తాగుతున్నారు. యూరప్‌లోని మాంటెనెగ్రో దేశంలో 46శాతం మంది ప్రజలకు పొగతాగే అలవాటుంది. గ్రీస్‌లో 50శాతం మంది మగవాళ్లు, 35శాతం మంది ఆడవాళ్లు ధూమపానం చేస్తారు. ప్రపంచం లోనే అత్యధికంగా ఈస్ట్ తైమూర్‌లో 80శాతం మంది మగవాళ్లు పొగ తాగుతారు. కానీ 6శాతం మంది ఆడవాళ్లకు మాత్రమే ఆ అలవాటుంది. రష్యాలో 15ఏళ్లు పైబడిన మగవాళ్లలో 60శాతం మంది పొగ తాగుతున్నారు. 23శాతం మంది మహిళలకు ఆ అలవాటుంది. ఇక తక్కువగా పొగ తాగేవారు ఉండే దేశాలు...ఘనా, ఇథియోపియా, నైజీరియా, ఎరిత్రియా, పనామా... ఈ ఐదు దేశాలూ అతి తక్కువగా పొగ తాగే దేశాల జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. ఆఫ్రికాలో 14శాతం మంది మాత్రమే పొగ తాగుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఇటీవలి కాలంలో అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారత దేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గినట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్లు, బీడీలు, సిగార్లు, హుక్కా వంటి ధూమపానం, గుట్కా నమలడం కోసం పొగాకును వివిధ రకాలుగా విక్రయిస్తారు. నికోటిన్ అనేది పొగాకులో ఉండే ప్రధాన విష పదార్థం. ఇది ధూమపానం వ్యసనానికి దారితీస్తుంది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరి తిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమే. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న కేన్సర్‌లు, గుండె జబ్బులు, నాన్-కమ్యూనికెబుల్




వ్యాధులు (ఎన్‌సిడిలు) వంటి దీర్ఘకాల శ్వాసకోశ వ్యాధులు ధూమపానం వలనే సంభవిస్తాయి. పొగాకు తాగేవారు శ్వాస సంబంధిత సమస్యలను కలిగి ఉంటారు ఎందుకంటే, పొగాకు ఊపిరి తిత్తులను పూర్తిగా ప్రమాదానికి గురి చేస్తుంది. అంతేకాకుండా, వీరిలో అధిక శ్లేష్మంతో కూడిన దగ్గు కూడా వస్తుంది. 80% కంటే ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ధూమపానం కారణమని తెలింది. సిగరెట్లలో 70కి పైగా హానికరమైన క్యాన్సర్ కలిగించే రసాయనాలు ఉంటాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించిన నేపథ్యంలో పొగ త్రాగడం చాలా వరకు తగ్గింది. పొగ తాగడం నేరుగా ఊపిరి తిత్తుల పై ప్రభావం చూపే విషయం వల్ల భయం ప్రధాన కారణం అయితే, లాక్ డౌన్ కట్టుదిట్టమైన చర్యల వల్ల షాపులు ఎక్కువ సమయం మూసి ఉండడం, ఇళ్లనుండి బయటికి వెళ్ళలేక పోవడం ధూమపానానికి ప్రతిబంధకాలుగా మారడం పొగాకు వాడకం తగ్గడానికి కొన్ని కారణాలు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494...**

# భారత సాయుధ తిరుగుబాటు పితామహుడు ఫడ్కే

వాసుదేవ్ బల్వంత్ ఫడ్కే... దేశంలో చాలా మందికి తెలియని, విని ఉండని పేరు. ఆ త్యాగ ధనుని గురించి చరిత్ర పుస్తకాలలో కూడా ఎక్కడా కనిపించదు. భారత దేశంలో సాయుధ తిరుగుబాటుకు బీజం వేసిన వ్యక్తి ఆయనే అని, తొలి దేశద్రోహం కేసు నమోదు కాబడింది ఆ ఉద్యమ కారుని మీదే అన్న విషయం తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఆంగ్లేయుల దురాగతాలను ఎదిరించి, శ్వేత జాతీయులపై తుపాకీ ఎక్కుబెట్టిన వీరుడు. బల ప్రయోగం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుండి తరిమి వేయాలని తీర్మానించి, అమలులో ప్రాణాలు అర్పించిన వీర యోధు డు. శక్తివంత మైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఒంటిచేత్తో ఎదిరించి, సాయుధ తిరుగు బాటును రేకెత్తిం చి, భారత్‌లో బ్రిటిష్ అధికారాన్ని నాశనం చేసి హిందూ రాజ్యాన్ని పునః స్థాపిస్తా నని ప్రతిజ్ఞ చేసిన మేరు నగ ధీరుడు. 1879 అక్టోబర్ 22న ఆంగ్ల ప్రభుత్వం మొదటి రాజద్రోహ నేరం మోపబడింది ఈ వీరుడి పైనే కావడం గమనార్హం. వాసుదేవ బల్వంత ఫడ్కే (4 నవం బర్ 1845 – 17 ఫిబ్రవరి 1883) బ్రిటీష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు. ఫడ్కే 1845 నవంబర్ 4న ప్రస్తుతం మహారాష్ట్ర లోని రాయ్‌గఢ్ జిల్లాలో ఉన్న పన్వెల్ తాలూకాలోని షిర్ధోన్ గ్రామంలో మరాఠీ చిత్పవన్ బ్రాహ్మణ రైతుకుటుంబంలో కుటుంబంలో జన్మించిన వాసుదేవ్, ప్రాథమిక విద్య తన గ్రామమైన షిర్ధోన్ లోనే పూర్తి చేశాడు. హైస్కూల్ విద్యకు పూనాకు వెళ్ళగా ఆంగ్లేయులకు వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడు తున్నాడని 9 వ తరగతి లో బడి నుండి బయటకు పంపారు. పుణే నగరం చేరుకుని మిలటరీ అక్కౌంట్స్ డిపార్టుమెంటులో గుమాస్తాగా 15 సంవత్సరాల పాటు పని చేశాడు. సొంత గడ్డపై వ్యవసాయం చేస్తూ, రైతులపై అధిక పన్నులు విధిస్తున్న ఆంగ్లేయు లకు ఎదురు తిరిగాడు. వలస పాలన నుండి భారత స్వాతంత్ర్యం పొందే లక్ష్యంతో కోలి, బిల్లు, దంగర్ ఆదిగా సుమారు 300 మంది ఆదివాసీ యువకుల సహాయంతో 'రామోషి' అనే విప్లవ తిరుగుబాటు బృందాన్ని రూపొందించి, వారికి యుద్ధ విద్యలపై శిక్షణ నిర్వహించాడు. వాసుదేవ్ మొదట ప్రభుత్వ ఖజా నాలపై దాడి చేయడం మొదలు పెట్టాడు. అలా కొల్లగొట్టిన డబ్బును రైతులకు, ఆదివాసీలకు పంచే వాడు. ఆయుధాలు సమకూర్చు కొనేవాడు. బ్రిటీష్ సైనికులపై హఠాత్తుగా జరిపిన గెరిల్లా దాడుల వల్ల ఏకంగా పుణె నగరం పైనే ఫడ్కే పట్టు సాధించి, పూనాలో బలవంతు డైన తిరుగు బాటు నాయకుడైనాడు. దానితో ఆంగ్లే యులు పెద్దసైన్యం పంపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏకకాలంలో అనేక దాడులను నిర్వహించడానికి వాసుదేవ బల్వంత ఫడ్కే ప్రణాళికలు రచించినా పరిమిత విజయాన్నే అందించాయి. ఒకసారి ఘనూరు గ్రామంలో సైన్యంతో నేరుగా తలప డ్డాడు. వాసుదేవ్ ను పట్టుకుంటే బ్రిటిష్ ప్రభుత్వం బహుమానం ప్రకటిస్తే...



బొంబాయి గవర్నర్‌ను పట్టుకున్నందుకు ఫడ్కే ఎదురు బహుమానం ప్రకటించాడు. ప్రతి యూరోపియన్‌ని చంపినందుకు బహుమతిని ప్రకటించాడు. కొన్ని రోజులు పూనాను వదిలి హైదరాబాద్ కు వచ్చాడు. అప్పుడు హైదరాబాద్ పై రోహిల్లాల తిరుగు బాటు జరుగుతున్నది. వాసుదేవ్ వారితో జత కట్టి నిజాంపై తిరుగుబాటు చేసాడు. రోహిల్లా లతో పాటు అరబ్బులు కూడా ఆయనతో చేతులు కలపారు. కాని ఆంగ్లేయుల గూఢ చారులు వాసుదేవ్ ఆచూకీ తెలుసుకున్నారు. బ్రిటిష్ మేజర్ హెన్రీ విలియం డేనియల్, హైదరాబాద్ నిజాం పోలీసు కమిషనర్ అబ్దుల్ హక్ తదతరులు అవిశ్రాంతంగా ఆయన అచూకి కోసం వెతికారు. 20 జూలై 1879న పండార్‌పూర్ వెళ్తున్న పుడు కలడ్గి జిల్లాలో జరిగిన తీవ్రమైన పోరాటంలో వాసుదేవ్ ను ఒక దేవాలయంలో బంధించారు. ఫడ్కేని విచారణ నిమిత్తం పూణేకు తీసుకెళ్లారు. సర్వజనిక్ కాకా అని పిలువబడే గణేష్ వాసుదేవ్ జోషి ఆయన కేసును వాదించాడు. ఫడ్కేకి జీవిత ఖైదు విధించారు. ఆయన భారత్‌లో ఉంటే ప్రమాద కరమని గ్రహించి, జీవితాంతం ఏడెన్‌లోని జైలుకు తరలించారు. అతనికి సంకెళ్లు వేసి ఏకాంత నిర్బంధంలో ఉంచారు. అక్కడ 13 ఫిబ్రవరి 1883న జైలు నుండి అతను తప్పించుకున్నా మళ్ళీ వెంటనే తిరిగి స్వాధీనం చేసు కున్నారు బ్రిటీష్ పోలీసులు. అప్పటి నుంచి నిరహార దీక్ష చేస్తూ 17 ఫిబ్రవరి 1883న వాసుదేవ బల్వంత ఫడ్కే తుది శ్వాస విడిచాడు. ఫడ్కే భారత సాయుధ తిరుగు బాటు పితామహుడిగా పేరు పొందాడు. స్వతంత్ర ఉద్యమంలో సహ సభ్యులకు స్ఫూర్తిని అందించాడు. ఈ సమయంలో ఆయన కార్య కలాపాలను బంకిం చంద్ర చటో పాధ్యాయ్ రచించిన దేశభక్తి నవల ఆనంద్ మఠ్ లో పొందు పరిచారు. కానీ అప్పటి బ్రిటీష్ వలస ప్రభుత్వం దీన్ని ఆమోదించ లేదు. అందుకని ఈ అంశాలు తొలగించి పుస్తకాన్ని కుదించి ముద్రించాల్సి వచ్చింది. 1984 లో, భారతీయ పోస్టల్ సర్వీస్ ఫడ్కే గౌరవార్థం 50 పైసల స్టాంపును విడుదల చేసింది. ఆయన గౌరవార్థం దక్షిణ ముంబై లోని మెట్రో సినిమా సమీపంలో ఒక చౌక్ పేరు పెట్టారు.

# తెలంగాణ స్వప్నికుడు కల్వకుంట్ల చంద్రశేఖరుడు

ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు పరిపాలనా అధ్యక్షుడిగా నేడు ప్రతిపక్ష నేతగా నిరంతరము ప్రజా శ్రేయస్సుకై పని చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రగతికి తపిస్తూ ప్రజల నాయకుడిగా పేరు పొందారు. ప్రొఫెసర్ జయ శంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా కేసిఆర్ దీక్ష పట్టుదలతో గాంధీ మార్గంలో పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా తెలంగాణ సాధించుకోవడం జరిగింది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ అన్ని రంగాలలో ముందుకు పోవాలని భావించి ప్రత్యక్ష ఎన్నికలలో పోటీ చేయడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ రెండు దఫాలుగా సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి రావడం జరిగింది. కేసిఆర్ తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలుపాలని భావించి రాత్రంబవళ్లు ప్రజా సంక్షేమం తపించి రాష్ట్రాన్ని ఒక బంగారు తునకగా తయారు చేశారు. తెలంగాణ ఖ్యాతి ప్రపంచ నలుమూలల తెలియ పరిచారు. నేడు తెలంగాణ సుభిక్షముగా ఉంది అంటే కేసిఆర్ చూపిన ప్రత్యేక చొరవ అని చెప్పవచ్చు. కాంగ్రెస్ మాత్రం కేసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశాడని ఆరోపిస్తూ వారు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి బీఆర్ఎస్ ప్రభుత్వం కన్న అదనంగా రైతు బంధు, వృద్ధాప్య, వితంతు పింక్షన్, తులము బంగారు మహిళలకు రెండు వేల ఐదు వందలు వంటి పథకాలకు గండి కొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేయకుండా తెలంగాణ ప్రజలు కేసిఆర్ ని ఓడించారని ప్రగల్భాలు పలుకు చున్నారు. ప్రజా పాలన అని ప్రజలను గాలికి వదిలేసి ఇప్పుడు అప్లికేషన్ ల పాలన జరుగుతుంది రాష్ట్రంలో. కేసిఆర్ విలువ తెలియలని కాలం ఆడిన ఆటగా ఉంది నేడు తెలంగాణలో ఎందుకంటే ఎవ్వరి నోట విన్నా కేసిఆర్ పాలననే బాగుండే అని అంటున్నారు. రాన్నున స్థానిక సంస్థల ఎన్నికలలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టనున్నారు తెలంగాణ ప్రజలు. తెలంగాణ అంటేనే కేసిఆర్ అని యావత్తు దేశానికి గుర్తుకు వస్తుంది. ఎందుకంటే కేసిఆర్ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు మాత్రమే కాదు తెలంగాణ అభివృద్ధిలో కేసిఆర్ ఉన్నాడు. తెలంగాణలో హనుమంతుని గుడి లేని ఊరు లేదు, కేసిఆర్ సంక్షేమం అందని ఇల్లు లేదు అంటే అతిశయోక్తి కాదు. అందుకే కేసిఆర్ కు ప్రజలకు విడదీయరాని బంధం ఉంది. కేసిఆర్ ప్రజల నుండి పుట్టిన నేత కేసిఆర్ కు పదవులు ముఖ్యం కాదు ప్రజా ప్రయోజనాలు ముఖ్యం తెలంగాణ ఉద్యమంలో పదవులు, ప్రాణాలు సైతం పనంగా పెట్టి కొట్లాడిండు, తెలంగాణ ఉన్న అన్ని రోజులు కేసిఆర్ పేరు ప్రజల గుండెలో మారుమోగుతూ ఉంటుంది. ప్రజలు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు నాలుగు వందల ఇరవై హామీలు నమ్మి మోసపోయారు. తెలంగాణ ప్రజలు నిత్యము తపించే నాయకుడు కేసిఆర్ తెలంగాణలో బహిరంగముగా కేసిఆర్ మళ్లీ మీరే రావాలి కాంగ్రెస్ రాక్షస పాలన నుండి విముక్తి కల్పించాలని వేడుకుంటున సందర్భాలు నిత్యము మనము చూస్తునే ఉన్నాం. కేసిఆర్ దేశ రాజకీయాల్లో పేరు ఎరిగిన నేత. కేసిఆర్ రాజకీయ వ్యూహాలు అంతుచిక్కనివి, ఒక అంశంపై దృష్టి సాధిస్తే గంటలు తరబడి అధ్యయనం చేసి పూర్వాపరాలు తెలుసుకుని తిరిగి పూర్తి అవగాహనతో మాట్లాడే నాయకుడు కేసిఆర్, పలు భాషాలలో అనర్గళంగా మాట్లాడే ప్రావీణ్యం ఉంది, తెలంగాణలో ఏ నది జలాలు ఎంత వరకు తెలంగాణకు ఉపయోగపడుతున్నాయి. రాష్ట్రంలో ఎంత పంట పడుతుంది. ఎక్కడెక్కడా ఏ నేలలు ఉన్నాయి దాంట్లో అధిక దిగుబడి ఏ పంట వేస్తే వస్తుంది వంటి అంశాలే కాకుండా ఏ జిల్లా దేనికి ప్రత్యేకం వంటివి పేపర్ చూడకుండ తెలంగాణ గురించి అణువు అణువు తెలిసిన వ్యక్తి కేసిఆర్.

# తెలుగు కథకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన పాలగుమ్మి

తెలుగు కథా సాహిత్యంలోప్రముఖ రచయిత పాలగుమ్మి పద్మరాజు. అయన తన జీవిత కాలమంతా రచనలతోనే జీవనం సాగించారు. పాలగుమ్మి పద్మరాజు 2915 జూన్ 24న పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలంలోని తిరుపతిపురంలో జన్మించారు. విద్యాభ్యాసం స్వస్థలంలోనూ, ఇతర ప్రాంతాల లోనూ పూర్తి చేసుకున్న ఆయన 1939వ సంవత్సరం నుండి 1952 వరకు కాకినాడలోని పీ.ఆర్. ప్రభుత్వ కళాశాలలో సైన్సు లెక్చరర్‌గా విధులు నిర్వహించారు. తన పంతొమ్మిదో యేట నుంచే రచనలు మొదలు పెట్టారు. మొదట ఛందోబద్ధంగా పద్యాలు రాసి తర్వాత వచనంలోకి వచ్చారు. పాలగుమ్మి పద్మరాజు తన సాహిత్య జీవన యానంలో 60 కథలు, ఎనిమిది నవలలు, 30 కవితలు... ఇంకా లెక్కలేనన్ని నాటికలు మరియు నాటకాలను రచించారు. ఆయన రాసిన 60 కథలలో గాలివాన, పడవ ప్రయాణం, ఎదురు చూసిన ముహూర్తం అనే మూడు సంపుటాలుగా వెలువడ్డాయి. తెలుగు మీద ఎంత పట్టు ఉందో ఇంగ్లిష్ మీద కూడా అంతే అధికారం ఉంది. అందుకే తాను రాసిన కథానికలను తానే ఆంగ్లంలోకి తర్జుమా చేసుకునే వారు. ఆ క్రమంలోనే 1958లో అంతర్జాతీయ కథానికల పోటీలో 'గాలివాన' కథ రాసి పంపితే బహుమతి వచ్చింది. "గాలివాన" తెలుగు కథను ప్రపంచ సాహితీ చరిత్రలో సగౌరవంగా నిలబెట్టిన ఘనత పాలగుమ్మి పద్మరాజుకే చెందుతుంది. ఈ కథను ప్రపంచం లోని అనేక బాషలలోకి అనువదించారంటే ఆ నవల సాహితీ ప్రపంచంలో ఎంతగా పేరు తెచ్చుకుందో అర్థం అవుతుంది. అయన మొదటి కథ "సుబ్బి". ఎన్నో కథలు రాసినప్పటికీ వాటిలో ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చిన కథ "గాలివాన" మాత్రమే. ఈ కథ 1952వ సంవత్సరంలో న్యూయార్క్‌లోని "హెరాల్డ్ ట్రిబ్యూన్"వారు నిర్వహించిన ప్రపంచ కథల పోటీలలో రెండువ బహుమతిని గెలుచుకుంది. ఈ పోటీలకు మొత్తం 23 దేశాల నుంచి 59 కథలు ఎంపిక కాగా, అందులో భారత దేశం నుంచి మూడు కథలు ఎంపికవగా.. అందులో గాలివాన ఒకటి. అలా తెలుగు కథను ప్రపంచ సాహితీ చరిత్రలో సగౌరవంగా నిలబెట్టిన ఘనత పాలగుమ్మి పద్మరాజుకే చెందుతుంది. ఈయన రాసిన నవలలో బతికిన కాలేజీ, నల్లరేగడి, రామరాజ్యానికి రహదారి, రెండో అశోకుడి మూన్నాళ్ల పాలన మొదలైన రచనలు ముఖ్యమైనవిగా చెప్పవచ్చు. ఆయన రాసిన కవితలు, పద్యాలు, పాటలు, కథానికలు, నవలలు. రేడియో నాటకాల గురించి అందరికీ తెలిసినా సినిమా రచనల గురించి చాలా మందికి తెలియదు. సినిమా ప్రవేశం కృష్ణశాస్త్రి ద్వారా జరిగింది. నాటికే దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు సినిమాలకు పాటలు రాస్తున్నారు. బిఎన్‌రెడ్డి సినిమా తీయాలనుకున్న సంగతి తెలిసి పద్మరాజు కు కబురు చేస్తే మద్రాసు వెళ్లారు. 1954వ సంవత్సరంలో ప్రముఖ తెలుగు సినిమా నిర్మాత బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, తాను వాహినీ పతాకం కింద నిర్మించిన "బంగారు పాప" అనే చిత్రానికి మాటలు రాయమని పద్మరాజును కోరారు. అప్పటి నుంచి దాదాపు మూడు దశాబ్దాల పాటు అనేక సినిమాలకు కథలు, పాటలు పాలగుమ్మి కలంనుంచి జాలు వారాయి. 'బంగారుపాప' సినిమాలో కోటయ్య పాత్ర ఎస్‌వి రంగారావుకు చాలా పేరు వచ్చింది. 'ఇటువంటి పాత్ర మళ్లీ నాకు దొరకలేదు' అని ఎన్నోసార్లు చాలామందితో సంబరంగా అనేవారట. ఆ తరవాత 'రంగుల రాట్నం' చిత్రానికి కథ మాటలు రాశారు. ఆ కథకు నంది అవార్డు వచ్చింది. రంగుల రాట్నం నటుడు చంద్రమోహన్ పాత్రకు ప్రాణం పోసి, ఆయనను చిత్ర సీమలో నిలబెట్టింది. తర్వాత భావ నారాయణ తీసిన 'గోపాలుడు భూపాలుడు' జానపద చిత్రానికి కథ, మాటలు అందించారు. మురారి నిర్మాణంలో వచ్చిన 'సీతామాలక్ష్మి ' చిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. సినిమా అంటే అవగాహన ఉండి పాటలు, మాటలు, కథ, దర్శకత్వం, స్క్రీన్‌ప్లే, సంగీతం,.. అన్ని శాఖల లోనూ పని చేశారు. దేవుడిచ్చిన భర్త, బికారి రాముడు... చిత్రాలకు దర్శకత్వం వహించారు. మొత్తం 30కి పైగా సినిమాలకు పని చేశారు. ఎడిటింగ్, ప్రాసెసింగ్, బ్లాక్ అండ్ వైట్ నుంచి కలర్ దాకా అన్నీ చూసి నేర్చుకున్నారు. శ్రీరాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్ సినిమాకు పాటలు రాయడానికి కృష్ణశాస్త్రి రావడం కొంచెం ఆలస్యం అయితే పద్మరాజు తో ఒక పాట రాయించారు, అదే 'రాకోయీ అనకోని అతిథీ'. అంతకు ముందే 'భక్త ప్రహ్లాద' చిత్రానికి 'జననీ వర దాయనీ భవానీ' అనే గీతం కూడా రచించారు. దాసరిగారితో చాలా సినిమాలు చేశారు. దాసరి, పద్మరాజు ను 'మా గురువుగారు' అనే వారు. దాసరి, పద్మరాజు వద్ద రైటర్‌గా పని చేశారు. దాసరి ఒకేసారి నాలుగైదు సినిమాలు తీయడం వల్ల పద్మరాజు సలహాలను ఎక్కువగా అడిగేవారు. తరువాత భక్త శబరి, బంగారు పంజరం లాంటి అనేక సినిమాలలో పాలగుమ్మి పనిచేసినా... తన సినిమాలు విమర్శకుల ప్రశంసలు పొందినా, వ్యాపారపరంగా నష్టాలను చవి చూశాయి. పాలగుమ్మి దర్శకుడిగా "బికారి రాముడు" అనే సినిమాను తీసినా అది కూడా విజయవంతం కాలేదు. ఆ తరువాత పాలగుమ్మి నవల "నల్లరేగడి"ని "మాఊరి కథ" అనే పేరుతోనూ, "పడవ ప్రయాణం" అనే కథను "స్త్రీ" పేరు తోనూ సినిమాలు తీశారు. సాహితీ వినీలాకాశంలో వెలుగులు విరజిమ్ముతూ, ప్రత్యేక గుర్తింపు పొందిన అచ్చ తెలుగు రచయిత పాలగుమ్మి పద్మరాజు 1983 ఫిబ్రవరి 27న మరణించారు.

# తిరుమలలో చిరుత సంచారం

**- కాలినడక వెళ్లే భక్తులకు టీటీడీ కొత్త రూల్స్!**



**తిరుమల, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** తిరుపతి పరిధిలో మళ్లీ చిరుత సంచారం కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో టీటీడీ అధికారులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. విజిలెన్స్ సిబ్బంది గస్తీని ముమ్మరం చేశారు. ముఖ్యంగా కాలినడకన తిరుమల కొండపైకి వెళ్లే భక్తులకు పలు సూచనలు చేస్తున్నారు. అలిపిరి నుంచి తిరుమలకు నడక మార్గంలో వెళ్లే భక్తులను ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు యథావిధిగా అనుమతిస్తున్నారు. అనంతరం గుంపులుగా వదులుతున్నారు. ఒక్కో బృందంలో 70 నుంచి 100 మంది ఉండేలా విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. 12 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులను మధ్యాహ్నం నుంచి అనుమతించడం లేదు. రాత్రి 9.30 గంటల తరువాత అలిపిరి నడక మార్గాన్ని మూసివేస్తున్నారు.

# నిర్లక్ష్యంగా బస్సు నడిపిన డ్రైవర్

**తూ.గో.జిల్లా ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** లేకలేక పుట్టిన కుమారుడు పాఠశాలకు వెళ్లి తిరిగి వస్తాడనుకున్న తల్లిదండ్రులు షాక్‌కు గురయ్యారు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న చిన్నారి కళ్లేదుటే మృతిచెందడం ఆ తల్లిదండ్రులను తీవ్రంగా కలచివేసింది. స్కూల్‌కు వెళ్లొస్తాడనుకున్న కుమారుడు తిరిగి రాని లోకాలపై వెళ్లడం ఆ దంపతులను మనోవేదనకు గురి చేసింది. ఐదేళ్లు నిండకుండానే నూరేళ్ల నిండిపోయాయా? అంటూ వారి రోదనలు ఆకాశాన్ని అంటాయి. పాఠశాల వాహనమే బాలుడి పాలిట యమపాశం అవుతుందని ఊహించలేకపోయారు. తూ.గో.జిల్లా గోకవరం మండలం వెదురు పాకలో దారుణం జరిగింది. ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు కిందపడి విద్యార్థి జితేంద్ర(5) మృతిచెందాడు. తలపై నుంచి వాహనం వెళ్లడంతో చిన్నారి ప్రాణాలు విడిచాడు. గ్రామానికి చెందిన రాంబాబు, మహేశ్వరి దంపతులకు పదేళ్ల క్రితం పెళ్లైంది. వారికి వివాహం జరిగి ఏళ్లు గడుస్తున్నా పిల్లలు పుట్టకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. గుళ్లు, గోపురాలు తిరిగి అనేక పూజలు చేశారు. చివరికి పండండి మగబిడ్డకు మహేశ్వరి జన్మనిచ్చింది. దీంతో వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. చిన్నారిని అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు. ఇక పాఠశాల వయసు రాగానే కోరుకొండలోని ఓ ప్రైవేటు స్కూల్ లో చేర్పించారు. రోజూ ఉదయం గ్రామానికి వస్తున్న పాఠశాల బస్సు ఎక్కి సాయంత్రానికి చిన్నారి ఇంటికి వస్తున్నాడు. అయితే రోజూ లాగానే నిన్న(శనివారం) చిన్నారి జితేంద్రను తల్లిదండ్రులు బస్సు ఎక్కించి స్కూల్‌కు పంపించారు. సాయంత్రం అయ్యే సరికే తమ కుమారుడు వస్తాడని, అన్నం తినిపించాలని ఆ తల్లి వెయ్యి కళ్లతో ఎదురుచూస్తోంది. ఎప్పటిలాగానే బస్సు గ్రామానికి చేరుకుంది. అందరూ విద్యార్థులు దిగిపోతున్నారు. జితేంద్ర ఇంటి వద్దకు సైతం బస్సు వచ్చింది. బాలుడు బస్సు దిగి రోడ్డు దాటేందుకు అదే బస్సు ముందుకు వెళ్లాడు. ఇది గమనించని డ్రైవర్ వాహనాన్ని ముందుకు పోనిచ్చాడు. దీంతో జితేంద్ర బస్సు కిందపడ్డాడు. అనంతరం బాలుడి తల పైనుంచి వాహనం వెళ్లిపోయింది. అక్కడున్న వారంతా కేకలు వేయడంతో గమనించిన డ్రైవర్ బస్సును అక్కడే వదిలి పారిపోయాడు. తలకు తీవ్రగాయమై రక్తపు మడుగులో పడి ఉన్న చిన్నారిని బాధిత తల్లిదండ్రులు, స్థానికులు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే చిన్నారి జితేంద్ర మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఆ మాట విన్న దంపతులు ఆస్పత్రి ప్రాంగణంలోనే గుండెలు పగిలేలా రోదించారు. లేకలేక పుట్టిన కుమారుడు మృతిచెందడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. బస్సులో స్కూల్ ఆయా లేకపోవడంతోనే ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఫీజులు వసూలు చేసే యాజమాన్యాలు పిల్లలను సురక్షితంగా ఇంటికి పంపడంతో విఫలం అయ్యారంటూ ఆరోపిస్తున్నారు. గోకవరం, కోరుకొండ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని, అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# జగన్‌కు మరో బిగ్ షాక్..

**- వైసీపీ కీలక నేత అరెస్ట్**


**విశాఖపట్నం, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** జగన్ హయాంలో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. అడ్డగోలు దోపిడీలు, కబ్జాలకు పాల్పడ్డారు. ఎదురు వచ్చిన వారితో దారుణంగా ప్రవర్తించారు. పోలీసు స్టేషన్లకు వెళ్లాలంటేనే భయపడేవారు. కేసు పెడితే ఎంతగానో హింసించే వారు. ఐదేళ్లలో ఇలాంటి ఘటనలు ఎన్నో రాష్ట్రంలో నమోదయ్యాయి. తప్పును ప్రశ్నించిన బాధితులను ఇన్నాళ్లూ అధికారం అడ్డుపెట్టుకొని వైసీపీ నేతలు భయభ్రాంతులకు గురిచేశారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగించింది. ఏ ఒక్కరికీ రక్షణ లేకుండా పోయింది. వైసీపీ హయాంలో రోజూ ఏదో ఒక చోట మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు జరిగిన ఘటనలు ఉన్నాయి. ముక్కు పచ్చలారని చిన్నారులను సైతం కామాంధులు వదల్లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో బాధితులు బయటకు వస్తున్నారు.

**న్యాయం కోసం బాధితుల ఎదురుచూపులు..**

బాధితులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో తమను బాధపెట్టిన వారికి చట్టం ముందుకు తీసుకు వచ్చి శిక్ష పడేలా చేయాలని కోరుకుంటున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో ఓ బాధితురాలి సమస్య వింటే ప్రతి ఒక్కరికీ కన్నీళ్లు వస్తాయి. వైసీపీ ప్రభుత్వంలో తనకు జరిగిన అన్యాయాన్ని విశాఖపట్నం పోలీసులకు వివరించింది. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి కీచకుడికి బుద్ధి చెప్పారు. వైసీపీకి చెందిన కీచకుడు పెబ్బులి రవికుమార్‌ను విజయవాడలో పోలీసులు అరెస్ట్ చేశారు. 2023లో వరుసకు కూతురైన యువతిని రవికుమార్ గర్భవతి చేశాడు. రవికుమార్‌పై పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేశారు. వైసీపీకి చెందిన నాయకుడు కావడంతో ఇప్పటివరకు రవికుమార్ దర్జాగా తిరిగాడు. ఏపీ బీసీ సమైక్య సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గత వైసీపీ ప్రభుత్వం నియమించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రవికుమార్ విశాఖపట్నం నుంచి పరారయ్యాడు. విజయవాడలో ఉన్నాడని తెలుసుకుని విశాఖపట్నం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.


# వైరల్ అవుతున్న మాజీ ఎంపీ వీడియోలు

**- విరుచుకుపడుతున్న తెలుగు తమ్ముళ్లు..**



**అమరావతి, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** విజయవాడ మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) సోషల్ మీడియాలో తెగ ట్రోల్ అవుతున్నారు. గతేడాది పార్లమెంట్ ఎన్నికలకు ముందు టీడీపీకి నాని రాజీనామా చేసి వైసీపీలో చేరిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత విజయవాడ ఎంపీ అభ్యర్థిగా వైసీపీ తరఫున పోటీ చేసి టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ చేతిలో ఘోర ఓటమి పాలయ్యారు. ఓటమిని జీర్ణించుకోలేని శ్రీనివాస్ తాను ఇకపై రాజకీయాల్లో కొనసాగనంటూ 10, జూన్ 2024న ప్రకటించారు. అయితే తన మాటలకు విరుద్ధంగా తాజాగా విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నేతలను కలుస్తూ చర్చలు జరుపుతున్నారు. ఆయన ఇటీవల వివిధ సభల్లో మాట్లాడిన వీడియోలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. దీంతో నాని పాత, కొత్త వీడియోలను కలిపి సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ చెప్పేది ఒకటి చేసేది మరొకటి అంటూ తెలుగు తమ్ముళ్లు పోస్టులు పెడుతున్నారు. కాగా, కొన్ని నెలలుగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న మాజీ ఎంపీ నాని ఇటీవల కాలంలో గొల్లపూడి, తిరువూరు, నందిగామ ప్రాంత నాయకులతో తరచూ టచ్‌లో ఉంటున్నారు. వారిని రెగ్యులర్‌గా కలుస్తూ మాటామంతి కలుపుతున్నారు. మళ్లీ రాజకీయాల్లోకి వచ్చేందుకు పావులు కదిపే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా ఓ సమావేశంలో నేతలతో ఆయన మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. మాజీ ఎంపీ నాని మాట్లాడుతూ.."గత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నా. గతేడాది జూన్ 10న రాజకీయాల్లో కొనసాగనని ప్రకటించా. కానీ ఎప్పుడూ ప్రజా సేవ చేస్తూనే ఉంటా. విజయవాడ అంటే నాకు పిచ్చి మమ్మకారం. విజయవాడ పార్లమెంట్ ప్రజలు నన్ను రెండుసార్లు ప్రజాసేవ చేసేందుకు గెలిపించారు. వేదికలెక్కి మాట్లాడతానని నేనెప్పుడూ అనుకోలేదు. నిరంతరం స్వార్థం లేకుండా పని చేశా. రెండు సార్లు ఎంపీగా గెలిచినా ఏనాడు ఆ పదవిని స్వార్థానికి వాడుకోలేదు. నాకు రతన్ టాటా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరి స్ఫూర్తిదాయకం. గడ్కరి పరిచయం విజయవాడ ప్రాంత అభివృద్ధికి వాడుకోగలిగాను. టాటా ట్రస్ట్ ద్వారా పార్లమెంట్ పరిధిలో ఎవరూ చేయనటువంటి సేవా కార్యక్రమాలు చేయగలిగాను" అని చెప్పారు.


# ప్రతి ఎన్నిక పరీక్షవంటిదే



**అమరావతి, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ రిపీట్ అవ్వాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి ఎన్నిక పరీక్షవంటిదేనని, కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడాలని సూచించారు. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని, ఆ దిశగా ఇప్పుడూ ముందుకెళ్లాలని కోరారు. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం మూడు పార్టీల అభ్యర్థులూ కలిసికట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలి. ఓటర్లను చైతన్యపరచాలి. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి ప్రజలు తీర్పునిచ్చారు. అలాంటి గెలుపు కోసం కృషి చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా 10 రోజులు మాత్రమే సమయం ఉంది. మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలి. నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పని చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దాని కంటే మెరుగ్గా ఉండాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నాం. వ్యవస్థలను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించాం. పాలనలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్పించాం. దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపెట్టిన ఫీజురీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించాం. ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే డబ్బులు చెల్లిస్తున్నాం. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు చేస్తున్నాం. ఇవన్నీ 8 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టింది. చేసిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కూటమి నేతలపై ఉందని" చెప్పారు.

# స్మార్ట్ సిటీగా నెల్లూరు..

**- మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు**



**నెల్లూరు ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** నెల్లూరు నగరాన్ని క్లీన్ సిటీగా మారుస్తామని మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరు నగర అభివృద్ధిపై మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇవాళ(ఆదివారం) నెల్లూరులో మంత్రి నారాయణ పర్యటించారు. నెల్లూరు నగరంలోని 5వ డివిజన్ ఎస్వీఆర్ పార్కు, 14వ డివిజన్ మాగుంట సుబ్బరామిరెడ్డి ఉద్యానవనంలో జిమ్ ఎక్విప్మెంట్‌ను నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు.

**పార్కుల్లో మౌలిక వసతులు కల్పిస్తాం..**

ప్రజల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తూ నెల్లూరు పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేశామని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని 54 డివిజన్లలో అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని పార్కుల్లో మౌలిక వసతులు కల్పించి అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. జాకీర్ హుస్సేన్ నగర్ ఎస్వీఆర్ పార్క్‌లో రూ.40 లక్షలతో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు నేడు శ్రీకారం చుట్టామని మంత్రి నారాయణ చెప్పారు. నెల రోజుల్లో ఈ పనులన్నీ పూర్తి కావాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. అన్ని మున్సిపల్ పాఠశాలల్లో కూడా జిమ్ ఎక్విప్‌మెంట్, క్రీడా పరికరాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి నారాయణ అన్నారు. సంతపేట గుంటబడికి విశాలమైన ఆట స్థలం ఉందని క్రీడా పరికరాలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

**క్రీడలకు ప్రోత్సాహం..**

గత ఐదేళ్లలో పార్కుల్లో ఆట వస్తువులు మూలానపడ్డాయని, వాటిని పునరుద్ధరిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. 30 రోజుల్లోగా జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించామని అన్నారు. కొన్ని ఆట స్థలాల్లో బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్ కోర్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. నెల్లూరు నగరంలో 3000 వీధి లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. నెల్లూరు పార్కుల్లో జిమ్ పరికరాల ఏర్పాటుతో ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ చెప్పారు. నెల్లూరు నగరంలోని అన్ని పార్కుల్లో ఉచిత ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించేందుకు ఉపయోగపడు తుందని మంత్రి నారాయణ చెప్పారు. పిల్లలు, యువత, వృద్ధులతో సహా అన్ని వయస్సుల ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ,టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ఏపీలో జీబీఎస్ తొలి మరణం..

**- అప్రమత్తమైన ప్రభుత్వం**



**అమరావతి, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లో తొలి గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్)తో ఓ మహిళ మృతి చెందింది. ఆదివారం గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతోన్న కమలమ్మ అనే మహిళ మరణించింది. రెండు రోజుల క్రితం ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లిలో గులియన్ బారే సిండ్రోమ్ వ్యాధి కలకలం రేగింది. ఆ గ్రామానికి చెందిన వృద్ధురాలు కమలమ్మకు ఈ వ్యాధి సోకింది. దీంతో తీవ్ర జ్వరంతో కాళ్లు చచ్చు పడిపోయాయి. ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దాంతో ఆమెను కుటుంబ సభ్యులు గుంటూరులోని జీజీహెచ్‌కు తరలించారు. కమలమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఈ వ్యాధి సోకి మరణించిన తొలి మహిళ కమలమ్మ మరణించడంతో.. ప్రభుత్వం అప్రమత్తమైంది. మరోవైపు సదరు గ్రామంలో ప్రజలకు వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించారు. కానీ ఎవరికీ వ్యాధి లక్షణాలు లేవని వైద్యులు వెల్లడించారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలు బర్డ్‌ఫ్లూతో టెన్షన్ పడుతోన్నాయి. మరోవైపు గులియన్ బారే సిండ్రోమ్ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మహారాష్ట్ర, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో ఈ వ్యాధి ఇప్పటికే తీవ్ర కలవరం పుట్టించింది. ఇటీవల ఇది తెలంగాణలో ప్రవేశించింది. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోకి ఎంటరయింది. . ఏపీలో ప్రస్తుతం 17 గులియన్ బార్రే సిండ్రోమ్ (జీబీఎస్) కేసులు నమోదు అయ్యాయని వైద్యారోగ్య శాఖ ప్రకటించింది. అయితే గుంటూరు జిల్లా జీజీహెచ్‌కు ఈ వ్యాధి సోకిన బాధితులు క్యూ కడుతున్నారు. ఇప్పటికే ఆసుపత్రిలో ఏడుగురు చికిత్స పొందుతున్నారు. మరికొందరి పరిస్థితి విషమంగా మారడంతో వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది.

**గులియన్ బారే సిండ్రోమ్ వైరస్ లక్షణాలు ఇలా ఉంటాయి..**

ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం, డయేరియా, పొత్తి కడుపు నొప్పి, జ్వరంతోపాటు వాంతులు అవుతాయని వైద్యులు చెబుతున్నారు. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ బ్యాక్టీరియా సోకుతుందని అంటున్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపైనే తీవ్ర ప్రభావం చూపుతుంది. నాడీ వ్యవస్థను ఈ వైరస్ దెబ్బతీస్తుంది. దీంతో రోగి పక్షవాతం బారిన పడతాడు. అయితే సకాలంలో వైద్యం అందితే ముప్పు ఉండదని పేర్కొంటున్నారు.

## ప్రయాగ్ రాజ్‌కు మంత్రి నారా లోకేశ్.. షెడ్యూల్ ఇదే..



**అమరావతి, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉత్తర్ ప్రదేశ్‌లో పర్యటించనున్నారు. రేపు (సోమవారం) మహాకుంభమేళా కు మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. సోమవారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రయాగ్ రాజ్‌కు మంత్రి లోకేశ్ చేరుకుంటారు. అనంతరం రోడ్డుమార్గాన పవిత్ర సంగమం వద్ద వెళ్లనున్నారు. అక్కడ కుంభమేళాలో పాల్గొన్ని మంత్రి లోకేశ్ పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రయాగ్ రాజ్ విమానాశ్రయం నుంచి వారణాసికి బయలుదేరుతారు. వారణాసి చేరుకున్న తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం తిరిగి రాత్రి 8 గంటలకు వారణాసి నుంచి విజయవాడకు విమానంలో బయలుదేరుతారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత రోడ్డుమార్గాన ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## శుభకార్యానికి వెళ్తుండగా ఘోర ప్రమాదం..




**పల్నాడు జిల్లా, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** శుభకార్యానికి బయలుదేరిన కాసేపటికే లారీ రూపంలో ఆ కుటుంబాన్ని మృత్యువు కబలించింది. ఒకే ఇంట్లో ముగ్గురు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటన పల్నాడు జిల్లాలోని రాజుపాలెం మండలం పెదనెమలిపూరి దగ్గర చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నుంచి ప్రకాశం జిల్లా మద్దిపాడుకు కారులో కుటుంబ సభ్యులు బయలు దేరారు. వారు వెళ్తున్న కారును ఒక్కసారిగా లారీ ఢీకొట్టింది. కారును లారీ ఢీకొనడంతో ముగ్గురు మృతిచెందారు. మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారిగా తెలుస్తోంది. ఈ ప్రమాదంలో తల్లి , ఇద్దరు కొడుకులు చనిపోయారు. మృతులు షేక్ నజీమా (50), షేక్ నూరుల్లా (26), షేక్ హబీబుల్లా(24) గా గుర్తించారు. మృతులు ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం కొత్తపల్లికి చెందిన వారిగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరగడంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ జాం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలి

**- సత్రాల నిర్వాహకులకు శ్రీశైలం సీఐ ప్రసాదరావు ..**

**శ్రీశైలం, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** ఈ నెల 19 నుంచి శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీశైలంలోని సత్రాల నిర్వాహకులతో శ్రీశైలం సీఐ ప్రసాదరావు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి సత్రంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని సత్రాల నిర్వాహకులకు చెప్పారు. సత్రాలు వారు భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లో ఎక్కువ మొత్తం డిమాండ్ చేయరాదని హెచ్చరించారు. సత్రాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జూదం, మద్యం తాగడం, మాంసం తినడం చేయకూడదని శ్రీశైలం సీఐ ప్రసాదరావు చెప్పారు. సత్రాల్లో వేరే రాష్ట్రాల వ్యక్తుల పనిచేస్తే వారి పూర్వపరాలు, తనిఖీ చేసుకోవాలని సత్రాల నిర్వహాకులకు సూచించారు. అలాగే సత్రాల్లో రూమ్ చార్జీల పట్టిక డిస్‌ప్లే చేయాలన్నారు.. దేవస్థానం పరిసరాల్లో చేయతగిన పనులు, చేయకూడని పనులు తెలియచేస్తూ డిస్‌ప్లే ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. సత్రాల్లో దళారీ వ్యవస్థ ఉండకూడదని, సత్రాల్లో ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు ఏర్పాటు చేయకూడదని, సత్రాల్లో ఎలాంటి గొడవలు జరిగినా సత్రాల నిర్వాహకులదే బాధ్యత అని చెప్పారు.

# ఏపీలో ప్రభుత్వ కొలువుల జాతర షురూ

**- మంత్రి నిమ్మల రామానాయుడు**



**పశ్చిమగోదావరి జిల్లా (పాలకొల్లు) ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నీటిపారుదల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీపై తొలి సంతకం చేశారని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియగానే మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డీఎస్సీ విడుదల చేసి, వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే ఉపాధ్యాయ పోస్టుల నియమకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**నిరుద్యోగులను మోసం చేసిన జగన్..**

పాలకొల్లులో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయాన్ని కోరుతూ మంత్రి రామానాయుడు ప్రచారం నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం అంతా కృషి చేయాలని కోరారు. శాసనమండలిలో ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజార్టీ ఇవ్వాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ...ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అంటూ జగన్ నిరుద్యోగులను మోసం, దగా చేశారని మంత్రి రామానాయుడు విమర్శించారు.

**మత్స్యకారులకు వరం..** వైసీపీ హయాంలో ఉపాధ్యాయులను మద్యం షాపుల దగ్గర విధులకు పెట్టారని ధ్వజమెత్తారు. సముద్రంలో చేపల వేట నిషేధిత రోజుల్లో ఏప్రిల్ మాసం నుంచి మత్స్యకారులకు జీవన మృతి నిమిత్తం రూ.20 వేలు అందజేస్తామని ప్రకటించారు. మే నెలలో రైతులకు రూ.20 వేలు చొప్పున అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయబోతున్నామని అన్నారు. జూన్ నెల విద్యా సంవత్సరానికి ముందు నుంచే తల్లికి వందనం కార్యక్రమం ఏపీలో అమలు చేస్తామని మంత్రి రామానాయుడు హామీ ఇచ్చారు.

**జగన్ అరాచక శక్తి ..** రాజధాని అమరావతి, పోలవరం వంటి ముఖ్య ప్రాజెక్టుల పునర్ని నిర్మాణం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల వంటివి కూటమి ప్రభుత్వ ఎనిమిది నెలల పాలనలో జరిగాయని గుర్తుచేశారు. వల్లభనేని వంశీ అంటేనే అరాచకత్వం, అవినీతి, గుండాయిజం అలాంటి వ్యక్తిని సమర్థిస్తున్న జగన్ కూడా ఒక అరాచక శక్తి అని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ పార్టీ క్షార్యాలయంపైన దాడి జరిగిన ఘటన లేదని.. కానీ వల్లభనేని వంశీ జాతీయ రహదారి పక్కన ఉన్న తెలుగుదేశం ఆఫీసును ఐదు గంటల పాటు తగులబెట్టారని మండిపడ్డారు. పార్టీ ఆఫీస్ దాడిపై ఫిర్యాదు చేసిన దళిత వ్యక్తిని కిడ్నాప్ చేసిన ఘనుడు వల్లభనేని వంశీ అని ధ్వజమెత్తారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా జగన్ బుద్ధి ఇంకా మారలేదని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డిది టైంపాస్ పాలన

- బీఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయి
- ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్‌కు నిరుద్యోగులు ఎందుకు ఓటెయ్యాలి
- రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ సర్కార్ నిర్వహించిన కులగణన పై రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లడారు. ముస్లింల కోసమే కులగణన చేశారని, కులాల మధ్య చిచ్చు పెడుతు కుల రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. బీసీల జాబితాలోకి ముస్లింలను చేర్చి వారి పొట్టగొడుతున్నారని విమర్శించారు. బీసీల హక్కులను హరింపజేయడం రాహుల్ గాంధీ రోల్ మోడల్ లా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరువ య్యారన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీకి రాష్ట్రంలో రాజకీయంగా నూకలు చెల్లాయన్నారు. దేశమంతా బీజేపీ గాలి వీస్తోందని, ఎమ్మెల్సీ ఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో మలుపు కాబోతోందన్నారు. ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ కు నిరుద్యోగులు ఎందుకు ఓట్లెయాలన్నారు. టీచర్లకు డీఏ లు, పీఆర్సీ లు ఇవ్వకుండా ఓట్లు ఎలా అడుగుతారని నిలదీశారు. కుల గణన పై చిత్త శుద్ధి లేకనే రేవంత్ రీ సర్వే చేపడతున్నారన్నారు. ఏడాది గడిచిన రూ.8000 కోట్ల ఫీజు రీయింబర్స్ బకాయిలు చెల్లించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతను కేసీ ఆర్ మోసం చేశాడన్నారు. రేవంత్ రెడ్డి టైం పాస్ పాలన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్య క్రమంలో ఎంపీ ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, బీజేపీ జిల్లా అధ్యక్షు డు దినేశ్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, పట్టభద్రుల బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, టీ చర్ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా లింగమంతుల స్వామికి బోనాలు





**ఖమ్మం, ఫిబ్రవరి16(నినాదం న్యూస్):** అనితాపురం గ్రామంలో లింగమంతుల స్వామికి ఘనంగా బోనాలు అందించారు. ఆదివారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురంగా, బండిపాడు రాయి గూడెం గ్రామాల యాదవులంతా సమిష్టిగా ప్రతి ఇంటిలో బోనాలు వండుకొని ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలతో, ఆడ మగ వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ గ్రామ శివారులోని సీత బంధం వాగు దగ్గర ఉన్న లింగమంతుల స్వామి గుడి దగ్గర కు ఊరేగింపుగా వెళ్లి బోనాలు చెల్లించారు. యాదవులు తమ బంధువులను స్నేహితులను పిలుచుకొని ప్రతి ఏటా నిర్వహించే ఈ పండుగ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, యాదవులను ఉత్సాహపరుస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దురాజ్ పల్లి లో జరిగే పెద్దగట్టు లింగ మంతుల జాతర ప్రారంభమయ్యే రోజు న ప్రతి ఏటా గంగమ్మని, లింగమంతుల స్వామికి మొక్కులు చెల్లించడం గ్రామంలో అనాదిగా, ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు, చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్, మొరిమేకల కోటయ్య తుప్పాతి రవికుమార్ , గ్రామ పెద్దలు బానోతు నరసింహా నాయక్, శీలం పుల్లయ్య మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు, భూక్య నాగేంద్రబాబు, బండిపాడు మేకల మల్లికార్జునరావు, కానబోయిన వెంకటనారాయణ అల్లిక బక్కయ్య, చింతల పెద్ద వెంకయ్య, కేతబోయిన రాంబాబు, అరి పిన్ని వెంకటేశ్వర్లు, సోమనబోయిన నాగేశ్వరరావు,చింతల చిన్న వెంకటేశ్వర్లు చింతల వెంకమ్మ, ఎర్రగడ్డ చంద్రయ్య ఎర్రగడ్డ గురవయ్య, కంప సాటి ఉపేందర్ అల్లిక ఉపేందర్ సత్తి చిట్టిబాబు, చిన్నబోయిన సత్యం చిన్నబోయిన వీరబాబు,, సత్తి సైదులు బరిగల లింగయ్య, చిన్నబోయిన కృష్ణ చిన్న బోయిన నాగేశ్వరరావు మేకల కృష్ణ కేతబోయిన లాలయ్య, కానబోయిన బిక్షం మరియు మహిళలు, యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న వారినే గెలిపించండి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అభ్యర్థిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో కలలతో ఉద్యోగ ఉపాధ్యాయులుగా భవితను ప్రారంభించిన ఉపాధ్యాయులకు పిఎఫ్ ఆర్ డి ఏ అనే నూతన చట్టం ద్వారా పెన్షన్ విధానం అంధకారమయం చేసి ఆశలను ఆవిరి చేసిందని, ఇందుకోసం ఒక్కరైతే ఒంటరే...ఒక్కటైతే ఉప్పెనే అనే నినాదంతో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల భద్రత భరోసాని తన బాధ్యతగా మొదలెట్టిన ఈ సిపిఎస్ వ్యతిరేక మహోద్యమ ప్రయాణం అంచెలంచెలుగా ఎదిగి ఐదు రాష్ట్రాలలో పాత పెన్షన్ పునరుద్ధరణకు నాంది పలికిందని, అదేవిధంగా తెలంగాణలో కూడా తాను ఎమ్మెల్సీగా భరిలో ఉన్నానని, తనను గెలిపిస్తే తప్పకుండా సిపిఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణకు పాటుపడతానని, ఉపాధ్యాయ, ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ లలో తనను ఓటు ద్వారా గెలిపించుకుని సిపిఎస్ మహమ్మారిని అంతం చేసే మరో అడుగు దూరంలో ఉన్నామని ప్రతి ఒక్కరూ నూటను తమ బాధ్యతగా భావించి తనను గెలిపించాలని తప్పకుండా నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.

## ప్రశ్నించే గొంతుకులను శాసన మండలికి పంపించండి



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) :** విద్యా సమస్యలు, నిరుద్యోగ సమస్యలు తెలిసిన వ్యక్తి, విద్యావేత్త, సామాజిక ఉద్యమకారుడు, తన 19 సంవత్సరాల ఉద్యోగానికి రాజీనామా చేసి సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణను గెలిపించి, శాసనమండలికి పంపాలని నిరుద్యోగ హక్కుల నేత, అశోక అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్ ను పిలుపునిచ్చారు. మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ నిరుద్యోగులు ఉద్యోగులు పట్టబద్రులు బిఎస్పి బలపరిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు 3వ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన నిరుద్యోగ సమస్యలు ఎట్లా ఉన్నాయో అట్లనే ఉన్నాయి. గత టీఆర్ఎస్ ప్రభుత్వము, ప్రస్తుత ప్రభుత్వము నిరుద్యోగులకు తీవ్రమైనటువంటి అన్యాయ చేస్తున్నాయి. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పేసి కేవలం 12 వేల ఉద్యోగాలే ఇప్పటివరకు నింపడం జరిగింది. అలాగే ఉద్యోగులకు సంబంధించి 317 జీవో తీసుకొచ్చి ఇబ్బందుల గురి చేశారన్నారు. అలాగే ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులలో ఇవాళ్ళ రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ విద్యార్థుల గురించి, నిరుద్యోగుల గురించి మాట్లాడే నాథుడే కరవయ్యారని, 19 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితాన్ని కొనసాగించిన, అలాగే ఒక లెక్చరర్ గా పనిచేసినటువంటి ప్రసన్న హరి కృష్ణకి నిరుద్యోగ సమస్యలు, విద్యార్థుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, మేధావి యూనివర్సిటీలలో చదువుకున్నటువంటి వ్యక్తి అయినటువంటి ప్రసన్నను గెలిపిస్తే చట్టసభల్లో వాళ్ళ తరఫున తమ వానిని వినిపించి వాళ్ళ గలాన్ని వినిపించి, వాళ్ళ సమస్యల పరిష్కారానికి ఆయన ముందుండి పోరాడుతారని స్పష్టం చేశారు. డబ్బుల సంచులతో వస్తున్న బీజేపీ, కాంగ్రెస్ వ్యక్తులను గెలిపిస్తే వాళ్ల ఆస్తులు పెరుగుతాయి తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు.ప్రభుత్వ బడి మూత పడుతుంది, కార్పొరేట్ రాజ్యమేలుతుందని జీవో 46, జీవో 29, జీవో 317లతో నిరుద్యోగులను, ఉద్యోగులను రోడ్డున పడేశారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఓయూ విద్యార్థి నేత సుకేశ్, బంజారా శక్తి మూవ్ మెంట్ రాష్ట్ర యువజన అధ్యక్షులు దేవేందర్ జాదవ్, రవినాయక్, వినోద్ నాయక్ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, ప్రవీణ్ రాజ్, నాగరాజు ప్రణీత్, రంజీత్ పాల్గొన్నారు.

## ఘనంగా 1984 కానిస్టేబుల్ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం, ఫిబ్రవరి16(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లాలో 1984 కానిస్టేబుల్ బ్యాచ్ చెందిన కానిస్టేబుల్ శిక్షణ పొంది వివిధ హెూదాలో ప్రమోషన్లు అయ్యి రిటైర్మెంట్ అయినా వారు ఈరోజు ఖమ్మంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది . దాదాపు 40 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఇలా ఫ్రెండ్స్ ని కలిసి అందరితో సంతోషంగా గడపటం చాలా ఆనందంగా అనిపించిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అజ్మతుల్లా శ్రీనివాసరావు లక్ష్మయ్య హైమతుల్లా ఆంజనేయులు రామారావు ముజహిల్ హుస్సేన్ అజీజ్ శ్రీహరి రావు షరీఫ్ శ్రీహరి దయాకర్ తదితర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి కృషి చేయాలి





- నిజాంపేట్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో పాల్గొన్న కొలను శ్రీనివాస్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీ పార్క్ స్థలంలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి లీడర్ శ్రీ కొలన్ నరసింహారెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ గా రెడ్డిపల్లి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ గా లక్ష్మి, కాలప్ప, జనరల్ సెక్రెటరీ గా దేవరాజ్, ఉదయ్, ప్రచార కార్యదర్శి గా కోటేష్ యాదవ్ మరియు ప్రవీణ్ చారి, కోశాధికారిగా మోహన్ ఎన్నుకోబడిన సభ్యులందరినీ శాలువాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కె ఎస్ ఆర్ గ మాట్లాడుతూ కాలనీలు మరింత వేగంగా అభివృద్ధి సాధించాలంటే సంక్షేమ సంఘాలే ప్రధాన కారణం అని పేర్కొన్నారు. స్థానిక ప్రజానీకానికి ఎటువంటి సమస్యలు ఉన్న నూతనంగా ఎన్నుకోబడిన సంక్షేమ సంఘ సభ్యుల దృష్టికి తీసుకురావాలని వారి ద్వారా మీ సమస్యలు పరిష్కరించబడతాయని అందుకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉండి సహకరిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగుల మధుసూదన్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ ఆవుల రాము యాదవ్, మోరంపూడి శ్రీనివాస్, కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగ పరీక్ష కేంద్రాల తనిఖీ



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో మూడో స్పెల్ ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తనిఖీ చేశారు. నిజామాబాద్ నగరంలో ప్రయోగ పరీక్షలు జరుగుతున్న కాకతీయ జూనియర్ కళాశాల, సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల, ఎస్సార్ జూనియర్ కళాశాల లను ఓం ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దిన్ అస్లామ్, శ్రీమతి కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 12 కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో కెమెరాలు పనిచేస్తున్న విషయాన్ని స్వయంగా ఇంటర్ విద్య అధికారి, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు పరిశీలించి సమీక్షించారు. ఇంటర్ విద్య అధికారి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రం లో కెమెరాలకు జియో ట్యాగింగ్ పరిశీలించామని, కెమరాలు ఆగిపోకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. లైవ్ కెమెరాల ద్వారా హైదరాబాద్ లో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు.

## కాలనీల అసోసియేషన్ సమన్వయంతోనే మరింత అభివృద్ధి

- భవానీనగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందించిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం125 డివిజన్ భవానినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులుగా అధ్యక్షులు గోపాల కృష్ణ, జనరల్ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి , ట్రెజరర్ వెంకటేష్ , శివరాం, చంద్రశేఖర్, జగన్ నూతనంగా ఎన్నికైన సందర్బంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాల్వాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం హనుమంత రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి అసోసియేషన్ సభ్యుల సమన్వయము సఖ్యతతోనే సాధ్యమని పేర్కొన్నారు. కాలనీల అభివృద్ధికి ఎల్లప్పుడు తోడుగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

# రేపటినుంచి పెద్దూరు రెక్కల రామక్క జాతర





- ఐదు రోజులపాటు జనాలతో నిండనున్న పెద్దూరు ప్రాంతం
- పూజలందుకోనున్న రెక్కల రామక్క తెలంగాణ, ఆంధ్ర, చత్తీస్‌ఘడ్ నుంచి రానున్న భక్తులు
- జాతరకు ఏర్పాట్లు పూర్తిచేస్తున్న కొమరం వంశీయులు
- గుడి అభివృద్ధికి తొలిసారిగా చొరవ చూపిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పెద్దూరు గ్రామంలో కొలువుతీరిన రెక్కల రామక్క జాతర ఈనెల18వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. 22వ తేదీన వన దేవతలను తల్లి రెక్కల రామక్క గుడి నుండి గుట్టకు వెళ్లిన తరువాత జాతర మహెూత్సవం ముగుస్తుంది. జగదల్పూర్ మండలంలో మొదలైన ఇలవేల్పు జాతరలో తంగేడు చెట్టు అక్కడి నుండి ప్రకృతి సిద్ధంగా వెలిసిన రెక్కల రామక్క బెరంబోయిన వంశమునకు పునాది ఇక్కడి నుండి రాయి బండాని రాజు మొదలు సనపగాని రాజు, భుంక రాజు గట్ల విభజన సైతం కోయ సమాజంలో మన మూలం నుండి మొదలైంది.

### ఐదు రోజుల పాటు వేడుకలు

పెద్దూరులో 18వ తేదీన మంగళవారం జాతర ప్రారంభోత్సవం కర్ర దించుట, దేవతకు కుంకుమ పూజలు గుడి మేలుకొలుపుతో జాతరను ప్రారంభిస్తారు.19న బుధవారం ఒక్కపొద్దు వేల్పు లొద్ది గుట్ట నుండి గర్భగుడికి వచ్చును,20 గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు వన దేవత పాండవుల గుట్ట నుండి గుడికి వచ్చును. అదేరోజు రాత్రి రెండు గంటలకు గంగ స్నానం తెల్లవారుజామున 4 గంటలకు కళ్యాణం జరుగును.21 శుక్రవారం దేవుడికి భక్తులు మొక్కులు అప్పగించబడును.22 శనివారం తల్లి రెక్కల రామక్క గుడి నుండి గుట్టకు వెళ్ళును. ఈ రెక్కల రామక్క జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చతిస్గడ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి భక్తులు జాతరకు అధికంగా రానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు చెబుతున్నారు.


### కొమరం వారి ఇలవేల్పు

**– ఆలయ నిర్వహన కమిటీ సభ్యులు కొమరం రాంబాబు**



రెండేళ్లకు ఒకసారి ఇక్కడ కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర మహెూత్సవానికి తెలంగాణ, ఆంధ్ర, చతిస్గడ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి వడ్డెలు, పడిగెలు, భక్తులు అధిక సంఖ్యలో రెండు రోజుల ముందు నుంచే జాతర మహెూత్సవానికి వస్తారు. జాతర ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఓ పక్క రెక్కల రామక్క జాతర సందర్భంగా 17వ తేదీ నుంచి ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం కానున్నాయి అన్నారు.

## మల్లిఖార్జున స్వామి జాతరలో పాల్గొన్న హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మెట్టుకానిగూడలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం కమిటీ సభ్యులు నిర్వహించిన మల్లన్న జాతరలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కొలను హనుమంత రెడ్డిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కొలను హనుమంత రెడ్డి మల్లికార్జున స్వామిని వేడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పరుస శ్రీనివాస్ యాదవ్, పాండు యాదవ్, బాల మల్లేష్, ఆంజనేయులు, శ్రీశైలం యాదవ్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**నర్సంపేట, ఫిబ్రవరి 16(నినాదం ):** నర్సంపేట పట్టణానికి చెందిన స్టార్ టైలర్ యజమాని కొయ్యేడి రమాదేవి -రవి గౌడ్ ల కుమారుడు శరత్ కుమార్ గౌడ్ వివాహం వెన్నెల గౌడ్ తో ద్వారక పేట లోని ఎంఎఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ వివాహానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ నర్సంపేట ఆర్ సి ఇంచార్జి విజయ్ కుమార్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, గీసుకొండ మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య గౌడ్, ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ కొయ్యేడి సనత్ కుమార్ గౌడ్, గండు కృష్ణ గౌడ్, అనంతుల లవకుమార్ గౌడ్, కొయ్యేడి శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, సాంబయ్య గౌడ్, రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాణి రుద్రమదేవి మాతృమూర్తికి మోకుదెబ్బ రమేష్ గౌడ్ నివాళులు



**నర్సంపేట, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** నర్సంపేట పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోగుల రాణి రుద్రమదేవి, బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. రాణా ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి జయశ్రీ అనారోగ్యంతో ఆది వారం స్వర్గస్తులయ్యారు. విష యం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జయశ్రీ పార్తీహ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జయశ్రీ కుటుంబ సభ్యులు రాణి రుద్రమదేవి, డాక్టర్స్ గౌతమి, ప్రతాపరెడ్డి లను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సాంబయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్, ఆరెల్లి వేణు గౌడ్,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, చుక్క అనిల్ గౌడ్ జూలూరి మణిదీప్ గౌడ్,వేణు గౌడ్,సదానందం గౌడ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి ఎన్నిక



**చౌటుప్పల్, ఫిబ్రవరి 16(నినాదంన్యూస్):** చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్ గ్రామంలో శనివారం శ్రీశ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మునుకుట్ల వెంకటేష్ గౌడ్ , వరకాంతం పెంటారెడ్డి, ఎర్ర పెంటయ్య, ఎర్ర రాములు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా బొమ్మిడి నర్సిరెడ్డి. బద్దం అంజిరెడ్డి, అధ్యక్షునిగా చీర్క రంగారెడ్డి , ఉపాధ్యక్షులుగా మెట్టు మహేశ్వర్ రెడ్డి, రోషణగారి యాదయ్య, ఎర్ర బుచ్చయ్య, ఎర్ర శ్రీశైలం యాదవ్, చిలివేరు సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా నూనె సాదేవ్ యాదవ్, కోశాధికారిగా రోషన్‌గారి మల్లేష్ గౌడ్, కార్యదర్శులుగా ఎర్ర యాదయ్య యాదవ్, నల్లంకి బుచ్చయ్య గౌడ్, బత్తుల కృష్ణ గౌడ్, భీముడి శ్రీనివాసరెడ్డి ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతు పెద్దలు. ప్రజలు పాల్గొన్నారు.

## క్రికెట్ క్లబ్ అధ్యక్షుడిగా గుండబోయిన వేణు యాదవ్



**చౌటుప్పల్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** చౌటుప్పల్ మండల క్రికెట్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా గుండబోయిన వేణు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిధిలోగల క్రీడాకారులందరు కలిసి తంగడపల్లి గ్రామానికి చెందిన గుండబోయిన వేణు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో నరసింహ గౌడ్ , బొబ్బిళ్ల మురళి ,బాబా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దురాజ్ పల్లి జాతర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు



**కోదాడ, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** దురాజ్పల్లి లింగమంతుల స్వామి జాతర సందర్భంగా కోదాడ నుండి సూర్యాపేట వైపు వెళ్తున్న వాహనాలను జాతీయ రహదారిపై బాలాజీ నగర్ ఫ్లైఓవర్ వద్ద నుంచి ట్రాఫిక్ మళ్లించారు. హైదరాబాదుకు వయా హుజూర్నగర్ మిర్యాలగూడ నల్గొండ ల మీదుగా హైదరాబాదు చేరుకోవాల్సిందిగా వాహనదారులకు పలువురు పోలీసులు సూచించారు. జాతర దృష్ట్యా వాహనదారులు సహకరించాల్సిందిగా పోలీస్‌లు కోరారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి

**- గుండు వెంకటనర్సు**

**మోత్కూరు, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కులగణన అదారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మోత్కూర్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రంపై వత్తిడి తెస్తామని చెప్పడంతో ఉపయోగం లేదని, బిల్లు పెట్టి చట్టం చేయడం ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసమే కుల గణన వ్యతిరేకిస్తున్నాయని, బీసీ కులాల ఆణగారిన అనేక సమాచార జాతులు ఇప్పటికి లెక్కల్లో లేవని, వెనకబడిన బీసీ సామాజిక వర్గాలకు అన్యాయం చేస్తున్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే నని విమర్శించారు. రాజ్యాగం ప్రకారం జన గణన, కుల గణన చేపట్టవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ బీసీల గురించి ఇక్కడ బీజేపీ నాయకులు మొసలి కన్నీరు కార్చడం కంటే బీసీలపై నిజంగా ప్రేమ ఉంటే నరేంద్రమోడీని ఒప్పించి దేశ వ్యాప్తంగా కులగణన చెప్పట్టేలా చెయ్యాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించండి

**అడ్డగూడూరు, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** ఉమ్మడి నల్గొండ, వరంగల్ ఖమ్మం ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ తరపున బలపరిచిన బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి ఉపాధ్యాయులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అడ్డగూడూరు బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు యాదవ్ అన్నారు. 317 జీవో పైన ఉద్యోగుల సమస్యల పైన బీజేపీ పార్టీ పోరాటం చేసిందని 317 జీవో పైన ఉద్యోగుల తరపున పోరాటం చేసి కేంద్ర హోం సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని వారి సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపిస్తే ఉద్యోగ సమస్యల పైన నిరంతరం పోరాటం చేసి వారి హక్కుల సాధనకై పోరాటం చేస్తారని అన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన కులగణన రీ సర్వే

- **ఇప్పటివరకు నమోదు చేసుకొని వారికి మరోసారి అవకాశం**
- **ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి కులగణన సర్వే**
- **అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతి**



**భువనగిరి, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో పలు కారణాలతో ఎవరైతే నమోదు చేసుకో లేదో అలాంటి వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరోసారి రీ సర్వేకు అనుమతించింది. ఈ మేరకు ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లా వ్యాప్తంగా రీ సర్వే ప్రారంభమైంది. కాకా ఈ రీ సర్వే ఈనెల 28 వరకు కొనసాగనుంది. గతంలో జరిగిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో హాజరు కాని వారు ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేలో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 040-211111111 కి ఫోన్ చేసి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. అదేవిధంగా ప్రజాపాలన సేవా కేంద్రాల్లో, ఆన్ లైన్‌లో ప్రొఫార్మా ను ఫారంను డౌన్ లోడ్ చేసుకొని దానిని సంబంధిత ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు పేర్కొన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా నేరుగా కేంద్రాలకు వెళ్ళి నమోదు చేసుకోవాలని సూచించారు. లేదా ఆన్ లైన్ సర్వే ఫారం ద్వారా https://seeepcsurvey.cgg.gov.in సైట్‌లో నింపి, సంతకం చేసి దగ్గరలో ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ఇవ్వాలన్నారు.

**ప్రారంభమైన రీ సర్వే..**

కులగుణనలో నమోదు కాని వారి కోసం ప్రభుత్వం ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి సర్వే కొనసాగిస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాల్ సెంటర్ ద్వారా పేరు, వీధి, గ్రామం, మొబైల్ నంబర్, ఇంటి నంబర్, పట్టణాలలో అయితే సర్కిల్ లేదా వార్డు నంబర్ వివరించిన పక్షంలో అడ్రస్ ప్రకారం ఎన్యుమరేటర్ వారి ఇంటికి వెళ్లి కులగణన చేయనున్నారు. మొబైల్ నంబర్‌తో సెర్చ్ చేసి సంబంధిత వ్యక్తి పాత డేటా బేస్‌లో నమోదు అయ్యారా? లేదా వివరాలు ఉన్నాయా? అన్నది పరిశీలించి, లేని పక్షంలో సంబంధిత వ్యక్తి, పేరు, అడ్రస్ అడగనున్నారు. ముందుగా మున్సిపాలిటీ వార్డు నంబర్, అడ్రస్, గ్రామం అయితే మండలం అడగాలని నిర్ణయించారు. ఆయా వివరాలను తెలియజేసిన పక్షంలో ఎన్యుమరేటర్ ఇంటి వద్దకు వచ్చి కుల సర్వే చేయనున్నారు. ఇప్పటి వరకు కులగణన సర్వేలో నమోదు చేసుకోని వారు ఇట్టి అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

**మొదటి విడత సర్వేలో నమోదు చేసుకొని వారు 16 లక్షల మంది..**

గతేడాది నవంబర్ 6 నుంచి డిసెంబర్ 25 వరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వే నిర్వహించింది. మొత్తం 1.15 కోట్లకు పైగా కుటుంబాలను గుర్తించగా.. కోటి 12 లక్షల కుటుంబాలు వివరాలు ఇచ్చాయి. దీనికి సంబంధించిన రిపోర్టును ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో పెట్టింది. రాష్ట్ర జనాభాలో 96.9 శాతం మంది సర్వేలో పాల్గొనగా, మరో 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో పాల్గొనని 3.56 లక్షల కుటుంబాల్లోదాదాపు 16 లక్షల మంది ఉంటారని అంచనా వేస్తున్నారు. వీళ్లతో పాటు ఇంకెవరైనా మిగిలిపోయినా వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం ఇప్పుడు మరో అవకాశం కల్పించింది. కాగా మార్చి మొదటి వారంలో కులగణనకు చట్టబద్ధత కల్పించాలని బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో బిల్లు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే మొదటి విడత సర్వేలో పాల్గొనని వారి నండి వివరాల నమోదుకు మరోసారి అవకాశం కల్పించింది.

# బేతవోలు గ్రామంలో ఉద్రిక్తత

- **కాంగ్రెస్ పార్టీలోని రెండు వర్గాల మధ్య ఘర్షణ**
- **రాళ్లు రువ్వుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు**
- **పోలీసుల రంగ ప్రవేశం.. అదుపులోకి పరిస్థితి**



**కోదాడ/చిలుకూరు, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం బెతవోలు గ్రామంలో ఆదివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈనెల 21,22 తారీకులలో గ్రామంలో బండ్ల పండుగ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పురాతన రామాలయ పునర్మాణం , శివాలయం పున నిర్మాణం చేసేందుకు గ్రామంలోని పెద్దలు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సందర్భంలో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీలోనే రెండు వర్గాల మధ్య ఆధిపత్య పోరు కొనసాగిందని , రాజకీయ నాయకులను కమిటీలో చోటు కల్పించొద్దని ఒక వర్గం ప్రతిపాదిస్తే మరొక వర్గం కల్పించాల్సిందేనని పట్టుబట్టడంతో ఇరువర్గాల మధ్య మాటా మాటా ముదిరి దాడికి దిగారు. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకుంటూ గ్రామాన్ని రణరంగంగా మార్చారు. పోలీసులకు సమాచారం అందడంతో సూర్యాపేట పెద్దగట్టు జాతరలో బందోబస్తు నిర్వహిస్తున్న కోదాడ పోలీసులు హుటాహుటిన బేతవోలు గ్రామానికి చేరుకున్నారు. ఇరువర్గాలను చల్లా చెదురుచేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

**పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశాం...**
**కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి.**

ప్రస్తుతం బేతావోలు గ్రామం ప్రశాంతంగా ఉంది. గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసాం . ఒక వ్యక్తికి మాత్రమే స్వల్ప గాయం అయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.

## రాష్ట్ర స్థాయి రెండు పాల పండ్ల ఎడ్ల పందేలు ప్రారంభం



**కోదాడ, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి రెండు పాల పండ్ల ఎడ్ల పందెలను టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కనగాల నాగేశ్వరరావు, కొనుగుంట్ల రవికుమార్, మల్లెల బ్రహ్మయ్య, తక్కెళ్ళపాడు సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాస రావులు పాల్గొన్నారు. ముఖ్య అతిధులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యరమాల బెంజిమాన్, మాజీ ఎంపీటీసీ ఎర్రమల క్రాంతి కుమార్, మాగంటి ముత్తయ్య, శరభయ్య, రంగారావు, మేకల ప్రతాప్, శ్రీను, గోపీనాథ్, కోళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నడకతోనే మంచి ఆరోగ్యం



**పెద్దపల్లి, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** నడకతోనే మంచి ఆరోగ్యంతో పాటు ఆయుష్షు పెరుగుతుందని ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ డిప్యూటీ గవర్నర్ వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్ అసోసియేషన్ సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ నేపద్యంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు వాకింగ్ చేయాలని సూచించారు వాకింగ్ చేసిన ప్రతి వ్యక్తి ఆరోగ్యంతో పాటు తన రోజువారి విధుల్లో చురుకుగా ఉంటారని తెలిపారు.వాకర్స్ ఇంటర్నేషనల్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వాకర్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ రాచకట్ల నరసింహస్వామి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సయ్యద్ అతీఫ్ లను అభినందించారు.వాకర్స్ క్లబ్ సభ్యులు వాకింగ్ తో పాటు సమాజసేవలో సైతం ముందుకు వెళ్లాలంటూ వారికి దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ సందీప్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ రాచకట్ల నరసింహస్వామి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సయ్యద్ అతీఫ్, ఐటిఐ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టే లక్ష్మణ్ సెక్రెటరీ చింతపండు రాజమల్లు, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులుబి హైటెక్ శ్రీనివాస్ బి తిరుపతి గౌడ్ సెక్రెటరీ బిఅడిచర్ల రమణమూర్తి, అమలాపురం శ్రీనివాస్, మరియు ఉపాధ్యక్షులు పడాల సతీష్ గౌడ్ తిరుమల్ వాకర్స్ బృందం పలువురు పాల్గొన్నారు.

# భూమిలేని పేదలందరికీ పన్నెండు వేలు ఇవ్వాలి!



**మోత్కూరు, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** జాబ్ కార్డు కలిగి జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పని చేసిన కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకొని భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొండగడప గ్రామంలో వ్యవసాయ కార్మికుల స్థితిగతులను తెలుసుకోవడానికి ఇంటింటికి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేడు జాబు కార్డుకు, ఉపాధి హామీ పనికి లింకు పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీలుగా నూటికి 70 శాతం మంది మహిళలు పని చేస్తున్నారని, వారందరికీ కనీస కూలి రోజుకు 800 రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని, వ్యవసాయ కూలీలకు వైద్యం కూడా ఉచితంగా అందించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం నాయకుడు సీహెచ్ నరసయ్య, లెంకల యాదగిరి, సీహెచ్ ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాలీబాల్ బహుకరణ




**మహాదేవపూర్ ఫిబ్రవరి 15, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలీబాల్, మరియు నెట్టు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడలకు అవసరమైన సామాగ్రిని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ యూత్ నాయకుడు కటకం అశోక్, పార్టీ జిల్లా కార్యదర్శి కోట సమ్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు యనమంద్ర వామన్ రావు తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న బ్రహ్మశ్రీ నిశాంత్ శర్మ



**నర్సంపేట, ఫిబ్రవరి 17(నినాదం ):** నర్సంపేట పట్టణానికి చెందిన శ్రీమాతంగి రాజశ్యామల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బ్రహ్మశ్రీ వెన్నంపల్లి నిశాంత్ శర్మకు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఐకాన్ అవార్డ్స్ ప్రధాన ఉత్సవం ఆదివారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వివేకానంద ఐకాన్ అవార్డ్స్ ప్రధానోత్సవం లో భాగంగా బ్రహ్మశ్రీ వెన్నంపల్లి నిశాంత్ శర్మ ను శాలువాతో సత్కరించి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిశాంత్ శర్మ మాట్లాడుతూ మాత శ్రీ మాతంగి రాజ శ్యామల పంచాయతన దేవాలయంలో సేవలు చేయడంతో పాటు హైందవ ధర్మాన్ని కాపాడే అవకాశం కల్పించడం నా పూర్వజన్మ సుకృతమని అని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** ఖానాపూర్ మండలంలోని పలు వివాహాది శుభ కార్యక్రమాలకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరైన్నారు.ఖానాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం రాజలింగం- లత గార్ల కుమార్తె నిహారిక - నవీన్ గౌడ్ గార్ల వివాహానికి, రాగంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిరిపోతుల వీరస్వామి- రమాదేవి గార్ల కుమారుడు రవికుమార్ - మహేశ్వరి వివాహ రిసెప్షన్, కొడ్తిమాల్ తండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోతు బిక్ష నాయక్ - ఆగమ్మ కుమారుడు వినోద్ - శిరీష గార్ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వాదూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆధునిక పరిజ్ఞానంతో శస్త్ర చికిత్సలు మరింత సులభతరం

## డైట్ కళాశాల పునర్వైభవానికై చర్యలు చేపట్టాలి

- డైట్ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్



**మేడ్చల్ ప్రతినిధి ఫిబ్రవరి16 (నినాదం న్యూస్):** హైదరాబాద్, నేరేడ్మెట్ లోని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ గా గత నెల 23 వ తేదీన పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ రవికాంత్ రావ్ ను డైట్ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కస్తూరి రవీందర్, ఉపాధ్యక్షులు జహీరుద్దీన్, సమద్ ఇతర సభ్యులు నేడు కళాశాలలో కలిసి అభినందనలు తెలిపారు. తెలంగాణా రాజధాని హైదరాబాద్ లోని డైట్ కళాశాల- గత 60 సం.లు గా ఉపాధ్యాయ విద్యకై విశేషమైన సేవలందిస్తుందని, గత 7 నెలల వ్యవధిలో 4గురు ప్రిన్సిపాళ్ళు మారడం వలన ఏర్పడ్డ గందరగోళ పరిస్థితిని చక్కదిద్దాలని కోరారు. కళాశాలలోముఖ్యంగా D.El.Ed (Diploma in Elementary Education) కోర్సులో తెలుగు, ఇంగ్లీష్ , ఉర్దూ మీడియంలలో మొత్తం 300 సీట్లుండగా హైదరాబాద్ పాత నగరం నుండి 50% ముస్లిం మైనారిటీ విద్యార్థులు, 30% బీసీ ఎస్సి ఎస్టీ వర్గాల నుండి ప్రవేశం పొందుతున్నారని తెలిపారు. కాగా ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్ లో డైట్, హైదరాబాద్ లో విద్యార్థులకుఅవకాశం కల్పించనందువలన 300 మంది స్థానిక అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతున్నట్లు వారు వివరించారు. ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించి, స్లైడింగ్ ద్వారా కళాశాలలోని సీట్లను భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని, రాష్ట్రం లోని ఇతర 9 డైట్ లలో మాదిరిగా గెస్ట్ లెక్చరర్స్ ను కొనసాగించాలని ఈరోజు కలిసి ప్రాతినిధ్యం చేసినట్లు ప్రభుత్వ డైట్ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కస్తూరి రవీందర్, ఉపాధ్యక్షుడు జహీరుద్దీన్ తెలిపారు. సంబంధిత పాఠశాల విద్య అధికారులతో చర్చించి నష్ట నివారణ చర్యలు చేపట్టినట్లు, సమస్యను పరిష్కరించగలనని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవికాంత్ రావ్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## మల్లిఖార్జున స్వామి జాతరలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్, సొంటి రెడ్డి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మెట్టుకానిగూడలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డిలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒగ్గుకళాకారుల వాయిద్యాల మధ్య శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు నియోజవర్గ ప్రజలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయశాఖ, దేవాలయాలు మరింత అభివృద్ధి సాధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాండు యాదవ్, పరుస శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు, బాలమల్లేష్,గోపాల్, యాదగిరి,శ్రీశైలం యాదవ్,భాస్కర్,నగేష్, సత్యనారాయణ,బుచ్చిరెడ్డి,చిన్న అంజి,ఈగ శ్రీనివాస్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, పాల కృష్ణ, షాకీర్, గుమస్తా మధు, తౌఫిక్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవి రజతోత్సవ వేడుకలలో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి రజితోత్సవ వేడుకలలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల వేదమంత్రోచరణల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం కుత్బుల్లాపూర్ ప్రజలందరిపై ఉండాలని, ఆమె చల్లని చూపుతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో జీవించేలా ఆశీస్సులు అందజేయాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యపాగ సహదేవ్, పెరుమాండ్ల రవి, ఇంద్రసేనారెడ్డి, ముత్యపాగ నర్సింగరావు, బైగాన్ నరసింహారావు, తుపాకుల నర్సింగరావు, పెరుమాండ్ల రాకేష్, దుర్గయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్టి మాథ్యూస్ చర్చ్ ప్రారంభోత్సంలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ సంజయ్ గాంధీ నగర్ షాపూర్ నగర్ లో నూతనంగా నిర్మించిన ఎస్ టి మాథ్యూస్ చర్చ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కె అనీల్ కుమార్ (బుజ్జి), 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సల్మాన్ రాజ్, భాస్కర్ రెడ్డి, గొల్ల జాన్, రోషన్, నర్సింహా రెడ్డి, శ్యామ్, చారీ, పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

- వైద్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలి
- ఎమ్మెల్యే వివేకానంద్





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "గౌతమ్ న్యూరో సెంటర్" ను బిఆర్ఎస్ పార్టీ శాసనసభ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించుటకు కావలసిన ఆధునిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వైద్యం అనేది వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవలో పాలుపంచుకునే విధంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో ప్రమాదాలకు గురి అయినప్పుడు, నిరుపేదలు అనారోగ్యాల పాలై అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన సమయంలో ప్రైవేటు ఆసుపత్రులు ధనార్జనకే ప్రాముఖ్యత ఇవ్వకుండా రోగుల ప్రాణాలు కాపాడడానికి ప్రాధాన్యం ఇవ్వాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు బర్మా వెంకటేష్, నాయకులు భూ లక్ష్మణ్, శన్ను, జైపాల్ గౌడ్, డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ నిఖిల్ కుమార్, డాక్టర్ అక్షయ్ సింగ్, డాక్టర్ అల్లూరి నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ప్రభుత్వమైనా ప్రజా సంక్షేమం కోసమే కృషి చేయాలి





- ఎమెల్యే వివేకానంద

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** సుబ్బులాపూర్ నియోజకవర్గ జీడిమెట్ల 132 డివిజన్ జయరాం నగర్ లో 90 లక్షల వ్యయంతో పూర్తి చేసిన నూతన సీసీ రోడ్లను తెలంగాణ శాసనసభ టిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద స్థానిక డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ, ఏ ప్రభుత్వంమైనా ప్రజల అవసరాలను గుర్తించి బలమైన రహదారులను నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడమే లక్ష్యంగా నిరంతరం అభివృద్ధి పనులను చేపట్టాలని తెలిపారు. అనంతరం స్థానికులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కాలనీలో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి మన్నే హరినాథ్, ఉపాధ్యక్షులు లింగ బిక్షపతి, చైర్మన్ ఆర్ నరసింహ, కోశాధికారి ఎన్ చంద్రయ్య, సభ్యులు రాములు ఉపేందర్, నరేష్, అజయ్, కుమార్, యాది, రమేష్, ఈశ్వర్, సత్యనారాయణ, మల్లేష్, సత్తిబాబు, మహేష్, క్రాంతి, మరియు స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, పోలే శ్రీకాంత్, విజయ హరీష్, రాములు యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పిల్లలకు విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించాలి

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** పిల్లలకు విద్యతో ఆటపాటలు నేర్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కార్పొరేటర్ శాంత శ్రీనివాస్ రెడ్డి అన్నారు,అల్వాల్ డివిజన్ ఓల్డ్ ఆల్వాల్ సాయిబాబా టెంపుల్ వెనుక భాగంలో జీనియస్ టాట్స్ స్కూల్ ను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి , రైతు సహకార సంఘ మాజీ చైర్మన్ తోట దశమంత రెడ్డి ప్రారంభించారు, పాఠశాలలో. పిల్లలకు అన్ని రకాల గేమ్స్ యోగ మ్యూజికల్ క్రాఫ్ట్ అండ్ పెయింటింగ్ క్లాసెస్ కూడా ఉంటాయని నిర్వాహకులు డైరెక్టర్ బిందు ప్రియా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహిత్ రెడ్డి, అనురాధ రెడ్డి ,స్వాతి రెడ్డి, దివ్య రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు అరుణ్ ,సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ మార్గం నేటి సమాజానికి ఆదర్శనీయం

- డిసిసిబి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, ఫిబ్రవరి16( నినాదం న్యూస్):** సేవాలాల్ మహారాజ్ మార్గం నేటి సమాజానికి ఆదర్శంగా ఉండాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో లంబాడా హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు నాయక్,యువజన నాయకుడు బాదవత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసిఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ లంబాడగిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జీవితం నేటి సమాజానికి ఆదర్శమని, ఆయన అనుసరించిన విధానాలు మానవ జీవితానికి ఆరోగ్యానికి ఎంతో ప్రధానమని, మూఢ విశ్వాసాలను నమ్మకూడదని, అహింసే పరమధర్మమని, తన ధర్మం ద్వారా, తన నిష్ఠతో భక్తితో, దేవతను మెప్పించగలిగాడని, అలాంటి మహా వ్యక్తి యొక్క జీవితం మనందరికీ గొప్ప ఆదర్శమని పేర్కొన్నారు. ముఖ్యంగా బంజారాలకు చేసినటువంటి ఎన్నో కార్యక్రమాలు వారు చూపించినటువంటి ధర్మ మార్గం బంజారా ప్రజలు సేవలాల్ మహారాజ్ అనుసరించినటువంటి నీతి నియమాలు కట్టుబడి ఉండేవారని చెప్పడం జరిగింది బంజారా ప్రజలు పాటించవలసినటువంటి ఆహార నియమ నిబంధనలు మద్యం మాంసం కు దూరంగా ఉండాలని చెప్పడం జరిగింది గోర్ బంజారా జాతి ఏక్ వాత్ ఏక్ జాత్ అనే మాటను వజ్రాయుధంగా భావించి గోర్ బంజారా ప్రజలందరూ పాటించాలని సేవాలాల్ మహారాజ్ ఎల్లప్పుడూ తాపత్రయపడేవారు పండ్లను పాలను ఆహారంగా భుజించేటటువంటి సేవాలాల్ మహారాజ్ ప్రజలకు తాను మార్గదర్శిగా ఉన్న ఎన్నో సంఘటనలను మేకల మల్లిబాబు యాదవ్ చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బానోత్ నరసింహనాయక్ తండా నాయకులు ధరావత్ లాకు, బానోతు బాసు భీముడు నాయక్ బాదవత్ హాట్య నాయక్ గుగులోత్ రుబ్యా నాయక్ ఉపాధ్యాయులు బోడా నాగు ,ముత్తయ్య సీతారాములు శాంతి ఉపేందర్ జగపతిబాబు , గూగులోత్ భవసింగ్, బాణోత్ మున్న, శ్రీను,నాగరాజు, భూక్యా చాంప్ల, బానోత్ రామా లక్ష్మి భూక్యా వీరన్న, నందా, శివాజి, రాము రమేష్ రవి,సురేష్,రఘు ,అంజలి,విజయ,అరుణ, లక్ష్మి, నీల తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాధం



**ఖమ్మం, ఫిబ్రవరి16(నినాదం న్యూస్):** నూతన వధూవతరులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఆశీర్వదించారు. ఆదివారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండ పుటానితండా గ్రామంలో మూడ్ బాలాజీ నాయక్ కూతురి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ ధీప్లా నాయక్, రాముా నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆశ్రీప్,నాళం సతీష్,అల్లె సాయి కిరణ్,కొదుమూరి ఉమేష్,యలనాటి కోటేశ్వరరావు,కాటేపల్లి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అంకమ్మతల్లి పోతురాజుల విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** మండల పరిధిలోని నాచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అంకమ్మతల్లి పోతురాజుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ ఏలిన రాఘవరావు, యర్రగొర్ల రాధాకృష్ణ, నరుకుళ్ల శ్రీనాథ్, గూడపాటి వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా "శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

- ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 - సూరారం డివిజన్ వైష్ణవి నగర్ నందు నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ శాసనసభ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయంలో శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమములో భాగంగా నిర్వహించిన యాగంలో పాల్గొని స్వామి వారి అశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం చేపట్టే ప్రతి కార్యక్రమంలో విఘ్నాలను తొలగించి శుభాలను చేకూర్చేది లక్ష్మీ గణపతి స్వామివారన్నారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా అభివృద్ధి సాధించాలని అందుకు కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు వేమన్ రెడ్డి, యాదగిరి, అధ్యక్షులు వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఆలయ కమిటీ సభ్యులు రాము, శ్రీనాథ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దొర బాబు తదితరులు పాల్గొన్నారు.

## రెండురోజుల పాటు మంచినీటి సరఫరా బంద్



**అల్వాల్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** రెండు రోజులపాటు మంచినీటి సరఫరా జరగడం లేదని కార్పొరేటర్ శాంత శ్రీనివాసరెడ్డి అన్నారు. హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-1 లోని కొండపాక పంపింగ్ స్టేషన్ వద్దనున్న 3000 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్ కు. 900 ఎంఎం డయా వాల్వులు బీఎఫ్ అండ్ ఎన్ఆర్వీ అమర్చనున్నారు. ఈ పనులు తేది.17. సోమవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అనగా తేది.18, మంగళవారం ఉదయం 6 గంటల వరకు కొకొనసాగుతాయి కాబట్టి ఈ 24 గంటలు కింద పేర్కొన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. కార్పొరేటర్ తెలిపారు, అంతరాయం కలిగే ప్రాంతాలు: అల్వాల్, ఫాదర్ బాలయ్య నగర్, వెంకటాపురం, మచ్చబొల్లారం. డిఫెన్స్ కాలనీ, వాజ్ పేయ్ నగర్, యాప్రాల్, చాణిక్యపురి, గౌతమ్ నగర్, సాయినాథపురం. లో నీటి సరఫరా జరగడం లేదని తెలిపారు

## అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసిన గ్రామస్తులు



**దమ్మపేట, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** మండల పరిధిలోని గుర్వాయిగూడెం గ్రామ సమీపంలో ఉన్న పురాతన కాకతీయుల కాలం నాటి శ్రీ శంకరగిరి దుర్గేశ్వర స్వామి (దుర్గమ్మ గట్టు) ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని చిన్నగొల్లగూడెం గ్రామ పెద్దలు, యువకులు ఆదివారం ఆలయ ప్రాంగనాన్ని శుభ్రం చేశారు. ఆలయం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను చెట్లను తొలగించారు. అంతే కాకుండా భక్తులు ఆలయానికి వెళ్లే మార్గాన్ని శుభ్రం చేశారు. ప్రతి సంవత్సరం శివరాత్రి కి చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అందుకే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేయడం జరిగిందని ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత ఆంజనేయులును స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఆంజనేయులు ఐఏఎస్ గృహప్రవేశ వేడుకకు హాజరైన కవ్వంపల్లి..
- డీపీఎం ట్రస్టు లోగోను ఆవిష్కరించిన కవ్వంపల్లి, ప్రణవ్




జమ్మికుంట, ఫిబ్రవరి16 (నినాదం న్యూస్) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట 14 వ వార్డులో గల జార?ండ్ రాష్ట్రం డుమ్కా జిల్లా కలెక్టర్ దొడ్డె ఆంజనేయులు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు మనకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా ఇంట్లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి కన్న తల్లిదండ్రులకు ఉన్న ఊరికి మంచి పేరు తీసుకువచ్చే లా ఐఏఎస్ సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని వారు ప్రశంసించారు. ఆంజనేయులు ఉద్యోగరీత్యా ఝార?ండ్ రాష్ట్రంలో ఉన్నప్పటికీ సొంత ఊరి పై మమకారం తో ఆంజనేయులు చేస్తున్న సేవలు అభినందనీయమని వారు కొనియాడారు దొడ్డే పోచయ్య మెమోరియల్ ట్రస్ట్ లోగోను వారు ఆవిష్కరించారు. అనంతరం ఆంజనేయులు ఐఏఎస్ మాట్లాడుతూ, తన సొంత ఊరికి ఏదో చేయాలనే ఒక మంచి సంకల్పంతో దొడ్డే పోచయ్య మెమోరియల్ ట్రస్ట్ నువ్వు ప్రారంభిస్తున్నానని ఈ ట్రస్టు ద్వారా వివిధ రకాలుగా సేవలు అందించడానికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని ఆయన నాపై అభిమానంతో నన్ను అభిమానిస్తున్న మిత్రులకు వివిధ పార్టీల నాయకులకు గ్రామస్తులకు ఆత్మీయులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి మల్లయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ నియామకంపై
# ఎమ్మెల్యే కవ్వంపల్లి హర్షం



కరీంనగర్, ఫిబ్రవరి16 (నినాదం న్యూస్) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన ఇంచార్జీ గా మీనాక్షి నటరాజన్ నియామకంపై కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. మీనాక్షి నటరాజన్ నియామకంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆమె అనుభవం, నాయకత్వం ద్వారా రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందనే ఆశాభావాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులంతా పార్టీ కొత్త ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ కు పూర్తి సహకారం అందించడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## పాత్రికేయుడి కుటుంబాన్ని
# పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



జమ్మికుంట, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) : జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన నినాదం హుజరాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయితా రాధాకృష్ణ మాతృమూర్తి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన టిటిడి బోర్డు మాజీ డైరెక్టర్ దొంత రమేష్, ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి. ఆదివారం రాధాకృష్ణను వారి స్వగ్రామం విలాసాగర్ లో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ రాజలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ఆ భగవంతుడు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శ్రీకాంత్ రాజేష్ పాల్గొన్నారు.

## కరాటేతో విద్యార్థుల్లో
# ఆత్మస్థైర్యం పెరుగుతుంది

- గ్లోబల్ ఫోటో కరాటే జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్




జమ్మికుంట, ఫిబ్రవరి16 (నినాదం న్యూస్) : గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతూ ఆదివారం రాజన్న సిరిసిల్ల పట్టణంలోని కృష్ణ సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మార్షల్ రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్షిప్ కరాటే పోటీలలో గ్లోబల్ ఫొటో కరాటే ఇండియా విద్యార్థుల ప్రతిభ చాటారు. 12 సంవత్సరాల కేటగిరిలో శ్రీ వెన్నెల గోల్డ్ మెడల్, 8సంవత్సరాల విభాగంలో గౌసియా ఫాతిమా గోల్డ్ మెడల్,15 సంవత్సరాల విద్యార్థినీల విభాగంలో ఆరెంజ్ బెల్ట్ కేటగిరి లో కటాస్ లో జమ్మికుంట మారుతి నగర్ కు చెందిన జున్ను కావ్య గోల్డ్ మెడల్, 13సంవత్సరాల విభాగంలో కటాస్ లో పి అనుశ్రీ సిల్వర్ మెడల్,10 సంవత్సరాల విభాగంలో కేటగిరి, సహస్ర కటాస్ లో గోల్డ్ మెడల్, 13 సంవత్సరాల విద్యార్థుల విభాగంలో వైట్ బెల్ట్ కేటగిరీ రంగాపూర్ గ్రామానికి సి హెచ్ ఆదిత్య వర్ధన్ గోల్డ్ మెడల్,11సంవత్సరాలు ఎల్లో బెల్ట్ కేటగిరీలో సిహెచ్ సాయి చరణ్ కటాస్ లో గోల్డ్ మెడల్ సాధించి ఈ ప్రాంతానికి 7 గోల్డ్ మెడల్స్ ఒకటి సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రస్థాయి మార్షల్ కరాటే పోటీలలో పథకాలు సాధిం విద్యార్థినీ విద్యార్థులకు కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మకైర్యంతోపాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాదని అన్నారు.. విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నేస్తున్నటువంటి ఎస్కే జలీల్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఖాలిద్ హుస్సేన్, జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, యాదిగిరి నాయక్ ప్రముఖ వ్యాపారవేత్త మొహమ్మద్ సలీం, కాంగ్రెస్ పార్టీ పట్టణ. అధ్యక్షులు మేకల తిరుపతి, గోస్కుల మధు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మొహమ్మద్ తౌఫిక్ న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, డైరెక్టర్ గోపాల్, డైరెక్టర్ వెంగళరావు,గ్లోబల్ షో టో ఖాన్ కరీంనగర్ జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ తులసి లక్షణామూర్తి. తదితరులు అభినందించారు..

# జన జాతరను తలపించిన స్వదేశీ మేళా

- స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం ఆరు రోజులు కొనసాగిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్
- ముగింపు రోజున భారీ ఎత్తున ప్రజల రాకతో కిటకిటలాడిన స్వదేశీ మేళా స్టాళ్లు
- ఆకట్టుకున్న సెమినార్లు, సంగీత విభావరి, సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన



కరీంనగర్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) : స్వదేశీ సంస్థలు , వస్తు ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో గత ఆరు రోజులుగా నిర్వహించిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ నెల 11 వ తేదిన ఉద్యోగ మహోత్సవ్ జాబ్ మేళాతో , దాదాపు 210 స్వదేశీ వస్తు ప్రదర్శన స్టాల్స్ తో స్వదేశీ మేళా వైభవంగా ప్రారంభమైంది. ప్రతి రోజు ప్రముఖుల తో వివిధ అంశాలతో సెమినార్ ప్రోగ్రాం లు , సాయంత్రం వేళ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు అలరించి అందర్నీ అకట్టుకున్నాయి. ఆదివారం ముగింపు రోజున జరిగిన సెమినార్ ప్రోగ్రాం కు కాలమ్నిస్ట్, ప్రోమినెంట్ అథార్ భాస్కర్ యోగి , ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కసిరెడ్డి వేంకట్ రెడ్డి ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు..1991 లో నాగపూర్ కేంద్రంగా ప్రారంభమై స్వదేశీ జాగ రన్ మంచ్ దేశ సామాజిక , సాంస్కృతిక , ఆర్థిక రంగాల వికాసం కోసం స్వదేశీ పరిజ్ఞానంతో , స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్స హం కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ అని కొనియాడారు. స్వదేశీ బావజా లవ్యాప్తి కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా స్వదేశీ జగరన్ మంచ్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. మన సాంస్కృతిక, సామాజిక , ఆర్థిక రంగాల పునర్ వైభవం కోసం స్వదేశీ జాగరణ మంచ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు .

# అన్న చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం : ప్రణవ్

- నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పత్తి కృష్ణారెడ్డి
- సాముహిక వివాహ వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జ్
- ట్రస్ట్ ఆధ్వర్యంలో వైభవంగా వివాహ వేడుకలు
- నాన్న ఆశయాలతో భవిష్యత్‌లో మరిన్ని సేవలు రాబోయే రోజుల్లో ఉచిత అంబులెన్స్ సర్వీస్ : పత్తి కృష్ణారెడ్డి





జమ్మికుంట, ఫిబ్రవరి16 (నినాదం న్యూస్) : నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి వివాహ వేడుకలు జరపడం మంచి కార్యక్రమమని,ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్ని కలిగించిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం ఇళ్ళంతకుంట మండలంలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పదకొండు మంది జంటలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి-అనిత దంపతులు అన్నా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామూహిక వివాహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాన్న పేరు మీద అన్నా చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబ సభ్యులకు వివాహ వేడుకలు జరిపించడం గొప్ప విషయమని,ఈ ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరపాలని ట్రస్టు నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన కృష్ణారెడ్డి దంపతులను ప్రణవ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేద వాడికి కష్టం వస్తే అన్నా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు..
అన్నా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి..

పేదవాడికి కష్టం వస్తే అన్నా చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలు చేస్తామని పీసీసీ సభ్యులు కృష్ణారెడ్డి అన్నారు. సామూహిక వివాహాల అనంతరం ఆయన మాట్లాడుతూ సామూహిక వివాహాల్లో 11 మంది జంటలకు వివాహం జరిపించడం జరిగిందని సుమారు వెయ్యి మందికి భోజన సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు రాబోయే రోజుల్లో ఉచిత అంబులెన్స్ సౌకర్యంతో పాటు,వేసవి దృష్ట్యా పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో మంచినీటి సరఫరా చేస్తామని తెలిపారు. ట్రస్టు ఏర్పాటుకు కృషి చేసిన కుటుంబ సభ్యులకు,సహకరిస్తున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కు,ఇతర పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మండల అధ్యక్షుడు పరశురాములు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గూడెం సారంగపాణి హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో
# విజ్ఞాన్ విద్యార్థుల ప్రభంజనం

- బహుమతులు ప్రధానం చేసిన డీఎస్పీ ప్రశాంత్ రెడ్డి



జమ్మికుంట, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) : హుజురాబాద్ లోని స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ విద్యార్థులు ప్రతిష్టాత్మక ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ పరీక్షలలోలి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఏ. సిరి చందన, ఎస్. అక్షర రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడంతోపాటు గా అధిక సంఖ్యలో విజ్ఞాన్ విద్యార్థులు వివిధ తరగతుల వారిగా జిల్లాస్థాయి ప్రధమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించి హనుమకొండ పట్టణంలోని ప్రతిష్టాత్మక కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో అధ్యక్షులు తుమ్మ అమరేష్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల కార్యక్రమంలో పాల్గొని కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, రిజిస్టార్ ప్రొఫెసర్ రామచంద్రం మరియు డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ప్రశాంత్ రెడ్డి గార్ల చేతులమీదుగా అవార్డులు స్వీకరించడం జరిగిందని విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వర్ మాట్లాడు తూ విద్యార్థులలో దాగి ఉన్న విజ్ఞానశక్తి సామర్థ్యాలు, నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇటువంటి పోటీ పరీక్షలు దోహదపడతాయని అలాగే ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ముందు వరుసలో నిలుపుటకు మా విజ్ఞాన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇచ్చిన శిక్షణకు నిదర్శనంగా మా విద్యార్థులు సాధించిన ప్రస్తుత ఫలితాలు నిలుస్తాయని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులు అందరినీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ పాఠశాల కరెస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం తిరుపతి, మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న
# కరీంనగర్ పోలీసులు



కరీంనగర్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) : కరీంనగర్ ఒకటవ ఠాణా పరిధిలో మతిస్థిమితం లేక రోడ్డుపై తిరుగుతున్న ఓ వ్యక్తికి సపర్యలు చేసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు ఒకటవ పట్టణ పోలీసులు. ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో సిబ్బంది మతిస్థిమితం లేక తిరుగుతున్న వ్యక్తిని దగ్గరకు తీశారు. అతన్ని శుభ్రం చేసి, స్నానం చేయించి భోజన వసతిని సమకూర్చారు. నూతన దుస్తులు అందించారు. అతని పేరు శ్రీనివాస్ వయస్సు 42 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. అతని కుడి కాలుకు దెబ్బ తగిలి ఉండటంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. మానసిక స్థితి సరిగా లేకుండా రోడ్డుపై తిరుగుతున్న వ్యక్తినకి సపర్యలు చేసిన ఎస్ఐ రాజన్న, సిబ్బందిని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ అజీమ్, కానిస్టేబుళ్లు కుమార్, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## అత్యాధునిక సదుపాయాలతో సన్ రైజ్
# హాస్పిటల్‌ను ప్రారంభించడం సంతోషం

- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) : కరీంనగర్ జిల్లా కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో సన్ రైజ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో లేని విధంగా ఆధునిక పరికరాలతో చికిత్సనందించే ఏర్పాట్లు చేయడంతో అనేక మంది ప్రజలకు పునర్జీవనాన్ని ప్రసాదించే అవకాశముందన్నారు. నగరంలోని ఆదర్శనగర్ లో నూతన భవనంలో ఏర్పాటు చేసిన సన్ రైజ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రభుత్వ విప్ అడ్డూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి సంజయ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్లోని కార్పొరేట్ ఆస్పత్రిలో ఉండే వైద్య సదుపాయాలను కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు ఇక్కడే అందుబాబులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఏం ఎల్ ఏ మేడిపల్లి సత్యం, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్బాబు, ఆస్పత్రి వైద్యులు జె.సురేష్, ఎన్. ప్రవీణ్ సింగ్ , దామోదర్, కొండపాక కిరణ్, వెంకట్ రెడ్డి , క్రిష్ణ చైతన్య, వంశీధర్, రాము, శ్రావణ్, భువనే శ్వరావు, చీటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములకు అలవాటుపడితేనే
# ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు

- మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్

కరీంనగర్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మన్నంపల్లి గ్రామంలోని క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో పాల్గొన్న మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ , కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్ధార్ రవీందర్ సింగ్ గారు . ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... క్రీడలు ఆడడం వల్ల శారీరక, మానసిక ధృడత్వం కలుగుతుందన్నారు. అలాగే ఈ క్రీడలు ఆడటం వల్ల శారీరక ధృడత్వం పెరిగి క్రీడా నైపుణ్యం, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగవుతాయని సూ చించారు. ఆటల పోటీలు అంటేనే ఒకరు గెలుపు, ఒకరు ఓటమి అని, గెలుపు ఓటములు సహజమేనని అన్నారు .ఓటమి చెందిన వారు మళ్లీ నిర్వహించే ఆటలపోటీలలో ఎలా గెలవాలి అనే ప్రణాళిక మాత్రమే సిద్ధం చేసుకోవాలని సూచించారు. గెలుపు ఓటములు అన్నిరంగాల్లో ఉంటాయని, ఓటమికి కుంగిపోవద్దని, తిమ్మాపూర్ మండలం మన్నేంపల్లి గ్రామంలో పొన్నం చంద్రయ్య గౌడ్ స్మారకార్థం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తాజా మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ , కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్ధార్ రవీందర్ సింగ్ హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ, క్రికెట్ అంటే చాలా క్రేజీ ఉన్న ఆట అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా మన ఆలోచన విధానాన్ని మన శారీరక దృఢత్వాన్ని మెరుగు పరుచుకున్న క్రీడల ద్వారా మనం ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్ననూరు గోవిందరావు, గుంజపడుగు హరిప్రసాద్, భారత్ కుమార్ శర్మ,, నార్ల అశోక్, గుంటి కిష్టయ్య, బీనపల్లి శ్రీనివాస్,గుర్రం జగదీష్, కొలిపాక కిరణ్, గుంటి వెంకటేష్, కామెర సంపత్, సూదగోని శ్రావణ్, పార్మంది సంపత్, సుదగొని సదయ్య, దరిపల్లి వేణుకుమార్, ఆర్గనైజర్లు పైడిపాల సంజయ్, గుంటీ రాజు, బోయినీ శ్రీకాంత్, ఆశోద సాగర్, కొలిపాక చింటు, బీనపల్లి అజయ్, అక్కపల్లి అనీల్,శ్యామ్ సుందర్, ఆంజనేయులు, పాల్గొన్నారు.




# మల్క కొమురయ్యను దీవించండి

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి
- కార్యకర్తలు ఆ దిశగా కృషి చేయాలి : బీజేపీ ఎంపీ లక్ష్మణ్





కరీంనగర్, ఫిబ్రవరి16 (నినాదం న్యూస్) : రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని.. కార్యకర్తలు ఆ దిశగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్? సూచించారు. ఆదివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్లు, పట్టభద్రుల ఓటర్ల సమావేశానికి నిజామాబాద్, ఆదిలాబాద్ ఎంపీలు ధర్మపురి అర్వింద్, గోడం నగేష్?, ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాతో కలిసి లక్ష్మణ్? చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్? మాట్లాడుతూ.. బీజేపీకి ఉత్తర తెలంగాణ కంచుకోటగా మారిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు పట్టం కడితే తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారుతుందన్నారు. నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ నిండా ముంచిందన్నారు. టీచర్లను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని లక్ష్మణ్ మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి రేవంత్ రెడ్డి మెడలు వంచాలని నిరుద్యోగులు, ఉపాధ్యాయులను ఆయన కోరారు. గతంలో గెలిచిన టీచర్ ఎమ్మెల్సీలుగా గెలిచిన వారు రాజకీయ పబ్బం గడుపుకున్నారే తప్ప ఉపాధ్యాయుల,సమస్యలపై పోరాడింది లేదని లక్ష్మణ్ విమర్శించారు. టీచర్లు అందరూ ఈసారి ఆలోచించి బీజేపీకి అవకాశం ఇవ్వాలన్నారు. 317 జీవో రద్దుపైనా బీజేపీ పోరాడిందని.. బండి సంజయ్ నాయకత్వంలో కొట్లాడిన విషయాన్ని టీచర్లు మరిచిపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారుపై రోజురోజుకి వ్యతిరేకత పెరుగుతోందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు కచ్చితంగా విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్- మెదక్-నిజామాబాద్ -ఆదిలాబాద్ బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య మాట్లాడుతూ.. టీచర్లకు చాలా సమస్యలు ఉన్నాయన్నారు. సంఘాలు పెరిగాయే తప్ప వారి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. టీచర్లు ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేశ్?, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.



# ఇవి తింటే లివర్లో చెత్తంతా పోయి..

మన దేశంలో చాలా మంది కూడా తమ లివర్ ఫెయిల్యూర్ అయి చనిపోతున్నారు. కేవలం శరీరానికే కాకుండా లివర్‌కు కూడా కొన్ని రకాల పోషకాలు అనేవి ఖచ్చితంగా చాలా అవసరం. మరి లివర్ ఆరోగ్యంగా ఉండి అది చక్కగా పనులను నిర్వర్తించాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. లివర్‌ని ఆరోగ్యంగా ఉంచడంలో బొప్పాయి పండు చాలా బాగా సహాయ పడుతుంది. ఎందుకంటే బొప్పాయి పండులో ఉండే విటమిన్లు, ఎంజైమ్‌లు.. లివర్‌పై పని భారాన్ని చాలా ఈజీగా తగ్గిస్తాయి. పైగా ఇవి లివర్ ఫ్యాట్‌ను కూడా దూరం చేస్తాయి. మన లివర్ ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తాయి.ఇంకా అదే విధంగా బ్లూ బెర్రీస్, సిట్రస్ పండ్లు ఇంకా కివీ కూడా లివర్ ఆరోగ్యాన్ని ఎంతగానో మెరుగుపరుస్తాయి.ఇంకా అలాగే బెర్రీస్‌లో కూడా చాలా రకాలు ఉన్నాయి. వీటిల్లో ఏది తిన్నా కూడా లివర్ ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు చాలా చక్కగా పని చేస్తుంది. ఎందుకంటే వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు అనేవి బాగా మెండుగా ఉంటాయి. అందుకే ఇది లివర్‌పై ఒత్తిడి పడకుండా చేస్తుంది.ఇంకా అలాగే ఆవకాడోలో చాలా రకాల ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అందుకే వీటిని తినడం వల్ల ఎన్నో సమస్యలను ఈజీగా తగ్గించుకోవచ్చు. ఆవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు.. లివర్‌కి మంచి రక్షణ కవచంలా ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే చెడు కొవ్వులను బయటకు పంపుతుంది. ఇంకా అలాగే ఆస్టియోపోరోసిస్ అనే ముప్పు నుంచి లివర్‌ని కాపాడుతుంది.ఇంకా అలాగే ప్రతి రోజూ కూడా ఓ యాపిల్ తింటే శరీరం చాలా ఆరోగ్యంగా ఉంటుందని, డాక్టర్‌తో ఏమాత్రం పని ఉండదని మన ఆరోగ్య నిపుణులు ఊరికే చెప్పలేదు. యాపిల్ ని ప్రతి రోజు తినడం వల్ల లివర్ ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది. అందుకే రోజుకొక యాపిల్ తింటే ఖచ్చితంగా లివర్‌కి సంబంధించిన సమస్యలన్నింటినీ చాలా దూరం చేసుకోవచ్చు. పైగా మనం యాపిల్ తినడం వల్ల లివర్ చాలా ఈజీగా డీటాక్స్ అవుతుంది. లివర్ చాలా చక్కగా పని చేస్తుంది. అలాగే లివర్ ఫ్యాట్‌ను కూడా తగ్గిస్తుంది.

# హిమోగ్లోబిన్ పెరగాలంటే..?

హిమోగ్లోబిన్ తక్కువగా ఉంది అనుకునే వారు ముందుగా ఆలోచించేది ఏంటి అంటే,డ్రై ఫ్రూట్స్,డ్రై ఫ్రూట్స్ జ్యూస్,డ్రై ఫ్రూడ్స్ లడ్డులు వీటిని ఎక్కువగా తీసుకోవాలి అని ఆలోచిస్తారు.కానీ రోజు మన తినే ఆకుకూరలలో ఒకటైనా గోంగూరని తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది అని మనలో ఎంత మందికి తెలుసు.ప్రత్యేకంగా గోంగూరని ఇష్టపడే వాళ్ళు చాలామంది ఉన్నారు.గోంగూర పప్పు, గోంగూర పచ్చడి,ఇలా చేసుకోవడం అలవాటు.కొంత మంది నాన్వెజ్ ని కూడా గోంగూర తో చేసుకుని ఆస్వాదిస్తూ ఉంటారు.మటన్ గోంగూట,బోటీ గోంగూర,చికెన్ గోంగూర ఇలా చేసుకొని తినే వాళ్ళు కూడా ఉంటారు.మరి గోంగూర తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది అని తెలిస్తే ఇక వదలకుండా తింటారు.అయితే ఎప్పుడు ఒకే స్టయిల్ లో కాకుండా కొంచం వెరైటీ గా ఇవాళ గోంగూర పులిహోరని ఎలా ప్రిపేర్ చేసుకోవాలో తెలుసుకుందాం. ముందుగా ఒక గ్లాస్ రైస్ ఉడికించుకొని పక్కన పెట్టుకోవాలి.తర్వాత ఒక గిన్నె తీసుకొని తగినంత ఆయిల్ వేసి అందులో టీ స్పూన్ పచ్చి సెనగ పప్పు,హాఫ్ టీ స్పూన్ పెసరపప్పు,హాఫ్ టీ స్పూన్ జీలకర్ర, హాఫ్ టీ స్పూన్ ఆవాలు వేసి,చిటపటలాడాక అందులోనే నాలుగు పచ్చిమిర్చి ముక్కలు,నాలుక ఎండుమిర్చి ముక్కలు,గుప్పెడు కరివేపాకు వేసి,హాఫ్ టీ స్పూన్ పసుపు,చిటికెడు ఇంగువ వేసి,అన్నిటిని బాగా ఫ్రై చేసుకోవాలి.ఇప్పుడు ఇందులోనే రెండు కట్టల ఎర్ర గోంగూరని శుభ్రంగా చేసుకొని వీలైనంత సన్నగా తురుముకొని వేసుకోవాలి.ఇప్పుడు ఇందులో కొన్ని వాటర్ పోసి రుచికి సరిపడా ఉప్పు వేసి మూత పెట్టుకోవాలి.గోంగూరని మెత్తగా ఉడికించుకోవాలి.ఇప్పుడు ముందుగా మనం ఉడికించి పక్కన పెట్టుకున్న రైస్ ని ఇందులో వేసి గడ్డలు లేకుండా బాగా కలుపుకోవాలి.ఫైనల్ గా కొన్ని వేరుశెనగ గుళ్ళు వేపుకొని ఇందులో కలిపుకోవాలి.అంతే ఎంతో రుచిగా ఉండే గోంగూర పులిహోర రెడీ.ఐరన్ ఫుల్ గా ఉండే ఈ గోంగూర తో పిల్లలకి తరచూ ఇలా చేసి పెట్టడం వల్ల చాలా మంచిది,మనకు ఎల్లపుడు మార్కెట్ లో మనకి అందుబాటులో ఉండే ఈ గోంగూరతో నిముషాలలో ఈ పులిహోర చేసుకోవచ్చు.రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం, మీరు ట్రై చేయండి.





# అంజీర్ ఆకులతో ఆరోగ్య ప్రయోజనాలు?

అంజీర్ ఆకులు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటివల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.గుండె జబ్బులతో బాధపడే వారికి కూడా అంజీర్ ఆకులను తీసుకోవడం మేలు చేస్తుంది. అంజీర్ ఆకులలో ఒమేగా 3, ఒమేగా 6 ఉన్నాయి, ఇవి గుండెను బలోపేతం చేస్తాయి. కాబట్టి గుండెను దృఢంగా చేసేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా శరీరంలో కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా నియంత్రణలో ఉంటాయి .ఆ ఆకులలో మంచి మొత్తంలో పొటాషియం, కాల్షియం ఉంటాయి. ఇవి ఎముకల ఎముకల సాంద్రతను బలపరుస్తాయి. దీన్ని తీసుకోవడం వల్ల ఎముకల్లో నొప్పి సమస్య నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. అంతే కాదు, అంజీర్ ఆకులలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరం నుండి అదనపు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది.ఎముకలు బలహీనంగా ఉంటే అంజీర్ ఆకులను తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. ఈ ఆకులతో తయారు చేసిన పొడిని తీసుకోవడం వల్ల శరీరానికి పొటాషియం, కాల్షియం లభించి చాలా ఎముకలు దృఢంగా మారుతాయి. ఇందుకోసం అంజీర్ ఆకుల పొడిని ఉపయోగించాలి.అంజీర్ ఆకులను ఎండబెట్టి పొడి చేసుకోవచ్చు. అర చెంచా పొడిని ఒక కప్పు నీళ్లలో కలిపి టీ లాగా తాగాలి. రెండు విధానాలు అపారమైన ప్రయోజనాలను కలిగి ఉన్నాయి.5 అంజూర ఆకులను నీటిలో వేసి 10 నిమిషాలు మరిగించాలి. ఆ తర్వాత ఆ నీటిని టీగా తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది.ఈ ఆకులతో అద్భుతమైన యాంటీ డయాబెటిక్ లక్షణాలు లభిస్తాయి. అంజీర్ ఆకులను తాజాగా లేదా ఎండబెట్టి తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్నో యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి.కాబట్టి ఖచ్చితంగా ఈ ఆకులని ఉపయోగించుకోండి. ఖచ్చితంగా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలని సులభంగా పొందుతారు. నిత్యం ఎంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి ఖచ్చితంగా ఈ ఆకులని ఉపయోగించుకోండి.

# అవని

## రోగనిరోధక శక్తి పెరగాలంటే?

లెమన్ గ్రాస్ టీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది మన రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే గుండె జబ్బులు రాకుండా కూడా నిరోధిస్తుంది. నిమ్మగడ్డితో చేసిన టీ తాగితే శరీరంలో కొవ్వు ఖచ్చితంగా కరిగి బరువు ఈజీగా తగ్గుతారు.ఇది రక్తంలో చక్కెర స్థాయులను ఈజీగా నియంత్రణలో ఉంచుతుంది. అలాగే లెమన్ గ్రాస్ టీ క్యాన్సర్ కారకాలను నిర్మూలిస్తుంది. జీర్ణ సమస్యలు ఇంకా నిద్రలేమి సమస్యలకు కూడా చెక్ పెడుతుంది. అలాగే కిడ్నీ, ఒత్తి, తలనొప్పి సమస్యలకు నిమ్మగడ్డితో చేసిన టీ చక్కగా పనిచేస్తుంది. లెమన్ గ్రాస్ టీ తాగితే దగ్గు, జలుబు, అలర్జీ ఇంకా గొంతు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో పేరుకుపోయే టాక్సిన్స్ కూడా ఈజీగా బయటకు పోతాయి.లెమన్ గ్రాస్ టీలో చాలా పోషకాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉన్న ఫ్రీ రాడికల్స్ ను ఈజీగా స్వీకరిస్తాయి.అలాగే దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇంకా అలాగే గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటాయి. లెమన్ గ్రాస్‌లో సిట్రల్ ఇంకా జేరేనియల్ అనే రెండు ప్రధాన పదార్థాలు ఉంటాయి. ఇవి గుండెకు ఎంతో రక్షణ కల్పిస్తాయి.ఇంకా అలాగే లెమన్ గ్రాస్ టీ ని ప్రతిరోజు తాగడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశం చాలా వరకు ఈజీగా తగ్గుతుంది. అలాగే లెమన్ గ్రాస్ ఉన్న సిట్రల్ శరీరంలో క్యాన్సర్ పెరగకుండా కూడా ఈజీగా అడ్డుకుంటుంది. ఎందుకంటే ఇది ప్రభావవంతమైన యాంటీ క్యాన్సర్ సామర్థ్యాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ తో పోరాడటానికి కూడా చాలా బాగా సాయం చేస్తుంది.ఇంకా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరానికి క్యాన్సర్ కణాలతో పోరాడే శక్తిని కూడా అందిస్తుంది. ఇంకా అలాగే క్యాన్సర్ బారినపడి కీమోథెరపీ, రేడియేషన్ తీసుకుంటున్న వారు కూడా లెమన్ గ్రాస్ టీని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది.ఈ లెమన్ గ్రాస్ టీ తాగడం వల్ల అది రక్తపోటు కూడా ఈజీగా అదుపులో ఉంటుంది. ఈ లెమన్ గ్రాస్ సిస్టోలిక్ రక్తపోటులో కాస్త తగ్గుదలను ఇంకా డయాస్టోలిక్ రక్తపోటులో స్వల్ప పెరుగుదలను తీసుకురావడంలో చాలా ప్రభావంతంగా పనిచేస్తుంది. దీనివల్ల రక్తపోటు ఈజీగా నియంత్రణలో ఉంటుంది. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు కూడా తగ్గుతుంది. మూత్ర ఉత్పత్తిని కూడా పెంచుతుంది.



# మార్కెట్

## నకిలీ లోన్ యాప్లతో మోసాలు

# ఈ చిట్కాలతో చెక్..!

పెరిగిన టెక్నాలజీతో ప్రతి పనీ సులభంగా, వేగంగా జరుగుతోంది. ముఖ్యంగా బ్యాంకింగ్ కార్యకలాపాలు శరవేగంగా చేసుకోగలుగుతున్నాం. డిజిటల్ విప్లపంలో భాగంగా డిజిటల్ లెండింగ్ ప్లాట్ ఫాంల ఆవిర్భావం గణనీయంగా పెరిగింది. వీటిని ఉపయోగించి వ్యక్తిగత రుణాలను మొబైల్ ద్వారా కొన్ని నిమిషాల్లో పొందే అవకాశం కలిగింది. అలాగే బ్యాంకులు, నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్బీఎఫ్సీ) వివిధ రకాల రుణాలను అందజేస్తున్నాయి.

భారీగా పెరిగిన ఇన్ స్టంట్ లోన్ యాప్‌లలో ఏది నిజమో, ఏది అబద్ధమో తెలుసుకోవడం కష్టంగా మారింది. అయితే కొన్ని అంశాలను జాగ్రత్తగా గమనిస్తే ఫేక్ యాప్ లకు దూరంగా ఉండవచ్చు. సైబర్ నేరగాళ్లు అనేక నకిలీ యాప్ ల ద్వారా రుణాల పేరుతో ఆకర్షిస్తున్నారు. నకిలీ వెబ్సైట్లు, సోషల్ మీడియా ప్రకటనలు, ఫోన్ కాల్స్ ద్వారా సంప్రదింపులు జరుపుతున్నారు త్వరిత ఆమోదం, తక్కువ వడ్డీ రేట్ల పేరుతో వల వేస్తున్నారు. రుణం ఆమోదం కోసం ముందుగా కొంత చెల్లించాలని చెప్పి, డబ్బులు దోచుకుంటున్నారు. లేకపోతే వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తున్నారు. నకిలీ రుణాల పేరుతో వల వేస్తున్న సైబర్ నేరగాళ్ల నుంచి రక్షణ కోసం కొన్ని విషయాలను గమనించాలి. తద్వారా అప్రమత్తంగా ఉండటానికి అవకాశం కలుగుతుంది.


### ఈ చిట్కాలతో మోసాలు దూరం

- రుణాన్ని ఆమోదించడానికి ముందస్తుగా కొంత సొమ్ము కట్టాలని అడిగితే నమ్మకండి. వారు నకిలీ రుణదాతలు కావచ్చు. నిజమైన లెండర్లు రుణ ఆమోదం తర్వాత ఆ మొత్తం నుంచి రుసుమును మినహాయించుకుంటారు.
- నిజమైన రుణదాతలు తమ భౌతిక కార్యాలయం, స్పష్టమైన సంప్రదింపు వివరాలను కలిగి ఉంటారు. రుణదాత వెబ్‌సైట్‌లో ఈ సమాచారం లేకపోతే జాగ్రత్తగా ఉండండి.
- అతి తక్కువ వడ్డీరేటు, అత్యంత వేగంగా రుణాన్ని ఆమోదిస్తామని చెబితే ఒక్కసారి ఆలోచించండి. బ్యాంకులు, మిగిలిన ఆర్థిక సంస్థల వడ్డీరేట్లను సరిపోల్చుకోండి.
- రుణ నిబంధనలను జాగ్రత్తగా చదవండి. ఏదైనా అస్పష్టంగా ఉంటే అది మోసానికి సంకేతంగా భావించొచ్చు.
- 'https://'తో ప్రారంభమయ్యే వెబ్‌సైట్ సురక్షితమని తెలుసుకోండి. అసురక్షిత వెబ్‌సైట్లు మీ డేటాను ప్రమాదంలో పడేస్తాయి.
- ఎటువంటి క్రెడిట్ మూల్యాంకనం లేకుండా రుణాన్ని అందిస్తామంటే నమ్మవద్దు.
- తరచూ సిబిల్,సీఆర్ఐఎఫ్ హైమార్క్, ఎక్స్పీరియన్, ఈక్విఫాక్స్ తదితర వాటిలో క్రెడిట్ స్కోర్ నివేదికను తనిఖీ చేసుకోండి. వాటిలో ఏవైనా రుణాలు లేదా క్రెడిట్ ఖాతాలను మీ పేరు ఉంటే గమనించండి.
- మీ బ్యాంక్ స్టేట్‌మెంట్లను తరచూ పర్యవేక్షించాలి.
- మీ పేరు మీద మోసపూరితంగా రుణం తీసుకున్నట్లు గుర్తిస్తే, మీ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయండి.



# పీఎఫ్ డిపాజిట్లపై వడ్డీ పెరుగుతుందా..?

ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించే రిటైర్మెంట్ పథకాలలో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) ముందు వరుసలో ఉంటుంది. దేశ వ్యాప్తంగా అనేక మంది దీనిలో చందాదారులుగా ఉన్నారు. ప్రతి నెలా వారి జీతం నుంచి కొంత మొత్తం దీనిలో జమ అవుతుంది. ఆ ఉద్యోగులు పనిచేసే సంస్థ యజమాని కూడా తన వంతుగా అంతే మొత్తాన్ని అందిస్తాడు. దీంతో రిటైర్మెంట్ తర్వాత ఉద్యోగికి పెద్ద మొత్తంలో సొమ్ము అందుతుంది. ఈ పథకాన్ని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ వో) పర్యవేక్షిస్తుంది. అయితే ఈపీఎఫ్ డిపాజిట్లపై వడ్డీరేటు 8 నుంచి 8.25 శాతానికి సవరించే అవకాశం ఉందని సమాచారం. సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) సమావేశం ఫిబ్రవరి 28న జరగనుంది. దీనిలో ఈపీఎఫ్ డిపాజిట్లపై వడ్డీని 8 నుంచి 8.25 శాతానికి సవరించే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా.. ఈ వడ్డీరేటును మొదటి ఈపీఎఫ్ వో సూచిస్తుంది. దానికి సీబీటీ ఆమోద ముద్ర వేస్తుంది. అనంతరం ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుమతి పొందిన తర్వాత చందాదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈపీఎఫ్ వో కు దేశ వ్యాప్తంగా దాదాపు 65 మిలియన్ల మంది చందాదారులు ఉన్నారు. వీరి జీతం నుంచి ప్రతి నెలా చందా కట్ అవుతుంది. అయితే చాలామందికి తమ ఖాతాలో సొమ్ము ఎంత ఉందో తెలియదు. అయితే ప్రస్తుతం చాలా సులభంగా ఆ మొత్తాన్ని తెలుసుకోవచ్చు. ప్రతి ఉద్యోగికీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ (యూఏఎన్) అనే 12 అంకెల ప్రత్యేక సంఖ్య కేటాయిస్తారు. దాని ద్వారా చాలా సులభంగా పీఎఫ్ బ్యాలెన్స్ ను తెలుసుకోవచ్చు. దాని కోసం ఈ కింద తెలిపిన పద్ధతులు పాటించాలి.




### ఉమాంగ్ యాప్

ఉద్యోగులు తమ స్మార్ట్ ఫోన్ లోని ఉమాంగ్ యాప్ ను ఉపయోగించి పీఎఫ్ బ్యాలెన్స్ ను తనిఖీ చేసుకోవచ్చు. పౌరులందరూ వివిధ ప్రభుత్వం సేవలను ఒకేచోట పొందేందుకు వీలుగా ప్రభుత్వం ఈ యాప్ ను విడుదల చేసింది. దీని కోసం మీ ఫోన్ నంబర్ ను నమోదు చేసి, వన్ టైమ్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి.

### ఈపీఎఫ్ వో పోర్టల్

ఈపీఎఫ్ వో వెబ్ సైట్ లోని ఉద్యోగుల విభాగానికి వెళ్లి, సభ్యుల పాస్ బుక్ అనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి. యూఏఎన్, పాస్ వర్డ్ నమోదు చేసి పీఎఫ్ బుక్ ను పరిశీలించవచ్చు. ప్రారంభ, ముగింపు బ్యాలెన్స్ తో పాటు ఉద్యోగి, యజమాని షేర్ ను చూపిస్తుంది.

### మిస్ట్ కాల్

యూఏఎన్ నంబర్ ఉన్న చందాదారులు మిస్ట్ కాల్ ను ఉపయోగించి పీఎఫ్ బ్యాలెన్స్ తెలుసుకోవచ్చు. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి 011 22901406కు మిస్ట్ కాల్ ఇవ్వండి. వెంటనే పీఎఫ్ బ్యాలెన్స్ వివరాలతో మీకు ఫోన్ కు మెసేజ్ వస్తుంది.

### ఎస్ఎంఎస్

ఎస్ఎంఎస్ పంపడం ద్వారా కూడా పీఎఫ్ బ్యాలెన్స్ ను పరిశీలించుకోవచ్చు. యూఏఎన్ లో రిజిస్టర్ అయిన చందాదారులు 77382 99899కు ఎస్ఎంఎస్ పంపాలి. ఇంగ్లిషులో సమాచారం కోసం EPFOHO UAN ENG అని టైప్ చేసి పైన తెలిపిన నంబర్ కు ఎస్ఎమ్ఎస్ పంపాలి.

# రూ.10 లక్షల పెట్టుబడి.. రూ.3 కోట్ల రాబడి..

పదవీ విరమణ నిధిని నిర్మించడానికి పెట్టుబడులు అవసరం. సాధారణంగా ఇటువంటి పెట్టుబడులను FIPల వలె పెద్దమొత్తంలో లేదా దశలవారీగా చేయవచ్చు. మీరు ఈ పథకంలో పెట్టుబడి పెట్టినప్పుడు మెచ్యూరిటీ సమయంలో మీరు మంచి ఫండ్స్‌ను నిర్మించుకోవచ్చు. మీ ఆర్థిక వృద్ధి ఎక్కువగా ఉండాలంటే మీరు.. ప్రతి వ్యక్తి తమ భవిష్యత్తు ఆర్థిక ప్రణాళికపై దృష్టి పెడతాడు. వారు ముఖ్యంగా పదవీ విరమణకు అవసరమైన ప్రాథమిక నిధులను ఆదా చేయడానికి చూస్తున్నారు. ఇది వారు పదవీ విరమణ సమయంలో స్వావలంబన, స్వావలంబన పొందేందుకు వీలు కల్పిస్తుంది. దీనికోసం చిన్న తరహా పొదుపులు ప్రారంభం నుండే అవసరం. ఈ పదవీ విరమణ నిధిని నిర్మించడానికి మీకు ఎన్ని సంవత్సరాలు పడుతుందో తెలుసా? ఈ పరిస్థితిలో పది లక్షల రూపాయల ఒకేసారి పెట్టుబడితో మూడు కోట్ల రూపాయల పెన్షన్ నిధిని ఎలా సృష్టించాలో చూద్దాం.

### పదవీ విరమణ పెట్టుబడి ఎందుకు అవసరం?

పదవీ విరమణ నిధిని నిర్మించడానికి పెట్టుబడులు అవసరం. సాధారణంగా ఇటువంటి పెట్టుబడులను FIPల వలె పెద్దమొత్తంలో లేదా దశలవారీగా చేయవచ్చు. మీరు ఈ పథకంలో పెట్టుబడి పెట్టినప్పుడు మెచ్యూరిటీ సమయంలో మీరు మంచి ఫండ్స్‌ను నిర్మించుకోవచ్చు. మీ ఆర్థిక వృద్ధి ఎక్కువగా ఉండాలంటే మీరు మీ పెట్టుబడులను విశ్లేషించుకోవాలి. ఈ పెట్టుబడి విషయానికి వస్తే, ఆలస్యంగా ప్రారంభించే వారి కంటే ముందుగానే పెట్టుబడి పెట్టడంపై దృష్టి పెట్టే వ్యక్తులకు ఎక్కువ వడ్డీ రేట్లు లభిస్తాయి. అందుకే మీరు మీ ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో ఆలస్యం చేయకూడదు. మీరు మీ పెట్టుబడిని చాలా డబ్బుతో ప్రారంభించాలని కాదు. తక్కువ పెట్టుబడితో కూడా మీరు మీ ఆర్థిక లక్ష్యాలను సాధించవచ్చు.

ఒక ప్రాజెక్ట్ వార్షికంగా 12 శాతం రాబడిని ఇస్తుందనుకుందాం. ఆ విధంగా మీరు ప్రతి నెలా రూ.5,500 చొప్పున 39 సంవత్సరాలు పెట్టుబడి పెడితే మీకు రూ.5 కోట్ల 79 లక్షల 35 వేల 824 ఆదాయం వస్తుంది. అంటే మీ మొత్తం పెట్టుబడి రూ.25 లక్షల 74 వేలు అవుతుంది.



### రూ.10 లక్షల వన్-టైమ్ ఇన్వెస్ట్‌మెంట్

మీరు ఒకే సారి పెట్టుబడిగా రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే, అదే రాబడి ఉన్న ప్రాజెక్ట్‌లో 30 సంవత్సరాలలో మీకు రూ.2 కోట్ల 99 లక్షల 59 వేల 922 రాబడి లభిస్తుంది. అదే సమయంలో ఒకేసారి 10 లక్షల పెట్టుబడి పది సంవత్సరాలలో 31 లక్షల 5 వేల 848 రూపాయలకు పెరుగుతుంది. Disclaimer: మ్యూచువల్ ఫండ్ పథకాలు మార్కెట్ నష్టాలకు లోబడి ఉంటాయి. పెట్టుబడి పెట్టే ముందు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆమోదించిన పెట్టుబడి నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# క్రెడిట్ కార్డు నిబంధనల్లో భారీ మార్పులు..

నేడు క్రెడిట్ కార్డుల వినియోగం విపరీతంగా పెరిగింది. చేతిలో స్మార్ట్ ఫోన్, జేబులో క్రెడిట్ కార్డు ఉండడం తప్పనిసరిగా మారింది. ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా అన్ని బ్యాంకులు వివిధ రాయితీలు, ఆఫర్లతో క్రెడిట్ కార్డులను అందజేస్తున్నాయి. అయితే క్రెడిట్ కార్డు నిబంధనలు ఎల్లప్పుడూ ఒకేలా ఉండవు. కాలానుగుణంగా వాటిలో మార్పులు జరుగుతూ ఉంటాయి. క్రెడిట్ కార్డులను వినియోగిస్తున్నవారు ఆ మార్పులు, కొత్త చార్జీలను తెలుసుకుంటూ ఉండాలి. లేకపోతే అనవసర చార్జీలు, ఆర్థిక భారాలు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 2025లో ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ, యాక్సిస్, యస్ బ్యాంకుల క్రెడిట్ కార్డు నిబంధనలు మారాయి. వాటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**యాక్సిస్ బ్యాంకు**

ఈ బ్యాంకు క్రెడిట్ కార్డు ఎడ్జ్ రివార్డులపై కొత్త రిడెంప్షన్ ఫీజులు విధించింది. వడ్డీ రేట్లలో మార్పులు తెచ్చింది. ఇంధనం, అద్దె చెల్లింపులు, వాలెట్ లోడ్ పై కొత్త చార్జీలు విధిస్తోంది.

**యస్ బ్యాంకు**

విమాన టిక్కెట్లు, హోటల్ రిజర్వేషన్లపై రివార్డు పాయింట్లను యస్ బ్యాంకు తగ్గించింది. లాంజ్ బెనిఫిట్ల కోసం లిమిట్ ను పెంచింది.

**హెచ్ డీఎఫ్ సీ బ్యాంకు**

హెచ్ డీఎఫ్ సీ బ్యాంకు క్రెడిట్ కార్డును వినియోగించేవారు రూ.50 వేలు, ఆ పైన బిల్లులు చెల్లిస్తే ఒక శాతం ఫీజు కట్టాలి. అలాగే రూ.15 వేలకు పైన జరిపే ఫ్యూయల్ ట్రాన్సాక్షన్లపై కూడా ఒక శాతం ఫీజు చెల్లించాలి.

**ఎస్బీఐ కార్డు**

ఎస్బీఐ కూడా తన క్రెడిట్ కార్డులపై మార్పులు తీసుకువచ్చింది. ఎడ్యుకేషన్, ప్రభుత్వ బిల్లులు, అద్దె, బీబీపీఎస్ చెల్లింపులపై రివార్డు పాయింట్లను నిలిపివేసింది. అలాగే యుటిలిటీ బిల్లులను రూ.50 వేలకు పైన చెల్లిస్తే ఒక శాతం ఫీజు కట్టాలి.

# ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం

## -సీపీఐకి వందేళ్లు



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం సీపీఐ పార్టీ లక్ష్యం అని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ లోని నర్సయ్య భవన్ లో జోగుల మల్లయ్య అధ్యక్షత నిర్వహించిన మంచిర్యాల నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 లో కాన్పూర్ లో ఆవిర్భవించిందని పేర్కొన్నారు. సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్రానికై స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ పనిచేసిందని పేర్కొన్నారు. దున్నేవానికి భూమి ఉండాలని పేద ప్రజల అభ్యున్నతికై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిందని కార్మిక వర్గ ఉద్యమాలకు సీపీఐ కేంద్ర బిందువు అని తెలిపారు. ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన అనేక మంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేసి కామ్రేడ్ పి నర్సయ్య కార్మిక వర్గం కోసం ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలు ఊపిరిగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నమని పేర్కొన్నారు. అధికారం కోసం ఏనాడు వెంపర్లాడలేదని నిరంతరం ప్రజల అభ్యున్నతికి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షపాతిగా సిపిఐ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సీపీఐ నాయకులు రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, నగేష్, మిర్యాల రాజేశ్వర్ రావు, ముస్కే సమ్మయ్య, బాజీ సైదా తదితరులు పాల్గొన్నారు.

# మహా యాగం.. ఆధ్యాత్మిక వైభవం



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** నస్పూర్ లోని జిల్లా కలెక్టరేట్ సమీపంలో శ్రీ కృష్ణ కాలచక్రం అయుత చండీ అతిరుద్రం 86వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం ఆదివారం ఆధ్యాత్మిక వైభవం వెల్లి విరిసింది. శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించిగా పెద్ద మొత్తంలో భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం మార్చి 2 వరకు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యాగశాల వద్ద పారాయణములు, 100 హోమ గుండాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ యాగం, పూజ, హోమం, అభిషేక అర్చనలలో అందరూ ఉచితంగా పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. భక్తులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ రాత్రికి అల్పాహారం సౌకర్యం కలదని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా జరుగు ఈ కార్యక్రమాలకు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మహా యాగాన్ని దిగ్విజయం చేసి సంపూర్ణ ఫలితాన్ని పొందగలరని పేర్కొన్నారు.

# భాజపా ఎమ్మెల్సీల గెలుపుతోనే గ్రాడ్యుయేట్, టీచర్స్ సమస్యల పరిష్కారం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుతోనే గ్రాడ్యుయేట్, టీచర్స్ సమస్యలు పరిష్కారం అవుతాయని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొయ్యల ఏమాజీ అన్నారు. ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కాగజ్ నగర్ రూరల్ , కౌటల, చింతల మనేపల్లి మండలాల కార్యకర్తల సమావేశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య భాజపా అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని అన్నారు. శాసన మండలి లో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డినీ గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా సమస్యల్లో ఉన్నారని భాజపా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య ను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి భాజపా ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుల్ల అశోక్, కుంచాల విజయ్ కుమార్, దోకే రాము, జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎల్ములే మల్లయ్య, మాజీ ఎంపిపి తిరుపతి గౌడ్, కృష్ణ, నానాజీ, లచయ్య, మంచిర్యాల జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట, గుడుంబా స్థావరాలపై దాడి

## -పలువురుపై కేసు నమోదు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి16(నినాదం న్యూస్):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ డీఎస్పీ రామా నుజం ఆదేశాల మేరకు కౌటా ల సిఐ ముత్యం రమేష్ సూచ నల మేరకు చింతల మనేపల్లి ఎస్ఐ ఇస్లావత్ నరేష్ అధ్వ ర్యంలో ఆదివారం మండ లంలో పేకాట, స్థావరాలపై మెరుపు దాడులు నిర్వహించారు. మండలంలోనీ బాబాసాగర్ శివారులో రహస్యంగా పేకాట ఆడుతున్న 10 మందిని పట్టుకోని రూ.2360లు నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. డబ్బా గ్రామ శివారులో పేకాట స్థావరం పై దాడి చేసి 6గురు వ్యక్తులను పట్టుకొని రూ. 2140లు నగదు స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో గూడెం మీదుగా మహారాష్ట్ర కు అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న రెండు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకోని షేక్ నయుద్దిన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో కార్జవెల్లి నుండి గూడెం వైపు తీసుకు వెళ్ళదానికి సిద్ధంగా ఉన్న 55 లీటర్ల గుడంబ పట్టుకోని చౌదరి అంకులు మరియు చౌదరి మదున య్య లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం ఐదు కేసుల్లో 19మందిపై కేసు నమోదు చేసి రూ. 4500లు నగదు ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరచుకున్నట్లు చింతల మానేపల్లి ఎస్ఐ ఇస్లావత్ నరేష్ తెలిపారు.



# ప్రతి మహిళా అహల్యాబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

- **హిందూ ధర్మ విశిష్టతను భావితరాలకు అందించాలి**
- **స్వదేశీ జాగరణమంచ్ మహిళా ప్రముఖ్ డాక్టర్ స్వప్న**






**పెద్దపల్లి, ఫిబ్రవరి16(నినాదం న్యూస్):** ప్రతీ స్త్రీ అహల్యాబాయిని ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మ విశిష్టతను భావితరాలకు అందించాలని స్వదేశీ జాగరణమంచ్ మహిళా ప్రముఖ్ డాక్టర్ స్వప్న అన్నారు. రాణి అహల్యాబాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీసరస్వతి శిశుమందిరంలో ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని స్వప్న మాట్లాడుతూ, అహల్యాబాయి మరాఠాలు పరిపాలించిన మాల్వా సామ్రాజ్యపు హోల్కరు వంశపు రాణిగా 1767లో మాల్వారాయ్ సింహాసనాన్ని అధిష్టించారని తెలిపారు. థగ్గులనే ప్రఖ్యాత దోపిడీదారులు, ఇతర దుండగుల నుంచి రాజ్య ప్రజలను రక్షించే ప్రయత్నాలను చేశారని గుర్తు చేశారు. ఎన్నో యుద్ధాలలో స్వయంగా తానే సైన్యానికి నాయకత్వం వహించి ముందుకు నడిపారని, యుద్ధ విద్యలలో స్త్రీలను ప్రోత్సహించి మహిళాసేనను ఏర్పరిచారని వివరించారు. వితంతువులకు భర్త ఆస్తి సంక్రమించేలా, కాలువలు, చెరువులు త్రవ్వించి వ్యవసాయ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ, సేవకు దానధర్మాలకు మారుపేరుగా నిలిచారని స్వప్న కొనియాడారు. మధ్యభారత మాళ్వా ప్రాంతంలోనే కాక భారతదేశమంతటా శివాలయాలు నిర్మించి, మహమ్మదీయుల దాడులలో శిథిలమైన అనేక ఆలయాలను పునర్నిర్మించారని తెలిపారు. కాశీ, ద్వారక, మథుర, ఉజ్జయిని, సోమనాథ్, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్, ఘృష్ణేశ్వర్ అనేక పుణ్యక్షేత్రాలలోని అలయాలను పునరుద్ధరించి, హిందూధర్మ పునరుత్తేజానికి కృషి అహల్యాబాయి కృషి చేసినట్లు పేర్కొన్నారు. దేశ సంస్కృతి పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం స్త్రీశక్తి పురస్కారాన్ని నెలకొల్పారని తెలిపారు. ఇండోర్లోని విమానాశ్రయానికి దేవి అహల్యాబాయి హోల్కర్ విమానాశ్రయంగా నామకరణం చేశారన్నారు. ప్రతీ స్త్రీ అహల్యాబాయిని ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మ విశిష్టతను భావితరాలకు అందించేలా పని చేయాలని స్వప్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణమంచ్ నాయకురాల్లు బల్ల స్వప్న, రాష్ట్ర సేవిక సమితి సహ కార్యవాహిక కామారపు మంజుల, పాక సంధ్య, జిల్లా సంయోజిక శ్రీదేవి, రజనీ, ఉపాధ్యాయురాళ్ళు, గృహిణులు, వివిధ రంగాలలో స్థిరపడిన మహిళలు పాల్గొన్నారు.

# స్టేట్ కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన గాయత్రి విద్యార్థులు





- **ఆత్మ రక్షణ కోసం కరాటే అవసరం**
- **గాయత్రి విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్**

**పెద్దపల్లి, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంత గానో దోహద పడుతుందని గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన దుద్దిళ్ళ శ్రీపాద రావు మెమోరియల్ 4 వ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ లో గాయత్రి విద్యానికేతన్, పెద్దపల్లి కి చెందిన పి. సహస్ర, గోల్డ్ మెడల్, సాన్వి జశ్వి సిల్వర్ మెడల్ మరియు సాధ్వి, వశిష్ఠ లు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ మల్యాల రామస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులకు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ఇండియా చీఫ్ రవీందర్ కుమార్, టోర్నమెంట్ కమిటీ చైర్మన్ వెంకటేష్, వరల్డ్ కరాటే ఫెడరేషన్ రిఫరీ విజయ్ కుమార్, సీనియర్ మాస్టర్ మొండయ్య, సంపత్ కుమార్ గారి చేతుల మీదుగా పతకాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, నేర ప్రవృత్తి పెరిగి పోతున్న నేటి సమాజంలో అందరికీ, ముఖ్యంగా మహిళలకి ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాల్సిన అవశ్యకతను వివరించారు. మహిళలు భయం లేకుండా ఆత్మ విశ్వాసం తో దృఢంగా నిలబడేలా ఈ ఆత్మ రక్షణ విద్య సహాయపడుతుందని అన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను, ఇంత పెద్ద టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించిన చీఫ్ ఆర్గనైజర్ మల్యాల రామస్వామి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, స్రవంతి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

- **పదవీ కాలాన్ని పొడిగించడం పట్ల సీఎం, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు**
- **మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** మంథని సహకార సంఘం సభ్యులు, పాలకవర్గం, సిబ్బంది సహకారంతో సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు పాలకవర్గం గడువు మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా మంథని స్థానిక సంఘ కార్యాలయంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా లాంటి కష్టకాలంలో కూడా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని సంఘ వ్యాపారాన్ని ద్విగ్విజయంగా సాగిస్తూ సభ్యులు, రైతుల అవసరాలను తీర్చడం జరిగిందన్నారు. తమకు ఇచ్చిన ఐదేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ప్రజా ప్రభుత్వం మరో ఆరు నెలల పదవీ కాలాన్ని పెంచి మాపై ఎంతో బాధ్యతను పెట్టిందని, సహకార సంఘం ద్వారా మరిన్ని సేవలను విస్తరించి సంఘ సేవలను రైతులకు చేరువ చేస్తామని తెలిపారు. మేము 15 ఫిబ్రవరి 2020లో అధికారంలోకి వచ్చే నాటికి సంఘం లో 2984మంది సభ్యులు రూ.8054658 వాటాధనం ఉండగా, ప్రస్తుతం సంఖ్య 3540మందికి చేరిందని, సభ్యుల వాటాధనం రూ.1,27,67,902 ఉందనీ తెలిపారు. ఫిక్స్ డ్ డిపాజిట్లు రూ.1,72,72,653 ఉండగా, ప్రస్తుతం 3,64,47,394కు చేరుకుందని తెలిపారు. కేవలం 16వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రమే నిర్వహిస్తుండగా, గ్రామ గ్రామానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే సంఖ్య 37 కేంద్రాలకు పెంచామని అన్నారు. రబీ-2020 సీజన్ లో 31 కేంద్రాలు నిర్వహించి 1722 మంది రైతుల నుంచి 357007.20 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని చెప్పారు. అలాగే ఖరీఫ్ 20-21లో 30 కేంద్రాలు నిర్వహించి 4592మంది రైతుల నుంచి 241914.80, రబీ-21సీజన్ లో 32కేంద్రాలు నిర్వహించి 4414మంది రైతుల నుంచి 3640 31.60 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. ఖరీఫ్ 21-22 సీజన్ లో 32కేంద్రాలు నిర్వహిం చామన్నారు. దళారుల బారి న పడి మోసపోకుండా ఉం డేందుకు రైతులకు ఎరు వులు, విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తున్నామని తెలిపారు. సంఘ పరిధిలోని నాగారం శివారు, నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు ప్రక్కనే 3ఎకరాల 20గుంటల భూమిని కొనుగోలు చేయడం ద్వారా ఆ భూమి విలువ ప్రస్తుతం అమాంతం పెరిగిందని అన్నారు. అంతేగాకుండా వెంకటాపూర్ గ్రామంలో కూడా సభ్యుల సౌకర్యార్థం గోదాం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేసి సంఘ సేవలను సభ్యులకు మరింత చేరవ చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా సంఘం యందు వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు, నాగారం శివారులో కొనుగోలు చేసిన భూమిలో రైస్ మిల్లుకు తగు అనుమతులు రాగానే ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే సంఘ పై అంతస్తులో రైతుల కోసం విశ్రాంతి భవన నిర్మాణానికి సంఘా పాలకవర్గం తీర్మానించడం జరిగిందని తెలిపారు. సహకార సంఘ పాలకవర్గ పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టిజిక్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావులకు ఈ సందర్భంగా సంఘ పాలకవర్గం, రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇన్ని రోజుల సంఘం అభివృద్ధికి సహకరించిన సభ్యులు, రైతులు, అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇసుక అక్రమాలపై ఒక పీవోనే బాధ్యుడా....?





- **ఇతర శాఖల అధికారులపై చర్యలు ఉంటాయా....!**

**మహాదేవపూర్ ఫిబ్రవరి 16, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఇసుక క్వారీలలో జరిగిన అక్రమాలకు టీజీఎండిసి పిఓ శ్రీరాములు ను బాధ్యుడిగా చేస్తూ ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. వివరాల్లోకి వెళితే.. గత కొంతకాలంగా ఇసుక క్వారీలో అక్రమ రవాణా అవినీతి చోటు చేసుకుంటుందని ఆరోపణలు వెలువత్తాయి. గత పది రోజులుగా మండలంలోని ఆయా ఇసుక క్వారీలలో రాష్ట్ర స్థాయి అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారులు పర్యటనలు చేస్తూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ విషయాలను రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు అందిస్తుండటం విధితమే. గత మూడు రోజులుగా పోలీసులను సైతం క్వారీల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇసుక అక్రమా లపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ చేయడం టీజీఎండిసి పిఓ ను బదిలీ చేయటంతో ఆయా శాఖల అధికారులు అలజడి మొదలైంది. ఇతర శాఖల అధికారులపై చర్యలు ఉంటాయా....!

ఇసుక క్వారీలలో అక్రమాలకు సంబంధించి ఇతర శాఖల అధికారులు కూడా పాలుపంచుకున్నారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మైనింగ్, విజిలెన్స్, రవాణా శాఖ అధికారులు సైతం ఇసుక అక్రమాలలో పాలుపంచుకుంటున్నారని అనేక ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఆయా శాఖలలో పనిచేస్తున్న అధికారులపై కూడా చర్యలు ఉంటాయా అని చర్చ కొనసాగుతుంది. ఆయా శాఖలలో పనిచేస్తున్న అధికారుల్లో అలజడి మొదలైనట్లు సమాచారం. గతంలో టీజీఎండిసి లో పనిచేసిన ఓ ఉన్నతాధికారి సైతం భారీ అవినీతికి పాల్పడ్డట్లు, ఇసుక అక్రమాలలో పలు శాఖల జిల్లా స్థాయి అధికారుల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వెలువెత్తుతుండటం గమనార్హం.

# బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి



**ధర్మారం ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్)** ఈనెల 15వ తేదీ శనివారం రోజున ధర్మారం గ్రామానికి చెందిన నార మహిపాల్ అనే వ్యక్తి ఎండపల్లి నుండి తన వాహనం పై గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో జరిగే ఫంక్షన్ కు హాజ రయే క్రమంలో తన బైక్ అతివేగంగా రాగ అదుపుతప్పి కింద పడగా తలకు తీవ్ర గాయాలయి రక్తస్రావం కాగా స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా అదే రోజు రాత్రి చనిపోయినట్లు మృతుని సోదరుడు నారా జైపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శీలం లక్ష్మణ్ తెలిపారు.

# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. కోదాడలో వెలవెలబోయిన చికెన్ సెంటర్లు



**కోదాడ, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తో తెలంగాణలో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. కోదాడ పట్టణంలో ఆదివారం పూట కిటకిటలాడే చికెన్ సెంటర్లు వద్ద జన సందడి కనిపించలేదు. అయినప్పటికీ చికెన్ ధరలు మాత్రం తగ్గకపోవడం గమనార్హం. ప్రతీ ఆదివారం బిజీబిజీగా గడిపే చికెన్ సెంటర్ వ్యాపారులు ఈ వారం ఖాళీగా కనిపిస్తున్నారు. గడిచిన వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ భయంతో జనం చికెన్ తినడానికి ధైర్యం చేయడంలేదు. ఆదివారం కావడంతో మటన్, చేపలు కొనుగోలు చేస్తున్నారు. ప్రజల్లో బర్డ్ ఫ్లూ భయం పెరుగుతున్నా చికెన్ ధరల్లో మాత్రం మార్పు కనిపించడంలేదు. కిందటి వారం కేజీ చికెన్ రూ.220 నుంచి రూ.240 ఉండగా.. హైదరాబాద్, విజయవాడలో రూ.220, కోదాడ పట్టణంలో 170- 180 మధ్యలో అమ్ముతున్నారు. చికెన్ అమ్మకాలు పడిపోవడం, గిరాకీ పెరగడంతో చేపల వ్యాపారులు రేట్లు పెంచి అమ్ముతున్నారు...

**ఏపీ కోళ్లకు అనుమతి నిరాకరణ**

ఏపీ నుంచి వచ్చే కోళ్లకు రాష్ట్రంలోకి అనుమతి లేదని బర్డ్ ఫ్లూ చెక్ పోస్ట్ సూపర్ వైజరీ అధికారి పెంటయ్య అన్నారు. నల్లబండగూడెం అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఏపీ నుంచి ఎనిమిది వాహనాల్లో వచ్చిన 17 వేల కోడి పిల్లలను తిరిగి పంపినట్లు తెలిపారు. .

# కాటారం మహాదేవపూర్ అడవుల్లో పులి సంచారం

## -గాలిస్తున్న అటవీశాఖ.. ప్రజలెవరు అడవిలోకి వెళ్లొద్దని సూచనలు



**మహాదేవపూర్ ఫిబ్రవరి 16, ( నినాదం న్యూస్):** జయశం కర్ భూపాలపల్లి జిల్లా కాటారం రేంజ్ మహాదేవపూర్ రేంజ్ పరిధిలో ని అడవుల్లో పులి సంచరిస్తుందని ప్రజలు ఎవరు అడవిలో వెళ్ళవద్దని అటవీశాఖ అధికారులు రెండు మండలాల పరిధిలోని ప్రజలకు సూచిస్తున్నారు. గత రాత్రి అన్నారం ప్రాంతంలోని అడవుల్లో పులి సంచరించిందని పులి జాడ కోసం అడవుల్లో అటవీశాఖ అధికారులు ట్రాకింగ్ కెమెరాలు, పులి అడుగులను గుర్తించే పనిలో అడవులను జల్లెడ పడుతున్నారు. గొర్ల కాపర్లు బర్లకాపర్లు వంట చెరుకు కోసం వెళ్లేవారు అడవిలోకి వెళ్లకూడదని గత వారం పది రోజులుగా నస్తూరుపల్లి, అన్నారం, బీరసాగర్, గుండ్రత్ పల్లి, కాటారం మహాదేవపూర్ రేంజ్ అడవిలో సంచరిస్తుందని తెలిపారు. అటవీ గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో రెండు మండలాల ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

# నిరుద్యోగుల పక్షాల ఉద్యమించింది బీజేపీయే

- టీచర్లు, గ్రాడ్యుయేట్ల పక్షాన ఒక్కనాడైనా పోరాటాలు చేశారా
- కమీషన్లు, కుట్రలు తప్ప కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమిటి?
- వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు
- కరీంనగర్-నిజామాబాద్-మెదక్-కరీంనగర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తలతో సంజయ్ భేటీ



**కరీంనగర్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** టీచర్, గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అర్హతే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. "టీచర్లు, గ్రాడ్యుయేట్ల పక్షాన ఎన్నడైనా పోరాటాలు చేశారా? 317 జీవోకు వ్యతిరేకంగా ఎన్నడైనా కేసీఆర్ సర్కార్ తో కొట్లాడారా? గ్రూప్ 1 సహా నిరుద్యోగల పక్షాన ఎన్నడైనా జైలుకు వెళ్లారా? మరి కాంగ్రెస్ అభ్యర్థులకు ఎందుకు ఓట్లేయాలి? టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం కొట్లాడింది, జైలుకు వెళ్లింది, లాఠీదెబ్బలు తిన్న చరిత్ర బీజేపీదే..."అని స్పష్టం చేశారు.

కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఎమ్మెల్సీ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలను ఉద్దేశించి బండి సంజయ్ ఏమన్నారంటే. ప్రజా సమస్యలపై పోరాడితే సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు అనేక మంది బీజేపీ కార్యకర్తలపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పలు కేసులు పెట్టి వేధించింది. అయినా వెనుకాడకుండా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కార్యకర్తలకు హ్యాట్సాఫ్. ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు బీజేపీ సిద్ధాంతాల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారు. నక్సలైట్ల చేతిలో ప్రాణాలు కోల్పోయారు. లక్ష్యం కోసం పనిచేసే కార్యకర్తలు బీజేపీ సొంతం. టీచర్ల కోసం నిరంతరం కొట్టాడింది మనమే. ప్రతినెలా సక్రమంగా టీచర్లకు జీతాలు చెల్లించాలని బీజేపీ పోరాడిన ఫలితంగా నేడు అందరికీ జీతాలు వస్తున్నాయి. 317 జీవో కోసం కొట్లాడింది బీజేపీ. నేను 317 జీవోను సవరించాలని కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో దీక్ష చేస్తుంటే... నా ఆఫీస్ గేట్లను గ్యాస్ కట్టర్లతో పోలీసులు కత్తిరించి కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేశారు. నా ఆఫీస్ ను జేసీబీతో కూల్చాలని నాటి సీపీకి కేసీఆర్ వార్నింగ్ ఇచ్చారు. అయినా మేం భయపడకుండా పోరాడినం. ఇప్పుడున్న టీచర్ల సంఘాలేవీ ముందుకు రాలేదు. ఒక్క తపస్ తప్ప. టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వ మెడలు వంచిన చరిత్ర బీజేపీదే. ఇప్పుడు కాంగ్రెస్ పక్షాన టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులెన్నడైనా ఒక్క పోరాటమైనా చేశారా? కుల గుణన పేరుతో బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ, ముస్లింలను బీసీల్లో కలుపుతుంటే పోరాడుతున్నది కూడా బీజేపీయే. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించి బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు.

# ఇష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు

- విద్యార్థులు కమశిక్షణ, చిత్తశుద్ధి, పట్టుదల అలవర్చుకోవాలి
- అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్
- ట్రినిటీ పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్





**చౌటుప్పల్,ఫిబ్రవరి 16(నినాదంన్యూస్):** కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితే దేనిన్కెనా సాధించవచ్చునని సౌత్ ఏషియన్ ఛాంపియన్ న్కెనా జ్కెస్వాల్ విద్యార్థులకు సూచించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాల శనివారం రాత్రి స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ బస్టాండ్ పక్కన పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. రంగురంగుల బెలూన్లను ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు వివిధ రకాల విన్యాసాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నైనా జైస్వాల్ మాట్లాడుతూ క్రమశిక్షణ, చిత్తశుద్ధి, పట్టుదల వంటి గుణాలను అలవర్చుకోవాలన్నారు. వాటితోనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. విద్య.. క్రీడలు రెండు విభాగాల్లో ట్రినిటీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ అమోఘమని అన్నారు. శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే మానసికంగా ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు. పంచిన కొద్ది ధనం మాత్రం తరుగుతుందని, పంచిన కొద్ది విద్య పెరుగుతుందన్నారు. సముద్రంలో ఎన్ని నీళ్లు ఉన్నా మనకు ఒక బిందెడు నీళ్లు అవసరం అలాగే సంపాదన లక్షల్లో ఉన్న మనలో ఉన్న మంచితనమే ముఖ్యము అని ఆమె తెలిపారు. లక్షలు సంపాదించాలంటే లక్ష మార్గాలు ఉన్నాయి మంచి సంపాదించాలంటే మంచితనం ఒకటే మార్గం అని ఆమె అన్నారు. అన్ని రంగాలలో విమర్శలు ఉన్నాయని, విమర్శలకు కృంగిపోవద్దని, తట్టుకొని నిలబడాలని సూచించారు. యువత ప్రాణం లేని ఫోన్ తో పది గంటలు గడుపుతున్నారని, కానీ ప్రాణం ఉన్న అమ్మతో పది నిమిషాలు కూడా గడపడం లేదన్నారు. మొబ్కెల్ ఫోన్లకు బానిసలుగా మారొద్దని సూచించారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని, వారి అభిరుచికి అనుగుణంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. విద్యార్థుల్లోని న్కెపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ట్రినిటీ పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడా విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందన్నారు. విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ట్రినిటీ విద్య సంస్థల చ్కెర్మన్ కేవీబీ కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల లను మనస్ఫూర్తిగా అభినందించారు. అనంతరం వివిధ క్రీడ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, మాజీ మున్సిపల్ చ్కెర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,బోడిగే అరుణ బాలకృష్ణ గౌడ్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బిజెపి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ చ్కెర్మన్ బొబ్బిళ్ళ మురళి, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య పాల్గొన్నారు.

# స్థానికుడైన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

- కుల, మతాలు అడ్డు పెట్టుకుని రాజకీయాలా
- ఎడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమైనాయి..
- బీజేపీకి నరేందర్ రెడ్డి సూటి ప్రశ్న




**కరీంనగర్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన బిజెపి నిరుద్యోగ యువతను మోసం చేసిందని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి బిజెపి పై ధ్వజమెత్తారు. ఆదివారం అదిలాబాద్, కామారెడ్డి, భైంసా పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు పలువురు పట్టబద్రులను కలిసి రానున్న పట్టబద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పట్టభద్రుల ఎన్నికల్లో కులాల పేరుతో ఒకరు మతాల పేరుతో మరొకరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తూ స్థానికంగా ఉండే తనపై సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తున్న బీఎస్పీ బిజెపి అభ్యర్థులకు నిరుద్యోగ యువత గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచే స్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే దాదాపు 55వేల ఉద్యోగాలు కల్పించిందన్నారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదని విమర్శించారు. నిరుద్యోగులు, ఉద్యోగులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యక ర్తలు మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరించి పట్టభద్రుల ఓట్లు అడగాలని సూచించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రతిష్టను ఇనుమడింపజేయడానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నా గెలుపు నాంది కావాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఆదిలాబాద్ కు గిరిజన యూనివర్సిటీ తీసుకొంచెందుకు కృషి చేయడం తో పాటు , నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు..

# ఓటీటీలోకి రానున్న విశ్వక్ సేన్ 'లైలా'




హీరో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన 'లైలా' మూవీ ఎన్నో సమస్యలను ఎదుర్కొని ప్రేమికుల రోజు సందర్భంగా థియేటర్లలో రిలీజ్ అయింది. అయితే, మొదటి రోజు నుంచే నెగిటివ్ టాక్ తెచ్చుకుని ఆశించిన స్థాయిలో ఆడియెన్స్ ను ఆకట్టుకోలేకపోయింది. విశ్వక్ సేన్ లేడీ గెటప్‌లో వన్ మ్యాన్ షో చేసినప్పటికీ ఈ మూవీ సినీ లవర్స్ కి ఎక్కలేదు. ఈ చిత్రాన్ని సాహు గారపాటి నిర్మించారు. మొదటి నుంచి నుంచి భారీ అంచనాలున్నప్పటికీ.. థియేటర్ లో బొమ్మ పడిన తర్వాత సీన్ మొత్తం రివర్స్ అయింది. రిలీజ్ అవ్వక ముందు వరకు సినిమా బాగుంటుందన్నవారు కూడా "ఇదేం సినిమారా " బాబు అంటూ బయటకొచ్చి కామెంట్స్ చేస్తున్నారు. ఇక, ఈ మూవీ రిలీజ్ అయిన ఒక్కరోజుకే ఓటీటీ స్ట్రీమింగ్‌కు సంబంధించి ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఓటీటీ రైట్స్ ను ప్రముఖ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్నట్లు తెలిసిన సమాచారం. దీంతో, ఈ చిత్రం థియేటర్లో రిలీజ్ అనంతరం ఓటీటీలో స్ట్రీమింగ్ కావాల్సింది. కానీ , ఇప్పుడు ఈ మూవీకి వచ్చిన టాక్ బట్టి చూస్తే.. చెప్పిన దానికంటే ముందుగానే 'లైలా' చిత్రం ఓటీటీలోకి వస్తుందని సమాచారం. అంటే, ఫిబ్రవరి చివరి వారంలో స్ట్రీమింగ్ కానుంది.

# కార్తీక్ ఆర్యన్‌తో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న శ్రీలీల.. ఫస్ట్ లుక్ రిలీజ్



బాలీవుడ్ నుంచి వచ్చిన క్లాసిక్ చిత్రాలలో ఆషికి ఒకటి. ఈ ఫ్రాంచైజ్ నుంచి ఫస్ట్ పార్ట్ 1990లో రాగా సూపర్ హిట్ అందుకుంది. అనంతరం 2013లో ఆషికి 2 రాగా.. దాదాపు రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా ఆ ఏడాది చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఈ సినిమాలో ఆదిత్య రాయ్ కపూర్, శ్రద్ధ కపూర్ జంటగా నటించారు. అయితే ఆషికి 2 వచ్చిన 12 ఏండ్ల తర్వాత ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు తెలుస్తుంది. టైటిల్ అనౌన్స్‌మెంట్ చేయలేదు కానీ ఈ సినిమా స్టోరీ చూస్తుంటే ఆషికి 3 అని తెలుస్తుంది. సంగీత నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాతోనే తెలుగు భామ శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ అంటూ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో కార్తీక్ ఆర్యన్ సింగర్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తుండగా.. గుల్షన్ కుమార్ టి-సిరీస్ ప్రెజెంటేషన్, ఎ టి-సిరీస్ ఫిల్మ్స్ అనురాగ్ బసు ప్రొడక్షన్ బ్యానర్‌లపై భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ నిర్మిస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఈ సినిమాకు సంగీత దిగ్గజం ప్రీతమ్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# దానికోసం ఆశగా ఎదురు చూస్తున్నా..

**- నేచురల్ బ్యూటీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్**



నేచురల్ బ్యూటీ సాయి పల్లవి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'ప్రేమమ్' మూవీతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఆ అమ్మడు.. తన ఫస్ట్ సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నది. ఆ తర్వాత 'ఫిదా' సినిమాలో నటించి మెప్పించింది. అంతే కాకుండా తన యాక్టింగ్‌తో అందరినీ మంత్ర ముగ్ధుల్ని చేసేసింది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కడుతున్నాయి. అంతే కాకుండా బోల్డ్ సీన్స్‌లో యాక్ట్ చేయకపోవడం, మేకప్ వేసుకోకపోవడం వల్ల మరింత ఫేమ్ అయింది. ఇక ఈ భామ డ్యాన్స్‌కి అయితే ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందనే చెప్పాలి. అయితే సాయి పల్లవి రీసెంట్‌గా 'అమరన్' మూవీతో మంచి విజయం సాధించింది. ఇక తాజాగా నాగ చైతన్య చందూ మొండేటి దర్శకత్వంలో వచ్చిన 'తండేల్' సినిమాలో కూడా నటించి అలరించింది. తన యాక్టింగ్‌తో ఆడియన్స్ నుంచి ఫుల్ మార్కులే కొట్టేసింది. లవర్స్ డే కానుకగా అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్ పై బన్నీ వాసు నిర్మించిన ఈ సినిమా ఫిబ్రవరి 7న రిలీజ్ అయి బ్లాక్ బస్టర్ విజయం సాధించింది. అంతేకాకుండా నాగ చైతన్య కెరీర్‌లోనే అత్యంత భారీ వసూళ్లు రాబడుతున్న సినిమాగా తండేల్ నిలుస్తోంది. ఈ క్రమంలో ఈ భామ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సాయి పల్లవి మాట్లాడుతూ.. 'నాకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉంది. ఎందుకంటే నాకు 21 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మా మామ్మ ఓ చీర ఇచ్చింది. పెళ్లి చేసుకున్నప్పుడు దానిని కట్టుకోమని చెప్పింది. అప్పటికి నేనింకా సినిమాల్లోకి రాలేదు. కాబట్టి పెళ్లి చేసుకున్నప్పుడు దాన్ని కట్టుకుందామనుకున్నా.

# షాకింగ్ లుక్‌లో దర్శనమిచ్చిన సమంత..



స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంటుంది. ఇక 'ఏమాయ చేసావే' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి.. ఈ మూవీలో హీరోగా నటించిన అక్కినేని నాగచైతన్యతో ప్రేమలో పడింది. అలా కొన్నేళ్లు ప్రేమించుకున్న వీరు పెద్దలను ఒప్పించి పెళ్లి కూడా చేసుకున్నారు. కానీ, మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకొని దూరంగా ఉంటున్నారు. విడాకులతో డిసెంబర్‌లో రెండో పెళ్లి చేసుకున్నాడు . సమంత మాత్రం విడాకుల తర్వాత మయోసైటీస్ అనే వ్యాధి బారిన పడడంతో సినిమాలకు బ్రేక్ ఇచ్చి.. హెల్త్ పై ఫోకస్ పెట్టింది. కాగా రీసెంట్‌గా 'సిటాడెల్: హనీ బన్నీ' అనే వెబ్ సిరీస్‌తో మన ముందుకు వచ్చి మంచి మార్కులే కొట్టేసింది. అలాగే ఫుల్ యాక్టీవ్‌గా ఉంటూ తన ఫొటోస్, వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా సామ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో వైట్ కలర్ డ్రెస్ వేసుకుని, గ్రీన్ కలర్ బెల్ట్ పెట్టుకుని, హెయిర్ లీవ్ చేసుకుంది. అయితే ఈ ఫొటోస్‌లో సామ్ బాగా సన్నబడి కనిపించింది. అంతేకాకుండా వాటికి.. 'నేను నా ఒంటిని పోగొట్టుకుంటే, నవ్వనని వాగ్దానం చేయి.. నేను ఫిట్‌ని విసిరి ఫొటో తీస్తే.. మీరు నా వైపు తీసుకుంటారా? అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పిక్స్ కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు ఆందోళన చెందుతున్నారు. అసలు సామ్‌కి ఏమైంది..? ఇంకా మయోసైటీస్ వ్యాధి నుంచి కోలుకోలేదా ఏంటి అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి మీరు ఈ బ్యూటీ పోస్ట్ పై ఓ లుక్ వేసేయండి.

# 'విశ్వంభర' మూవీలో మెగా వారసులు.!



చిరంజీవి హీరోగా టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీ విశ్వంభర. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ప్రస్తుతం చిరంజీవిపై ఇంట్రో సాంగ్ షూట్ చేస్తున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. ఇదిలావుంటే ఈ మూవీలో మెగా వారసులు నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో నటుడు సాయధరమ్ తేజ్‌తో పాటు నాగబాబు కూతురు నిహారికా కొణిదెలా నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే సాయి ధరమ్ తేజ్ షూటింగ్‌లో కూడా పాల్గొన్నాడని వార్తలు వస్తున్నాయి.

## మరో ఓటీటీలోకి మలయాళం బ్లాక్ బస్టర్ 'మార్కో'

మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ మార్కో హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను తెలుగులో కూడా విడుదల చేయగా.. మంచి వసుళ్లను రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ప్రముఖ ఓటీటీ వేదిక 'సోనీలివ్' ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో మార్కో అందుబాటులో ఉంది. అయితే ఈ సినిమా మరో ఓటీటీలో కూడా రాబోతుంది. ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఆహాలో ఈ సినిమా ఈ నెల 21 నుంచి మార్కో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741